# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 114 | బుధవారం 23 -04 -2025 | పేజీలు : 12 | వెల - 3






# అమరావతికి మద్దతివ్వండి

అమరావతిలో క్వాంటమ్ విలేజ్
దేశంలోనే తొలిసారి
హైటెక్ సిటీని తలదన్నేలా
ఐకానిక్ బిల్డింగ్
చరిత్రలో నిలిచిపోయేలా
నిర్మించడానికి అండగా ఉండండి
కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు
సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
జగన్ హయాంలోని మద్యం
కుంభకోణం గురించి ప్రస్తావన?
కర్నూలులో హైకోర్టు బెంచ్,
పోలవరం-బనకచర్లకు సాయం
అమెరికా సుంకాల నుంచి ఆక్వా
రైతులను కాపాడండి
కేంద్ర మంత్రులకు చంద్రబాబు
వినతులు

వివరాలు 2లో



# పీఎస్సార్ అరెస్టు

జత్వానీ కేసులో 'ఏ2'కు సీఐడీ ఝలక్
హైదరాబాద్‌లో వియ్యంకుడి
ఇంట్లో ఉండగా అదుపులోకి
ఫామ్‌హౌసుల్లో సోదాలు..
పలు పత్రాలు స్వాధీనం
అరెస్టుచేసి బెజవాడకు తరలింపు
సీఐడీ కార్యాలయంలో విచారణ
నేటి ఉదయం కోర్టులో హాజరు

ముంబై నటి కాదంబరి జత్వానీ అక్రమ అరెస్టు... ఆమె కుటుంబ సభ్యులకు వేధింపులు, బెదిరింపుల కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారి, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులును సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఐపీఎస్ అధికారులు పీఎస్సార్, కాంతిరాణా తాతా, విశాల్ గున్నీలపై ఇప్పటికే సస్పెన్షన్ వేటుపడింది. కాంతి రాణా, విశాల్ గున్నీ హైకోర్టును ఆశ్రయించి అరెస్టు నుంచి



# భూభారతి చట్టం... ప్రజలకు చుట్టం

భూ భారతి చట్టం.. ప్రజలకు చుట్టం అని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీవాసరెడ్డి అన్నారు. మంగళవారం వలిగొండలో భూభారతి(ఆర్‌వోఆర్) చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని.. భూములున్న ఆసాములు, రైతులు తమ భూమి భద్రంగా ఉందని గుండెపై చేయి వేసుకుని నిద్దురపోవాలన్న లక్ష్యంతో భూభారతి రూపొందించామన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. పైలెట్ మండలాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారంకోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. ఏ చట్టమైన ప్రజలకు చుట్టంలాగా, భద్రత కల్పించేలా ఉండాలే తప్ప ప్రజలకు శాపంగా మారకూడదన్నారు.

భూసమస్యలపై ప్రజల వద్దకే
అధికారులు
ఒక్క రూపాయి ఫీజు లేకుండానే
సమస్యల పరిష్కారం
మే 1 నుంచి మరో 28 జిల్లాల్లో
ఒక్కో మండలం పైలెట్ కింద ఎంపిక
ధరణితో అక్రమంగా భూములను
లాక్కున్న వారిపై చర్యలు...
రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి
పొంగులేటి శ్రీవాసరెడ్డి



# 38 కత్తిపోట్లు


టీడీపీ నేత, మాజీ ఎంపీపీ వీరయ్యచౌదరి దారుణ హత్య
ఒంగోలు నడిబొడ్డున ఘటన
ఉలిక్కిపడిన నగరం
కార్యాలయంలో ఉండగానే కత్తులతో గుర్తుతెలియని
దుండగులు దాడి
కిరాయి హంతకుల పనిగా భావిస్తున్న పోలీసులు
మృతదేహం రిమ్స్‌కు తరలింపు
భారీగా తరలివచ్చిన నేతలు, పార్టీ శ్రేణులు
ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ దామోదర్
తక్షణమే దర్యాప్తు ప్రారంభం
గుండెపోటుకు గురైన వీరయ్య మేనమామ ఈదర

# కశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రదాడి దారుణం



జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడి
పర్యాటకులే లక్ష్యంగా నరమేధం
తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చంద్రబాబు

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి తనను తీవ్రంగా కలచివేసిందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ అర్థరహిత హింసాకాండను అత్యంత తీవ్రమైన పదజాలంతో ఖండిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ దురద ృష్టకర ఘటనపై చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్రారేతి వ్యక్తం చేశారు.



# అమరావతిలో క్వాంటమ్ విలేజ్

దేశంలోనే తొలిసారిగా ఏర్పాటు.. 50 ఎకరాల్లో నిర్మాణం
టీసీఎస్, ఐబీఎం, ఎల్‌అండ్‌టీ ప్రతినిధులతో అధికారుల భేటీ




ఉమ్మడి జిల్లాలో ఇంటర్మీడియట్‌లో మరోసారి బాలికలే పైచేయి సాధించారు. మంగళవారం ఇంటర్ ప్రథ మ,ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదల కాగా, ప్రథ మ సంవత్సరంలో జనరల్‌విభాగంలో నల్లగొండ జిల్లా లో బాలికలు 65.40శాతం, సూర్యాపేటజిల్లాలో బాలికలు 65.05 శాతం, యాదాద్రి జిల్లాలో బాలికలు 67. 31శాతంతో ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో నల్లగొండ జిల్లాలో బాలికలు 60. 97శాతం, సూర్యాపేట జిల్లాలో 75.05 శాతం, యా దాద్రి జిల్లాలో 76.41శాతంతో ఉత్తీర?త సాధించారు.

**నల్లగొండ జిల్లాలో...**

నల్లగొండ జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో మొత్తం 11,694మంది పరీక్షలు రాయగా

# ఇంటర్‌లో బాలికలదే పైచేయి

6,781మంది (57.99శాతం) ఉత్తీరు?లయ్యా రు. అందులో బాలురు 5,452మంది పరీక్షలు రాయ గా,2,699మంది (49.50శాతం) ఉత్తీరు?లయ్యారు. బా లికల విభాగంలో 6,262మంది పరీక్షలు రాయగా, 4,082మంది (65.40శాతం) ఉత్తీరు?లయ్యారు. ప్రథమ సంవత్సరంలో బాలికలే పైచేయి సాధించారు. ఒకేషన ల్ విభాగంలో 2,283మంది పరీక్షలు రాయగా 1,150 మంది (50.37శాతం) ఉత్తీరు?లయ్యారు. బాలుర విభాగంలో 1,259మంది పరీక్షలు రాయగా 461మంది (36.62శాతం), బాలికల విభాగంలో 1,024మంది పరీక్షలు రాయగా 689మంది (67.29శాతం) ఉత్తీరు?లయ్యారు. ఉత్తీర?త శాతం ఏమాత్రం మెరుగుపడలేదు. ఫస్టియర్‌లో రాష్ట్రంలో 16 స్థానం, సెకండియర్ లో 19వ స్థానంలో నిలిచింది. అధ్యాపకులు, విద్యార్థులు సరైన ద ృష్టిసారించకపోవడంతో ఫలితా లు పడిపోయాయని పలువురు పేర్కొంటున్నారు. ద్వితీయ సంవత్స రం జనరల్ విభాగంలో 10,957 మంది పరీక్షలు రాయగా, 7,543మంది (68.84శాతం) ఉత్తీరు?లయ్యారు. బాలుర విభాగంలో 5,006మంది పరీక్షలు రాయగా, 3052మంది (60.97శాతం), బాలిక ల విభాగంలో 5,951మంది పరీక్షలు రాయగా 4,491 మంది (75.47శాతం) ఉత్తీరు?లయ్యారు. సెంకడియర్ జనరల్ విభాగంలో కూడా బాలికలే పైచేయి సాధించారు. ఒకేషనల్ విభాగంలో 2,035మంది పరీక్షలు రా యగా 1,417మంది(69.63శాతం) ఉత్తీరు?లయ్యారు. అందులో బాలురు1,137మంది పరీక్షలు రాయగా 650 మంది(57.17శాతం), బాలికలు 898మంది పరీక్షలు రాయగా 767మంది (85.41శాతం) ఉత్తీరు?లయ్యారు.

**యాదాద్రి జిల్లాలో...** యాదాద్రి జిల్లాలో ప్రథమ సంవత్సరంలో 58.54 శాతం, ద్వితీయ సంవత్సరంలో 67.92శాతం ఉత్తీర?త నమోదైంది. మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో 6,208 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 3,634 మంది ఉత్తీర?త సాధించారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 5,330 మంది పరీక్ష రాయగా, 3,756మంది ఉత్తీర?త సాధించారు. ప్రథమ సంవత్సరంలో బాలురు 48.88శాతం, బాలికలు 67.92శాతం, ద్వితీయ సంవత్సరంలో బాలురు 52.43శాతం, బాలికలు 72.33శాతం ఉత్తీర?త సాధించారు. ఒకేషనల్ విభాగంలో మొత్తం 62.96శాతం ఉత్తీర?త నమోదు కాగా, ప్రథమ సంవత్సరంలో 58.54శాతం, ద్వితీయం లో 67.92శాతం ఉత్తీర?త సాధించారు. ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 6,208 మంది విద్యార్థులకు 3,634మంది ఉత్తీర?త సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 5,530మంది పరీక్ష రాయగా, 3,756మంది ఉత్తీర?త సాధించారు.

**సూర్యాపేట జిల్లాలో...** సూర్యాపేట జిల్లాలో మొత్తం 75 కళాశాలలు ఉం డగా, 15,586 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. గత ఏడాదికంటె ఈ విద్యాసంవత్సరంలో 8.8 శాతం ఉత్తీర?త పెరిగింది. ప్రథమ సంవత్సరం జనరల్ విభాగం లో 6,389 మంది పరీక్ష రాయగా, 3,613 మంది ఉత్తీర? త సాధించారు. అందులో బాలురు 2,878 మంది పరీ క్ష రాయగా, 1,329 మంది (48.18శాతం), బాలికలు 3,511మంది పరీక్ష రాయగా, 2,284 మంది (65.05 శా తం) ఉత్తీర?త సాధించారు. గత ఏడాది 49శాతం ఉత్తీర?త సాధించగా, ప్రస్తుతం 56.65శాతం ఉత్తీర?త నమోదైంది. ప్రథమ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో 1,679 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 807 మంది ఉత్తీర? సాధించారు. గత ఏడాది 39శాతం ఉత్తీర?త నమోదుకాగా, ఈ ఏడాది 49శాతం సాధించారు. ద్వితీయ సంవత్సరంలో జనరల్ విభాగంలో 6,152 మంది పరీక్షకు హాజరుకాగా, 4133 మంది ఉత్తీర?త సాధించారు. బాలురు 2,801 మంది పరీక్ష రాయగా 1,618 మంది (57.77శాతం), బాలికలు 3,351 మంది పరీక్ష రాయగా 2,515 మంది (75.05 శాతం) ఉత్తీర?త సాధించారు. ద్వితీయ సంవత్సరంలో జిల్లాలో 67.18శాతం ఉత్తీర?త రాగా, గత ఏడాది 62శాతం కంటే 5శాతం అధికంగా ఉత్తీర?త నమోదైంది. ఒకేషనల్ విభాగంలో 1,366 మంది పరీక్ష రాయగా, 850 మంది (62.23 శాతం) ఉత్తీరు?లయ్యారు. గత ఏడాది 53శాతం కంటే 9శాతం అధికంగా ఉత్తీర?త నమోదైంది. డీఐఈవో భానునాయక్ తెలిపారు.

# అమరావతికి మద్దతివ్వండి

అమరావతిలో రాజధాని నిర్మాణం శరవేగంగా పూర్తిచేసేందుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ మే 2న ప్రారంభించనున్న రాజధాని నిర్మాణం చరిత్రలో నిలిచిపోవాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. విదేశీ పర్యటన ముగించుకుని సోమవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్న చంద్రబాబు.. మంగళవారం అమిత్ షాతో పాటు కేంద్ర మంత్రులతో భేటీ అయి రాష్ట్ర ప్రాజెక్టులు, పథకాల గురించి చర్చించారు. 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చంద్రబాబును అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ అరాచక నిర?యాలతో రాజధాని నిర్మాణం ఐదేళ్లు వెనక్కు వెళ్లిందని, ఈ పరిస్థితిని సరిదిద్ది ఏపీ ప్రజలకు ఒక భవ్యమైన రాజధానిని త్వరితగతిన నిర్మించేందుకు కేంద్రం పూర్తి మద్దతునివ్వాలని కోరారు. రాష్ట్రాన్ని గాడినపెట్టేందుకు గత 10 నెలల్లో తమ ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలను ఆయన అమిత్ షాకు వివరించారు. కాగా, జగన్ హయాంలో పెద్దఎత్తున జరిగిన మద్యం కుంభకోణం గురించి కూడా చంద్రబాబు ఆయనకు వివరించినట్టు తెలిసింది. దీనితో పోలిస్తే ఢిల్లీ మద్యం కుంభకోణం చాలా చిన్నదని, దాని ద్వారా వచ్చిన అక్రమ ఆదాయాన్ని అనేక రకాలుగా మళ్లించారని ఆయన చెప్పినట్టు సమాచారం.

**కేంద్ర మంత్రులతో భేటీ** జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్ర నిధుల మంజూరుపై కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు చర్చించారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో విస్త ృత స్థాయిలో ఉపయోగించుకోవాలని భావిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు ప్రతిపాదించిన పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సాయం చేయాలని కోరారు. అదేవిధంగా కేంద్ర అటల్ భూజల్ యోజనపైనా కేంద్రమంత్రితో చర్చించారు. భూగర్భజలాల వ ృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి, ఈ కార్యక్రమానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో సీఎం సమావేశమయ్యారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. కాగా, ఏపీలోని ఆక్వా రైతులను ఆదుకోవాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్‌కు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అమెరికా సుంకాల కారణంగా ఆక్వా రంగంలో నెలకొన్న సమస్యలపై కేంద్ర మంత్రితో చర్చించారు. సీఫుడ్‌పై విధించిన 26శాతం సుంకాలు ఆక్వా రంగానికి తీవ్ర నష్టం చేస్తున్నాయని వివరించారు. అమెరికాతో చర్చించి ఆక్వా రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. చంద్రబాబు వెంట కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీపీ నేత లావు శ్రీక ృష?దేవరాయలు, పలువురు టీడీపీ ఎంపీలు ఉన్నారు.

# 38 కత్తిపోట్లు

ఒంగోలు నగరంలో దారుణం చోటుచేసుకుంది. టీడీపీ ముఖ్యనేత, ఎన్‌జీపాడు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ముప్పవరపు వీరయ్యచౌదరి హత్యకు గురయ్యారు. వంటిపై మొత్తం 38 కత్తిపోట్లు ఉండటాన్ని బట్టి చూస్తే ఆయన్ను ఎంత కర్కశంగా పొడిచారో అర్థమవుతోంది. ఈ ఘటనతో నగర ప్రజలు ఉలిక్కిపడ్డారు. యావత్తు పార్టీశ్రేణుల్లో ఆందోళన నెలకొంది. నగరంలోని పాత బైపాస్ రోడ్డులోని వీరయ్య కార్యాలయంలోకి ప్రవేశించిన నలుగురు యువకులు కత్తులతో విచక్షణారహితంగా పొడవడంతో అక్కడికక్కడే మ ృతి చెందారు. రాత్రి 7.30 ప్రాంతంలో ఈ హత్య జరిగింది. నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన వీరయ్య చౌదరి దాదాపు మూడు దశాబ్దాలకుపైగా ఒంగోలు నగరంతోపాటు ఉమ్మడి జిల్లాలోని రాజకీయ, వ్యాపార వర్గాల వారందరికీ సుపరిచితుడు. జడ్పీ మాజీ చైర్మన్ ఈదర హరిబాబు దగ్గర బంధువుగా తొలుత ప్రజలకు పరిచయమైన వీరయ్యచౌదరి క్రమంగా రాజకీయ వ్యాపార వర్గాల్లో ఎదుగుతూ వస్తూ ఉమ్మడి జిల్లాలో గుర్తింపు పొందిన నాయకుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ టీడీపీ ముఖ్యనేతగా బాపట్ల పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. గతంలో 2014-19 మధ్య నాగులుప్పలపాడు ఎంపీపీగా పనిచేసిన వీరయ్యచౌదరి గత పదేళ్లుగా రాజకీయాల్లో మరింత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. స్వతహాగా మద్యం, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారు. సుదీరికాలంగా ఈ వ్యాపారంలో కొనసాగుతున్న వీరయ్యచౌదరికి ఆ వ్యాపారాలు ఇతరత్రా వర్గాల వారితో విభేదాలు కూడా ఉండే అవకాశం ఉంది. కాగా ప్రస్తుతం టీడీపీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ మద్యం వ్యాపారం చేపట్టారు. అలాగే టీడీపీలో చురుగ్గా వ్యవహరిస్తూ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈక్రమంలో వీరయ్య హత్యకు గురికావడం ఉమ్మడి జిల్లాలోని టీడీపీ శ్రేణులను కలవరపాటుకు గురిచేయగా ఊహించని రీతిలో జరిగిన హత్యతో ఒంగోలు ప్రజానీకం ఉలిక్కిపడ్డారు.

**సొంత కార్యాలయంలోనే..** స్థానిక పాత బైపాస్ రోడ్డులో చాలాకాలంగా సొంత కార్యాలయాన్ని నిర్వహిస్తున్న వీరయ్య చౌదరి పగలంతా రాజకీయ, వ్యాపార కార్యక్రమాలను చూసుకుని సాయంత్రానికి ఆ కార్యాలయానికి వచ్చి తన వ్యక్తిగత పనులు చూసుకుంటుంటారు. అలాగే మంగళవారం సాయంత్రం కూడా వీరయ్య కార్యాలయంలో తన పనులు చూసుకుంటుండగా గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు కార్యాలయంలోకి చొరబడి కత్తులతో దాడిచేశారు. అందిన సమాచారం మేరకు.. రెండు బైకులపై వచ్చిన నలుగురు వ్యక్తులు రాత్రి 7.30 ప్రాంతంలో కార్యాలయంలోకి ప్రవేశించి ప్రధాన ద్వారానికి గడియపెట్టి రూములో ఉన్న వీరయ్యపై కత్తులతో దాడి చేసి విచక్షణారహితంగా పొడిచారు. గుండెలో, మెడ, గొంతు ప్రాంతంలో దాదాపు 20కిపైగా కత్తిపోట్లు ఉన్నట్లు చెప్తున్నారు. దాడిలో వీరయ్య అక్కడికక్కడే మ ృతిచెందినట్లు సమాచారం. అనంతరం దుండగులు అక్కడి నుంచి పారిపోగా కొంతసేపటి తర్వాత పోలీసులకు విషయం తెలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటన జరిగిన వీరయ్య కార్యాలయం ఎస్పీ కార్యాలయానికి సమీపంలోనే ఉండగా విషయం తెలిసిన వెంటనే ఎస్పీ ఏఆర్.దామోదర్, ఇతర పోలీసు అధికారులు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పోస్టుమార్టం కోసం వీరయ్యచౌదరి మ ృతదేహాన్ని రిమ్స్‌కు తరలించి తక్షణమే దర్యాప్తు చేపట్టారు. ఆరుగురు సీఐలు, 10మంది ఎస్ఐలతో దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. కాగా ఘటన జరిగిన తీరును బట్టి హత్య చేసిన వారు ప్రొఫెషనల్ హంతకులుగా పోలీసులు భావిస్తున్నారు.

**ఆర్థిక లావాదేవీలేనా?** మద్యం, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో వీరయ్య చురుగ్గా ఉండగా ఆ వ్యాపారాలు, అలాగే ఇతర ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఎవరితోనైనా విభేదాలు ఉన్నాయా? అలాంటి వివాదాలే ఈ హత్యకు కారణమై ఉండొచ్చన్న అనుమానంతో ఆ వైపు దర్యాప్తుపై ద ృష్టిసారించారు. అలాగే బైపాస్‌కు ఇరువైపులా ఉన్న సీసీ కెమెరాలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. విషయం తెలిసి వీరయ్య కార్యాలయం దగ్గరకు పెద్దసంఖ్యలో జనం చేరగా వారందరినీ దూరంగా పంపించి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**తరలివచ్చిన నాయకులు** వీరయ్యచౌదరి హత్యకు గురయ్యాడన్న వార్త కొద్దిసేపటికే ఒంగోలు నగరంతోపాటు జిల్లా అంతటా వ్యాపించింది. మ ృతదేహాన్ని రిమ్స్‌కు తరలించడంతో అక్కడికి ఒంగోలుతోపాటు పరిసర ప్రాంతాలకు చెందిన టీడీపీ నాయకులు, పార్టీశ్రేణులు భారీగా తరలివచ్చారు. మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యేలు బీఎన్ విజయ్‌కుమార్, దామచర్ల జనార్దన్, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఈదర మోహన్‌లతోపాటు అనేకమంది ముఖ్యనాయకులు రిమ్స్ వద్దకు తరలివచ్చారు. వీరయ్య మ ృతదేహానికి నివాళులర్పించటంతోపాటు హత్య ఘటనను తీవ్రంగా ఖండించారు. రాత్రి పొద్దుపోయే వరకు ఇటు రిమ్స్‌లోనూ, అటు ఘటన జరిగిన వీరయ్య కార్యాలయం వద్ద పెద్దసంఖ్యలో ప్రజానీకం ఉన్నారు. స్వగ్రామమైన అమ్మనబ్రోలుతోపాటు నాగులుప్పలపాడు మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారు రిమ్స్‌కు భారీగా తరలివచ్చారు. రాత్రి 9గంటల ప్రాంతంలో ఎస్పీ దామోదర్ రిమ్స్ వద్దకు వచ్చి అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. పోలీసుల సమాచారం ప్రకారం సంఘటన జరిగిన తీరు అనంతరం దర్యాప్తుకు తీసుకుంటున్న చర్యలను వారికి వివరించినట్లు సమాచారం.

# జిల్లా విద్యాశాఖలో జిల్లా మరియు మండల స్థాయి రిసోర్స్ పర్సన్ల ఎంపిక

**ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు అప్లై చేసుకోవాలి**

**జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని**

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 22( పల్లె వెలుగు** తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకుల వారి ఉత్తర్వుల ప్రకారము జిల్లాలో పనిచేస్తున్న మండల పరిషత్, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల, తెలంగాణ మోడల్ పాఠశాలల, రెసిడెన్షియల్ పాఠశాలల నుండి ఆసక్తి కలిగిన ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం, గెజిటెడ్ హెడ్మాస్టర్ ల నుండి మండల స్థాయి మరియు జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్ ల గా పనిచేయుటకు ఆసక్తి కలిగిన ఉపాధ్యాయుల నుండి అప్లికేషన్లను ఈనెల 24వ తేదీ వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో స్వీకరించబడును అని జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని ఒక ప్రకటనలో తెలిపారు . జిల్లాలో గుణాత్మక విద్య అమలు చేయుటకు, ఉపాధ్యాయులకు అందించు శిక్షణలకు ఈ రిసోర్సు పర్సన్ లను వినియోగించుకోవడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ మరియు డెమో ద్వారా వీరిని ఎంపిక చేసి, ఎంపిక చేయబడిన



జాబితాను ఎస్సీఈఆర్టీ తెలంగాణకు ఈ నెల 28వ తేదీ లోపల అందించనున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. కావున ఆసక్తి కలిగిన తెలుగు మీడియం, ఆంగ్ల మీడియం %ద% ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు నిర్దేశించబడిన అప్లికేషన్ ఫారం ద్వారా అప్లై చేసుకోవాలని వారు తెలిపారు. ఇతర సమాచారం కోసం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

# భూభారతి చట్టం... ప్రజలకు చుట్టం

**ధరణితో భూములను లాక్కున్న వారిపై చర్యలు** ధరణి పేరుతో భూములు లాక్కున్న వారిపై చర్య లు ఉంటాయని, రాష్ట్రంలో అన్ని రెవెన్యూ గ్రామాలకు అధికారులను నియమిస్తామని మంత్రి తెలిపారు. మే10వ తేదీలోగా సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలే మండలాలకు వస్తారని తెలిపారు. గ్రామాల్లో భూదాన్, వక్ఫ్ ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే నేరుగా ఫిర్యా దు చేసే అవకాశం ఈ చట్టంలో ఉందని, ఇందుకు సంబంధించిన సమాచారం రెవెన్యూ మంత్రి, కార్యదర్శి వద్దే ఉంటుందన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాలన కింద ఆన్‌లైన్‌లో ఉన్నటువంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. మే నెల నుంచి ఇళ్లను ప్రారంభించేందుకు ప్రోసిడింగ్స్ అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా ప్రభుత్వం రైతుభరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి, సబ్సిడీగ్యాస్, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.

**శిథిలావస్థలో ఉన్న రెవెన్యూ కార్యాలయాలకు భవనాలు** జిల్లాలో శిథిలావస్థలో ఉన్నటువంటి తహసీల్దార్ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించాలని స్థాని క ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మంత్రిని కోరా రు. జిల్లాలోని భువనగిరి, వలిగొండ, భూదాన్‌పోచంపల్లి మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాలు పూర్తి శిథిలాస్థకు చేరుకున్నాయని,నూతన భవనాలకు నిధు లు మంజూరు చేయాలని, వలిగొండలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. దీనిపై మంత్రి శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ జిల్లాలో శిథిలావస్థలో ఉన్నటువంటి కార్యాలయాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

**కలెక్టర్ గారూ మంచినీళ్లు తాగండి** భూభారతి సదస్సులో కలెక్టర్ ఎం.హనుమంతరావు చట్టంపై అరగంట సేపు అనర్గళంగా మాట్లాడారు. చట్టం గురించి సమగ్రంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. గతంలో ధరణిలోని లోపాలను కూడా సవివరంగా ప్రజలకు వివరించారు. కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పిస్తుండగా...త్వరగా క్లోజ్ చేయండి కలెక్టర్ గారు అని మంత్రి కోరారు. ఆయన మాట్లాడిన తర్వాత మంచినీళ్లు తాగండి అని కలెక్టర్‌కు సూచించారు.

# అమరావతిలో క్వాంటమ్ విలేజ్

అత్యాధునిక క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రంగా అమరావతి మారడానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. దేశంలోనే తొలి క్వాంటమ్ కంప్యూటింగ్ విలేజ్‌ను ఇక్కడ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. హైటెక్ సిటీని తలదన్నేలా ఐకానిక్ క్వాంటమ్ కంప్యూటింగ్ విలేజ్‌ను రాజధానిలో నిర్మించేందుకు రాష్ట్ర ఐటీ శాఖ కార్యాచరణ సిద్ధం చేసింది. మంగళవారం వెలగపూడి సచివాలయంలో రియల్‌టైమ్ గవర్నెన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎంఓ కార్యదర్శి ప్రద్యుమ్న, ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఐబీఎం, టీసీఎస్, ఎల్అండ్‌టి ప్రతినిధులు పాల్గొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన 50 ఎకరాల్లో క్వాంటమ్ విలేజ్ ఏర్పాటు చేయడంపై చర్చించారు. ఈ విలేజ్ నిర్మాణంలో అత్యంత కీలకమైన ఐకానిక్ భవన నిర్మాణ డిజైన్‌ను అందించడానికి ఎల్అండ్‌టీ సంస్థ ముందుకొచ్చింది. అవసరమైన అత్యాధునికమైన కంప్యూటర్ సిస్టమ్‌లను ఐబీఎం అందించనుంది. ఇక్కడే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్టేట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ క్వాంటమ్ విలేజ్ దేశానికే గుర్తింపు తెచ్చే సాంకేతిక విజ్ఞాన కేంద్రంగా మారుతుందని అధికారులు చెప్పారు. ఈ క్వాంటమ్ కంప్యూటింగ్ విలేజ్ పనులు వేగవంతం చేయాలని ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు.

# కశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రదాడి దారుణం

పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు జరిపిన దాడి అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడటం పిరికిపంద చర్య అని ఆయన అభివరి?ంచారు. ఉగ్రదాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు తన హ ృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే, ఈ దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చంద్రబాబు నాయుడు తన ప్రకటనలో వివరించారు.

# పీఎస్సార్ అరెస్టు

రక్షణ పొందారు. ఈ కేసులో ఏ2గా ఉన్న పీఎస్సార్ మాత్రం, 'డీజీ స్థాయిలో ఉన్న నన్ను ఎవరూ టచ్ చేయలేరు' అన్నట్లుగా ధీమాగా ఉండిపోయారు. కానీ... సీఐడీ అధికారులు అనూహ్యంగా ఝలక్ ఇచ్చారు. మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో ఆయనను అరెస్టు చేశారు. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం... హైదరాబాద్ శివారులోని మొయినాబాద్ మండలం అమడాపూర్‌లో ఐదేళ్ల కిందట పీఎస్సార్ ఆంజనేయులు 2.20 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. అందులోనే ఫామ్‌హౌస్ నిర్మించుకుని అక్కడే నివసిస్తున్నారు. పీఎస్సార్ కోసం సోమవారం సాయంత్రమే సీఐడీ బ ృందాలు విజయవాడ నుంచి బయలుదేరి వెళ్లాయి. అయితే... పోలీసులు చేరుకునే సమయానికి ఆయన ఫామ్‌హౌసలో లేరు. హైదరాబాద్ నగరంలోని కుందన్‌బాగ్‌లో ఉన్న వియ్యంకుడి ఇంటికి చేరుకున్నారు. దీంతో సీఐడీ అధికారులు మంగళవారం ఉదయం అక్కడికే వెళ్లి పీఎస్సార్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆయనను అక్కడి నుంచి మొయినాబాద్ ఫార్మ్ హౌస్‌కు తీసుకెళ్లి... సోదాలు నిర్వహించారు. అక్కడ కొన్ని పత్రాలు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పీఎస్సార్‌ను అరెస్టు చేస్తున్నట్లు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఉదయం 8 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి... మధ్యాహ్నానికి విజయవాడ కానూరులో ఉన్న సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి తరలించి విచారించారు. ఆయనకు బుధవారం ఉదయం వైద్య పరీక్షలు నిర్వహించి... కోర్టులో హాజరు పరచనున్నారు.

**ఇదీ కేసు నేపథ్యం...** జగన్‌కు సన్నిహితుడైన పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్‌ను ముంబైలో నమోదైన కేసు నుంచి బయటపడేసేందుకు అప్పట్లో భారీ స్కెచ్ వేశారు. ఆయనపై ఫిర్యాదు చేసిన నటి కాదంబరి జత్వానీని బెదిరించి దారికి తెచ్చుకుని... కేసు వాపస్ చేసుకునేలా స్కెచ్ గీశారు. ఇందులో... కీలకపాత్ర అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులుదే! ఆయన ఆదేశాల మేరకు అప్పటి విజయవాడ పోలీసు కమిషనర్ కాంతిరాణా తాతా, డీసీపీ విశాల్ గున్నీ కదిలారు. వ్యూహాత్మకంగా... జత్వానీపై వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ చేత ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించారు. ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ముందే పోలీసులు ముంబైకి విమాన టికెట్లను బుక్ చేసుకున్నారు. ఇదేదో జాతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యమున్న కేసులాగా... ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీయే నేరుగా ముంబైకి వెళ్లి జత్వానీని అదుపులోకి తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాదంబరి జత్వానీ తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. కుక్కల విద్యాసాగర్, పీఎస్సార్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్‌గున్నీ, అప్పటి ఇబ్రహీంపట్నం ఇన్‌స్పెక్టర్ ముత్యాల సత్యనారాయణ, పశ్చిమ జోన్ ఏసీపీ హనుమంతరావుతోపాటు మరి కొంతమందిపై ఐపీసీ 192, 211, 218, 220, 354(డి), 467, 420, 471 రెడ్ విత్ 120(బి), ఐటీ యాక్ట్66(ఎ) సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఆ తర్వాత ఐపీసీ 193, 195, 166, 166(ఎ), 167, 342 రెడ్‌విత్ 34 సెక్షన్లను కూడా చేర్చి... సీఐడీకి బదిలీ చేశారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క గారు...

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 22( పల్లె వెలుగు** మంగపేట మండల చెరుపల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నుండి మంజూరైన 40 లక్షల రూపాయల సిసి రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి %�ు% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారు ఈ కార్యక్రమంలో... జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు మైల జయరాంరెడ్డి గార్లతో పాటుగా జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు...



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





### రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ లు ఇవ్వాలి :- ఏపీయూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు

నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 22 (పల్లె వెలుగు నంద్యాల .... జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ఏపీయూడబ్ల్యూజె జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ రామకృష? పిజి కాలేజీ ఆడిటోరియం నందు మంత్రి ఫరూక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా ఏపీయూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను వివరించారు. మంత్రి ఫరూక్ జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. జర్నలిస్టులు పేదవారని, వారికి ఇంటి స్థలాలతో పాటు అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇచ్చేందుకు, జర్నలిస్టులకు ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని, నంద్యాలలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలతోపాటు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు తగిన స్థలాన్ని కేటాయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏపీయుడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాం సుందర్ లాల్ మాట్లాడుతూ నంద్యాల జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం ఇవ్వాలని మంత్రి ఫరూక్ ను కోరారు. స్థలం కేటాయిస్తే తన వంతుగా ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల విరాళాన్ని ఆయన ప్రకటించారు. అనంతరం మంత్రి ఫరూక్ ను ఘనంగా సన్మానించారు. -ఈ కార్యక్రమంలో రామకృష? విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృషా?రెడ్డి, ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్ భాష, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు, సీనియర్ పాత్రికేయులు జనార్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,ఏపీయూడబ్ల్యూజే కర్నూలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాస గౌడ్, ఐజెయు నాయకులు నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, మద్దిలేటి, పాత్రికేయులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యాంసుందర్ లాల్, వాసు, బొజ్జ. నాగేంద్ర, సుబ్బయ్య లను రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు సన్మానించారు.







# ఏఈ వీరారెడ్డిని విధుల నుండి తొలగించిన విద్యుత్ అధికారులు

దువ్వూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 21 దువ్వూరు మండలం విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ వీరారెడ్డి అవినీతిపై రైతులు విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులతో పాటు 43 వ్యవస్థాయ పనులకు సంబంధించి ఎనిమిది లక్షల రూపాయల అవినీతికి వీరారెడ్డి పాల్పడిన ఆరాధనలతో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సూచనల మేరకు దువ్వూరు ఏఈ అవినీతిపై విచారణ జరిపిన ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి సంతోష్ రావు ఆదేశాల మేరకు దూర్ విద్యుత్ వీరారెడ్డిని తాత్కాలికంగా విధుల నుండి తొలగిస్తూ చర్యలు తీసుకున్న విద్యుత్ శాఖ ఎస్ఇ రమణ, దువ్వూరు మండలం సబ్ స్టేషన్ ఏఈగా అక్కడే జూనియర్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న నరేంద్ర రెడ్డికి తాత్కాలికంగా విధులు అప్పగించినట్లు విద్యుత్ ఎస్సీ ఇ రమణ తెలిపారు విధులు అప్పగించినట్లు విద్యుత్ ఎస్ ఈ రమణ తెలిపారు, అవినీతి విద్యుత్ ఏ ఈ పై చర్యలు తీసుకున్నందుకు పలువురు రైతులు బాధితులు తృప్తి చెందినారు

# కౌలు రైతుకు గుర్తింపు కార్డు తప్పనిసరి.. మూడు రోజులు శిక్షణా కార్యక్రమం...



పల్లె వెలుగు వెలుగోడు :అర్హులైన ప్రతి కౌలు రైతుకు కౌలు గుర్తింపు కార్డు జారీ చేయాలని వీఆర్వోలకు తాసిల్దార్ శ్రీనివాసులు ఏవో పవన్ కుమార్ తెలిపారు. వెలుగోడు మండలం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ.కౌలు గుర్తింపు కార్డుల వల్ల కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడి విత్తనాలు ఎరువులు పొందడానికి,పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడానికి, పంట నష్టం వాటిల్లినప్పుడు నష్టపరిహారం పొందడానికి, పంటల బీమాకు అర్హులవుతారని వారు వివరించారు. కావున కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ అధికారి అంజిత్ కుమార్ రెడ్డి రామకృష? వీఆర్వోలు చక్రధర్ సుగుణ పాల్ తదితరులు పాల్గొన్నారు.

**గ్రామ సచివాలయ సిబ్బందికి మూడు రోజుల శిక్షణ కార్యక్రమం**

వెలుగోడు మండలం ప్రతి గ్రామ సచివాలయం సిబ్బందిలో ఒక్కరిని ఎన్నుకొని 13 సచివాలయాల సిబ్బందికి విపత్తు నిర్వహణ పై మూడు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తాసిల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈనెల 22 23 24 మూడు రోజులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని ప్రతి శాఖ వారు విపత్తు సమయాల్లో చేపట్టాల్సిన చర్యలు గురించి సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఏవో పవన్ కుమార్ ఈఓఆర్డి మురారి పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాసులు హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు ఏపీవో నాగజ్యోతి ఐసిడిఎస్ సూపర్వైజర్ కోమల తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాలలో ఇసుక స్టాక్ పాయింట్లు ఏర్పాటుచేయాలి







### వేసవికి త్రాగునీటి ఎటువంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిదినాలు మరింతగా పెంచాలి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో స్థానిక ప్రజా ప్రతినిధుల సూచనలు పరిగణనలోనికి తీసుకోవాలి-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్షించిన మంత్రి నాదెండ్ల మనోహర్

ఏలూరు, చీఫ్ బ్యూరో ఏప్రిల్, 20 : పల్లె వెలుగు జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు ప్రతీ నియోజకవర్గంలో ఇసుక స్టాక్ పాయింట్ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రినాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ లు ఎమ్మెల్యే లు తో కలిసి జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, ఉచిత సరఫరా, వేసవిలో త్రాగునీటి సరఫరా, తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో నిర్మాణ పనులకు అనుకూలం కావున జిల్లాలో పేదల ఇళ్ల నిర్మాణం, సిసి రోడ్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పలు నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు నియోజకవర్గాలలో ఇసుక స్టాక్ పాయింట్లు అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రస్తుత వేసవి , రానున్న వర్షాకాలంలో ఇసుక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతీ స్టాక్ పాయింట్ లో లక్ష మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త బోర్లు ఏర్పాటుచేయడం, మరమ్మత్తులకు గురైన బోర్లకు మరమ్మత్తులు చేయించాలన్నారు. త్రాగునీటి సమస్య తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేయాలన్నారు. త్రాగునీటి చెరువులు పూర్తి స్థాయిలో నింపుకునేందుకు గాను కాలువలను కట్టే సమయాన్ని ఈనెల 25వ తేదీ వరకు పొడిగించామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కోటి 20 లక్షల పనిదినాలు లక్ష్యానికి గాను, ఇంతవరకు కోటి 60 లక్షల పనిదినాలు కల్పించామన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు వేతనాలను వారంలోగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేసవి సమయంలో త్రాగునీరు, మజ్జిగ వంటి సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో స్థానిక ప్రజా ప్రతినిధుల సూచనలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసికట్టుగా కృషిచేసి, సగటు తలసరి ఆదాయం లో జిల్లాను రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ జిల్లాలో పేదల గృహ నిర్మాణాలు, వ్యక్తిగత గృహ నిర్మాణాల పునాదులు పూడిక అవసరాలకు మట్టిని తీసుకునేందుకు అనుమతించాలన్నారు. వాణిజ్య అవసరాలకు తీసుకునే మట్టి తవ్వకాలపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు, ప్రభుత్వ నిర్మాణ పనులకు అవసరాలను దృష్టిలో ఉంచుకుని గ్రావెల్ వంటి క్వారీల నిర్వహణ పొంది ఇంకా తవ్వకం పనులు ప్రారంభించని కాంట్రాక్టర్ల కు నోటీసులు అందించి, లీజ్ లైసెన్స్ లు రద్దు చేసి, నిబంధనల మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని గనులు శాఖ అధికారులకు మంత్రి సూచించారు. గ్రామాలలో పశువులకు కమ్యూనిటీ పశు షెడ్లు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో మామిడి రైతులకు మేలు చేకూర్చే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎన్ఎస్ పి కెనాల్ లో ఆక్రమణలు, పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. పోలవరం కుడిప్రధాన కాలువ ద్వారా నుండి మీర్జాపురం, సగ్గూరు, కొమ్మూరు రిజర్వాయర్లకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో మంజూరైన మైనర్ ఇరిగేషన్ చెరువుల పనులను త్వరితగతిన చేపట్టి, కూలీలకు మరిన్ని పనిదినాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం వాస్తవ రూపం తీసుకువస్తుందని, ఇప్పటికే అనేక పారిశ్రామిక సంస్థలు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు. దినపత్రికలలో పలు శాఖలపై ప్రచురించబడే ప్రతికూల వార్తాంశాల కారణంగా ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతినకుండా సంబంధిత వార్తాంశాలపై సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి వివరణలను పంపాలన్నారు.

కైకలూరు ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో శివారు ప్రాంతాలలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని పరిష్కరించాలని కోరారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ 2019 లో గ్రామంలో నిర్మించిన గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణానికి సంబందించిన బిల్లులు చెల్లింపులు జరగలేదన్నారు. దీనిపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ మంత్రివర్గంలో చర్చించి బిల్లులు చెల్లింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష?య్య (చంటి), మాట్లాడుతూ పేదల ఇళ్లకు సంబంధించి పునాదులు పూడిక అవసరాలకు మట్టిని తీసుకునేందుకు అనుమతులు ఇవ్వాలన్నారు. శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం, శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులు సంఘటితం కావాలి ఎపి రైతు సంఘం.

## రైతు సంఘం (ఎఐకెఎస్ ) పోరాటాలలో భాగ స్వాములు కండి.





బేతంచెర్ల ఏప్రిల్ 22 ( పల్లె వెలుగు ). బేతంచెర్ల మండలం లోని గోర్ల గుట్ట,ముసలాయిచెరువు, నాగమల్లకుంట,రహిమాన్ పురం,గ్రామాల రైతులతో ఎపి. రైతుసంఘం బేతంచెర్ల మండల కమిటి ఆధ్వర్యంలో సోమవారం రైతులను కలవడం జరిగింది. గ్రామాల రైతులు,వారి పొలాల్లో సాగు చేసిన కంది, కొర్ర, జొన్న,మొక్క జొన్న, తదితర పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా, రైతులకు గిట్టుబాటు ధరలతో కొనుగోలు చేసిందా? లేదా అని, కొనుగోలు చేసిన పంటల డబ్బులు, రైతుల ఖాతాల్లో జమ అయ్యాయా? లేదా? అని ఎపి. రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఎ. రాజ శేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు మండలంలోని గ్రామాల రైతులను కలుసుకొని మాట్లాడటం జరిగింది. బేతంచెర్ల మండలంలో కంది పంట ఎక్కువగా సాగుచేశామని, కొన్ని గ్రామాలలో మొక్కుబడిగా, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని,ఇప్పటికీ బేతంచెర్ల మండలంలో చాలా గ్రామాలలో రైతుల ఇళ్లల్లోనే కంది బస్తాలు నిలువ ఉన్నాయని రైతు సంఘం నాయకులకు గ్రామాల రైతులు తెలిపారు.మండలంలో మామిడి రైతులు ఈ మధ్య కాలంలో కురిసిన అకాల గాలి వర్షాల వల్ల మామిడి కాయలు నేల పాలయ్యాయని, అపార నష్టం వాటిల్లిందని రైతు బృందం నాయకులకు మామిడి రైతులు తెలిపారు.ఈ సందర్భంగా ఎపి. రైతుసంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ రైతులతో మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం ( ఎఐకెఎస్ ) రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రైతులు ఎంతో కష్టపడి,పంటలు పండిస్తున్ననూ, రైతు కష్టానికి తగిన ప్రతిఫలం రాకపోగా, అప్పులు మిగులు తున్నాయని, పంటల సాగుకు పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయని తెలిపారు. పాలక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలైతే ఎరువులు,పురుగు మందులు,వ్యవసాయ పరికరాలు,పెట్రోల్, డీజల్, రవాణా చార్జీల ధరలను విపరీతంగా పెంచేస్తున్నాయని అన్నారు. దేశానికి రైతే వెన్నెముక అంటూ, రైతు వెన్నెముక విరిగిపోయేలా భారాలు వేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇటీవలి బడ్జెట్ లో, వ్యవసాయ రంగానికి అధిక మొత్తంలో కోతలు పెట్టిందన్నారు. ఎరువుల సబ్సిడీకి 23 శాతం తగ్గించారని అన్నారు. రైతులకు అందించే ఇతర పలు సబ్సిడీలు తగ్గించారని అన్నారు. ఈ కారణంగా రైతాంగానికి, సేద్యం మరింత భారం కానుందన్నారు. ఒక వైపు కార్పొరేట్లకు 10 లక్షల కోట్లు రుణాలు రద్దు చేసిన మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం, రైతాంగం పై ఉన్న పంట రుణ భారం తగ్గించటానికి, అంగీకరించడం లేదని అన్నారు. రాష్టంలో రాబోయే కాలంలో రైతుల సమస్యలు, మార్కెట్ సమస్యలు, బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా యువ, మహిళా రైతులు,రైతు సంఘాల్లో చేరి,పోరు బాట సాగించాలని,అందు కొరకై రైతులు సంఘటితం కావాలి అని అన్నారు. రైతులు, రైతు కుటుంబాలు రైతుసంఘంలో చేరాలని కోరారు.మన రైతుల సమస్యల పరిష్కారానికి, మన రైతు సంఘాన్ని మరింత బల పరుచుకొని, మన రైతు సమస్యలను కేంద్ర,,రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించేలా విస్తృత ఆందోళనలు నిర్వహించాలని అన్నారు. రైతులందరూ రాజకీయాలకు అతీతంగా ఐక్యమవ్వాలని పిలుపు నిచ్చారు. అలాగే చిన్న సన్న కారు రైతులకు నెలకు 10 వేలు రూపాయలు పెంచన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రైతుసంఘం రాష్ట్ర కమిటి సభ్యురాలు బిటి. పద్మావతి, మండల నాయకులు ఆలకుంట్ల మధు, సి.నారాయణ రెడ్డి, హేమనాథ రెడ్డి, మధు,జిటి నాగమద్దయ్య, శ్రీనివాసులు,సిహెచ్.మద్దిలేటి స్వామి, మునిస్వామి,పెద్ద బాల నాగయ్య, చిన్న బాల నాగయ్య శ్రీనివాసులు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర వెల్లడి




బద్వేల్ ఏప్రిల్ 22 పల్లె వెలుగు : దేశవ్యాప్తంగా జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత జయంతి ఉత్సవాలలో భాగంగా బద్వేల్ నియోజకవర్గం లోని అన్ని పార్టీ శాఖ కమిటీలు మరియు మండలాలు. పట్టణాలు. యొక్క మహాసభలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర. పిలుపునిచ్చారు.మంగళవారం ఉదయం 11 గంటలకు నెల్లూరు రోడ్ లోని సిపిఐ కార్యాలయం నందు బద్వేలు పట్టణం మరియు బద్వేలు ఏరియా కమిటీల యొక్క ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ కార్యదర్శి పి. బాలు. అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలోని ప్రజల అవసరాలను. ఆకాంక్షలను గుర్తించి ఒక బృహత్తర ఉద్యమ ప్రణాళికలు రూపొందించి పేద బడుగు బలహీన వర్గాలు ముస్లిం మైనారిటీ రైతాంగం వ్యవసాయ కూలీలు మధ్యతరగతి ప్రజలకు. నిరాశ్రయులకు. అండగా ఎర్రజెండా ను నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయిన ఈ ప్రాంతంలో దళితుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మిగిలి ఉన్నాయి. దళితుల కుటుంబాలు దళిత గ్రామాలు కాలనీలు ఏమాత్రం అభివృద్ధి చెందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభల నందు ప్రజల సమస్యలను చర్చించి ఉద్యమ కార్యక్రమాలు రూపొందించాలని నియోజకవర్గంలోని ఏడు మండలాలు బాధ్యులు కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్. పట్టణ కార్యదర్శి పి. బాలు. ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్. రవికుమార్. పివి రమణ. పొంగూరు నాగరాజు. విజయమ్మ. ఇమ్మానియేలు. పడిగే వెంకటరమణ. చెన్నయ్య. తదితరులు పాల్గొన్నారు,

# స్వామి వారిని దర్శించుకున్న మన్నె కుటుంబ సభ్యులు



డోన్, పల్లె వెలుగు ఏప్రిల్ 22 తిరుమలలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం “శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి” మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

# ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల సమస్యను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం





## -మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లె. ఏప్రిల్ 22. పల్లె వెలుగు ):** అటవీశాఖ లో పనిచేస్తున్న - ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ సమస్యలను డిప్యూటీ సీఎం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఇచ్చారు. బనగానపల్లెలోని క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ మంత్రిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందించడం జరిగింది.రాష్ట్రంలోని అటవీశాఖలో 15 - 20 సంవత్సరాలుగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ లుగా పని చేస్తున్న తమకు ఎటువంటి ప్రమోషన్స్ దక్కలేదని వారు తమ సమస్యను వివరించడం జరిగింది.. తెలంగాణలో కల్పించిన విధంగా ఆంధ్రప్రదేశ్ లో సైతం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ ల నుండి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ ల ప్రమోషన్ కోటా ను 50% నుండి 85% కు పెంచేందుకు సహకరించాలని మంత్రిని కోరడం జరిగింది.. అలాగే పోలీస్ శాఖ మాదిరి అటవీశాఖలో సైతం 15 రోజులు అదనపు ఎర్నడ్ లీవ్స్ అమలు పరచాలని కోరడం జరిగింది.. తద్వారా అటవీ శాఖలో పని చేస్తున్న దాదాపు 2 వేల మంది ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లకు న్యాయం జరుగుతుందని వారు ఆకాంక్షించారు..

అటవీశాఖ అధికారులు తన ద ృష్టికి తీసుకొచ్చిన సమస్యలను గౌరవ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఈ సందఠరేగా మంత్రి తెలియజేయడం జరిగింది.

# ప్రజల నుంచి వచ్చిన పలు వినతులను స్వీకరించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



## -గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారుల ఆదేశించిన మంత్రి

**బనగానపల్లె. ఏప్రిల్ 22. పల్లె వెలుగు ):** వేసవి కారణంగా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తుతుందని కావున ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో క్షేత్ర స్థాయి ప్రజల నుంచి వచ్చే ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు మంత్రి సూచించారు. బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీసుకోవడం జరిగింది.ఈ సందఠరేగా మంత్రి మాట్లాడుతూ.. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ లో మాట్లాడి ఆయా సమస్యలకు పరిష్కరించడం జరిగింది.వేసవి కావడంతో ఎక్కువగా తాగునీటి సమస్యలు ఎక్కువగా వస్తున్న క్రమంలో వాటిని సత్వరమే పరిశీలించాలన్నారు.బనగానపల్లె మండలంలోని దేవనగర్ లో తాగునీటి సమస్య మంత్రి ద ృష్టికి తీసుకురాగా.. తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.. బనగానపల్లె మండలంలోని కాపులపల్లెలో మసీదుకు ప్రహరీ గోడ నిర్మించాలని మంత్రి ద ృష్టికి ముస్లిం మైనార్టీ సోదరులు తీసుకురాగా అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. సంజామల మండలంలోని నొసం గ్రామంలో దేవాలయానికి దీపధూప నైవేద్యం దేవాలయాన్ని దీప, ధూప, నైవేద్యం పథకం కిందకు తీసుకురావాలని.. పురోహితులకు గౌరవ వేతనం అందించాలని గ్రామస్తులు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.. పెన్షన్లు, సిమెంట్ రోడ్లు కావాలని ఆయా గ్రామాల ప్రజలు మంత్రి ద ృష్టికి తీసుకు రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.



# నిరుపేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

## -పేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం కొండంత భరోసా
## -ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ 34 లక్షల చెక్కులు పంపిణీ
## -మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లె. ఏప్రిల్ 22. పల్లె వెలుగు ):** ముఖ్యమంత్రి సహాయనిధి అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పాలిట వరంగా మారిందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నేడు బనగానపల్లె పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 21 మంది బాధితులకు రూ. 34 లక్షల విలువైన చెక్కులు మంత్రి చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. బనగానపల్లి కి చెందిన కర్నాటి వెంకట సుశాంత్ రెడ్డి తీవ్ర అనారోగ్య కారణంగా బాధపడుతున్న నేపథ్యంలో ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 లక్షలు లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద ఇప్పించవలసిందిగా మంత్రి ద ృష్టికి తీసుకురాగా సుశాంత్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని ద ృష్టిలో పెట్టుకుని సానుకూలంగా స్పందించిన మంత్రి లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.10 లక్షలు చెక్కును ఈ సందర్భంగా బాధితుడికి అందజేయడం జరిగింది.. చెక్కుల పంపిణీ సందఠరేగా వైద్య సహాయం అందుకున్న రోగుల ఆరోగ్యం – యోగక్షేమాలు మంత్రి అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందఠరేగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ కొండంత భరోసానిస్తోందన్నారు. నిరుపేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నేడు రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం అప్పుల వలలో చిక్కుకోకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధితులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.



# లెనిన్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 22. పల్లె వెలుగు ):** మార్క్స్, ఎంగిల్స్ విప్లవ సిద్ధాంతాన్ని ఆకలింపు చేసి ఆధునికరించి, అన్వయించి విజయం సాధించడమే కాకుండా విశ్వవ్యాప్తంగా చేసిన విజ్ఞానఖని, విప్లవ యోధుడు కామ్రేడ్ వీ.ఐ. లెనిన్ 155 వ జయంతి సందఠరేగా సిపిఎం కార్యాలయంలో చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, సీనియర్ నాయకులు తోటమద్దులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, రామచంద్రుడు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌ స్, పి వెంకట లింగం, పార్టీ సభ్యులు వీర సేన, సుబ్బారావు, దస్తగిరి, సుధాకర్, మధు,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశగా సామ్రాజ్యవాదం అనే భావనను తీసుకొచ్చి ద్రవ్య పెట్టుబడి రూపాలను ఆవిష్కరించి మార్క్సిస్టు సిద్ధాంతాన్ని సుసంపన్నం చేసిన దిశాలి అని, సిద్ధాంతం విజయం సాధించాలంటే ఆచరణలోకి తెచ్చే అగ్రగామి దళం లాంటి శ్రామిక వర్గ పార్టీ ఉండాలని బోధించడమే గాక మిగిలిన పాలకవర్గ పార్టీలకు భిన్నంగా దాన్ని ఎలా నిర్మించుకోవాలో కూడా ఆచరించి చూపిన దార్శనికుడు కామ్రేడ్ లెనిన్ ని రష్యన్ జార్ చక్రవర్తిలా దుర్మార్గపు విధానాల నుండి దేశాన్ని సోవియట్ లకు అధికారం లెనిన్ ఓపికతో అనేక వ్యూహాలు రచించారు. నవంబర్ 7న విప్లవం సాధించి లెనిన్ నాయకత్వంలో నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకున్న వెంటనే అనేక డిక్రి లు విడుదల చేశారు. ముఖ్యంగా ఎనిమిది గంటల పని విధానం పైన, జాతుల స్వయం నిర?య అధికార హక్కును విడిపోయే స్వేఛను గుర్తించే డిక్రి లు ప్రపంచ శాంతి కోసం క ృషిచేసి ప్రపంచానికి సోషలిజమే అజయమని పెట్టుబడిదారీ విధానం సరైనది కాదని ఈ పెట్టుబడిదారీ వర్గంలో ప్రజలు సుఖశాంతులతో ఉండలేరని ప్రజలకు అన్ని సకల సౌకర్యాలు హక్కులు స్వేఛగా ఇచ్చేదే సోషలిజమని, మార్క్సిజమే అజయమని చెప్పిన మహనీయుడు లెనిన్ ని ఆయన కలలుగన్న ఆశయాలను పార్టీ కార్యకర్తలు అంతా ముందుకు తీసుకుపోయేలా మార్క్సిజమే అజయమని చాటి చెప్పేలా చేయడమే లెనిన్ కి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని అన్నారు.

# అన్న క్యాంటీన్ల వద్ద అపరిశుభ్రంగా ఉండరాదు

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

**కర్నూలు పల్లె వెలుగు...** నగరంలోని అన్న క్యాంటీన్ల వద్ద అపరిశుభ్ర వాతావరణం ఉండరాదని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పాత బస్టాండ్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈ సందఠరేగా కమిషనర్ మాట్లాడుతూ.. అన్న క్యాంటీన్‌లలో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మెనూ ప్రకారం ప్రకారం భోజనం అందించాలని, అన్న క్యాంటీన్‌లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించామని పేర్కొన్నారు. అంతకన్నా ముందు ఆయన ఛత్రీబాగ్, పాతబస్తీ, ఎన్ఆర్ పేట, తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.





# రమణీయం - కమనీయం.

## ముడురాళ్ళపల్లె లో శ్రీదేవి , భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి కళ్యాణం



**పల్లె వెలుగు / చాగలమర్రి న్యూస్** నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం ముడురాళ్ళపల్లే గ్రామంలో పూజారి వెల్నాల సంపత్ కుమార్ శర్మ వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతి నెల శ్రవణా నక్షత్రం సంధఠరేగా ఆలయములో కల్యాణం అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహిస్తున్నామని ఆలయ పెద్దలు తెలిపారు.అనంతరం దేవాలయము చుట్టూ పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు.భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఆలయ పెద్దల ఆధ్వర్యములో ఉభయదారులకు శాలువ కప్పి పూల దండ వేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు పులి చిన్న ఓబుల్ రెడ్డి ధర్మపత్ని పద్మావతి , ఉభయదాతలు రేనాటి బాలీశ్వర్ రెడ్డి ధర్మపత్ని ప్రభావతి , సింగా తనూజ , సింగా నాగేశ్వర్ రెడ్డి , నాయకంటి నందిని రెడ్డి , నాయకంటి మస్తాన్ రెడ్డి , ఆలయ పెద్దలు , గ్రామ భక్తులు , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల విందుగా కళ్యాణం కమనీయం..

## ఖాదర్ పూర్ లో ఘనంగా శ్రీరామనవమి తిరునాళ్లవేడుకలు



**మర్రిపాడు ఏప్రిల్ 22 పల్లె వెలుగు:** మండల పరిధిలోని ఖాదర్పూర్ గ్రామంలో సీతారామచంద్రప్రభువు కళ్యాణం కమనీయంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వేద పండితుడు శేష భట్టు రాజగోపాలలా ఆచార్యులు వేదమంత్రాలు సీతారాముల వారి దేవాలయ మండపంలో దంపతుల మెంతం వెంకటేశ్వర్లు శివ పావని చేతుల మీదుగా సీతారాముల వారి కళ్యాణం అట్టహాసంగా నిర్వహించారు. గ్రామంలోని రామాయణం కుటుంబం తరఫునుండి ఆనవాయితీగా శ్రీరాములవారి కల్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించారు.మొదటగా సీతారాముల వారి తిరుణాళ్లలో భాగంగా గ్రామం మొత్తం మూడు బాట్లుగా ఏర్పడి మూడు రోజులు అంగరంగ వైభవంగా తిరునాళ్లను నిర్వహించడం గ్రామం యొక్క ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ప్రతిరోజు రాత్రి వేళ భజన గురువులు కొండ్రెడ్డి ఓబుల్ రెడ్డి మరియు కొండ్రెడ్డి వెంకటేశ్వర్ల రెడ్డి ల ఆధ్వర్యంలో చెక్కభజన, పండరి భజన మరియు కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంత వైభవంగా నిర్వహిస్తారు ప్రత్యేకించి ఖాదర్పూర్ యొక్క భజన కార్యక్రమాన్ని వీక్షించేందుకు మండలం నలుమూలల నుండి అశేష జనం విచ్చేసి భజన కార్యక్రమాన్ని వీక్షిస్తారు. సీతారాముల వారి యొక్క కళ్యాణం నిర్వహించి వసంతం కార్యక్రమం తో తిరునాళ్లకు ముగింపు పలికి రంగుల హెూలితో చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు రంగులతో తడిసి ముద్దవుతారు.

# న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో విఐ లెనిన్ జయంతి



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 22. పల్లె వెలుగు ):** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో విఐ లెనిన్ జయంతి ప్రప్రదమ సోషలిస్ట్ రాజ్య నిర్మాత మరియు అక్టోబర్ విప్లవ రథసారధి కామ్రేడ్ లెనిన్ 155 వా జయంతిని నిర్వహించడం జరిగింది. మంగళవారం స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం నందు కామ్రేడ్ లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందఠరేగా సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ మాట్లాడుతూ మార్క్సిస్ట్ మహెూపాధ్యాయుడు రష్యాలో జార్ చక్రవర్తుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బోల్షివిక్ పార్టీ స్థాపించి ఆ పార్టీ ఆధ్వర్యంలో విప్లవాన్ని విజయవంతంగా నడివిప్లవ యోధుడు కామ్రేడ్ని లెనిన్ అని ఆయన సేవలను కొనియాడారు ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్ట్ విప్లవాన్ని రష్యా లో విజయవంతంగా నడిపిన అక్టోబర్ విప్లవ రథసారదని పేర్కొన్నారు .శ్రామిక నియంత ృత్వము ద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని సూచించిన మహనీయుడని పేర్కొన్నారు .లెనిన్ విప్లవ సూత్రాలు సిద్ధాంతాలు నేటికీ ఆచరణీయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టియు జిల్లా కోశాధికారి ఎస్ చౌడప్ప ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా కార్యదర్శి ఏ రాంబాబు ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం నంద్యాల డివిజన్ నాయకులు రాజు లక్ష్మణ్ మనోజ్ వెంకటేశ్వర్లు సురేష్ తదితరులు పాల్గొన్నారు .

# పన్ను వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్

## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ వెల్లడి



**కర్నూలు పల్లె వెలుగు...** ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష? తెలిపారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో అశోక ఉమెన్స్ కాలేజ్ యాజమాన్యం రూ.12.64 లక్షలు, ఏపి స్టేట్ వేర్ హౌస్ కార్యాలయ అధికారులు రూ.6.71 లక్షల ఆస్తి పన్నులను అదనపు కమిషనర్‌కి అందజేశారు. ఈ సందఠరేగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. మొండి బకాయిలతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను ముందస్తు చెల్లింపులపై వర్తింపజేస్తున్న 5% రాయితీ, బకాయి వడ్డీలపై 50% మాఫీలను పన్నుదారులు సద్వినియోగం చేసుకునే విధంగా అధికార యంత్రాంగంతో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామన్నారు. అపార్ట్మెంట్‌ల వారీగా, మొండి బకాయిదారుల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి, పన్ను వసూళ్లకు చర్యలు తీసుకుం టున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.13.77 కోట్లు ఆస్తి పన్ను వసూలు అయిందని, గత ఏడాదితో పోల్చుకుంటే 19% మెరుగ్గా పన్నులు వసూలు అయిన్నట్లు వెల్లడించారు. పన్నుదారులు సైతం రాయితీలను వినియోగించుకొని, ఏప్రిల్ 30 లోపు పన్నులను చెల్లించి నగరాభివ ృద్ధికి సహకరించాలని అదనపు కమిషనర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, ఆర్ఐ మన్సూర్, స్పెషల్ ఆఫీసర్ ఖలీల్ నూర్ అహ్మద్, పాల్గొన్నారు.

# దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదు..!

**జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీస్ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

కడప చీఫ్ బ్యూరో , ఏప్రిల్ 22 పల్లె వెలుగు దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదని, జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు ఎస్పీ అశోక్ కుమార్, ఇంచార్జి డిఆర్వో వెంకటపతి పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక ద ృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలో బాధితులకు పరిష్కారం అందించడం ఒక ఎత్తయితే.. భవిష్యత్తులో అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అలాగే నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం జరగకుండా చర్యలు చేపడుతోందన్నారు. దళితుల అభ్యున్నతికి.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని.. ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.. ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించామని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గతంలో నమోదైన కేసుల స్థితిని కూడా ఒకసారి తిరిగేయాలని జిల్లా కలెక్టర్ కమైటీ సభ్యులకు సూచించారు. సామాజిక రుగ్మతలను దూరం చేసి.. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చేపడుతున్న చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు అన్ని మండలాల్లోని ఆయా ప్రాంతాల్లోని ప్రజప్రతినిధులను సమన్వయం చేసుకుని అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా అవగాహనా పెంచాలన్నారు. సమాజంలో నేరాలను తగ్గించేలా, అట్రాసిటీ చర్యలకు పాల్పడితే పడే శిక్ష, కేసులు, సెక్షన్లు తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై పోలీసులు ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. అలాగే పోక్సో చట్టం, బాల్య వివాహాలు నిరోధక చట్టం పైన ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి



వరకు.. బాల్య వివాహాలను అరికట్టే చర్యల్లో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డీవోలు, డిఎస్పీలు మండల స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి.. ప్రజల్లో విస్త ృత అవగాహన పెంచాలన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు ఏమైనా ఉంటే కమిటీ ద ృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం గత సమావేశంలో సంబంధిత కేసుల యాక్షన్ టెకెన్ రిపోర్టును అంశాలను.. సోషల్ వెలేర్ డిడి సరస్వతి చదివి వినిపించగా..ఆయా శాఖల నుండి హాజరైన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని కడప, జమ్మలమడుగు, బద్వేలు డివిజన్ల ఆర్.డి.ఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, సంబందిత డివిజన్ల డిఎస్పీలు, ఎస్సి కార్పొరేషన్, కమిటీ సభ్యులైన సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు పట్టణంలోని బంగారుపేటలో నాటుసారా స్థావరాల పై పోలీసు ,ఎక్సైజ్ పోలీసులు కలిసి విస్తృతంగా దాడులు.

**భారీగా పట్టుబడిన 65 లీటర్ల నాటుసారా.**
**1350 లీటర్ల నాటు సారా బెల్లం ఊట ధ్వంసం .**



కర్నూలు పల్లె వెలుగు ....నాటు సారా కారకులైనా ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు.కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు మంగళవారం తెల్లవారుజామున కర్నూలు నగరంలోని బంగారుపేట లో నాటుసారా స్థావరాల పై కర్నూలు రెండవ పట్టణ పోలీసులు , ఎక్సైజ్ పోలీసులు సమన్వయంతో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు , ఎక్సైజ్ సూపరింటెండ్ సుధీర్ బాబు , అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండ్ లు రాజశేఖర్ గౌడ్, రామక ృష?రెడ్డి, కర్నూలు పట్టణ సిఐలు నాగరాజారావు , మన్సురుద్దీన్, నాగశేఖర్ ఎక్సైజ్ సిఐలు చంద్రహాస్, జయరాం నాయుడు, క్రిష?, 5 బ ృందాలుగా ఏర్పడి దాడులు చేశారు. 65 లీటర్ల నాటుసారా ను స్వాధీనం చేసుకున్నారు. 1350 లీటర్ల నాటు సారా బెల్లం ఊట ధ్వంసం చేశారు. నాటు సారా కారకులైనా ఒక వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటు సారా నిర్మూలన ఆవశ్యకత గురించి మరియు నాటు సారా వలన వచ్చు అనర్థాల గురించి తెలియజేస్తూ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే నాటుసారా జోలికి వెళ్ళి నాటుసారా కాసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కర్నూలు పోలీసులు హెచ్చరిస్తున్నారు. నాటుసారా తయారి, విక్రయాలు ఇక నుండి మానుకోవాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## మట్టి నమూనాల సేకరణ,ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన



మద్రిపాడు ఏప్రిల్ 22 పల్లె వెలుగు: మద్రిపాడు మండలంలోని మద్రిపాడు మరియు పల్లవోలు గ్రామాలలో రైతులు మట్టి నమూనాలు ఏ విధంగా పొలంలో సేకరించాలో మండల వ్యవసాయ అధికారి ఎస్ రామమోహన్ తెలియజేశారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా పోషక లోపాలు గుర్తించి ఏ ఏ ఎరువులు ఎంత మోతాదులో వేసుకోవాలి తెలుసుకోవచ్చు. అదేవిధంగా సమస్యాత్మక భూములైన చౌడు భూములను గుర్తించి వాటిని సరి చేసుకోవచ్చు. రసాయనకి ఎరువుల ఖర్చును తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకొని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చు. ఈ వేసవి కాలంలో తక్కువ నీటితో పండే పంటలైన పెసర మరియు నువ్వుల పంటలను వేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో వి ఎ ఎలు లహరి, సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# కర్నూలు రేంజ్ పోలీసులకు క్రీడా పోటీలు.







**క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులను రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేసేందుకే ఈ క్రీడా పోటీలు.**

**క్రీడా పోటీలను ప్రారంభించిన... ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష?మోహన్ - త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీలు జరుగనున్నాయి. ఆయా రేంజ్ లనుండి క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీసులను రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయనున్నారు.**

కర్నూలు పల్లె వెలుగు......కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ల ఆధ్వర్యంలో ఈ క్రీడల పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న పోలీసు సిబ్బందికి అవకాశం కల్పించారు. ఈ సంధర్భంగా కర్నూలు (కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాలు) రేంజ్ పోలీసులకు కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో క్రీడల పోటీలు జరుగుతున్నాయి. ఈ క్రీడల పోటీల ఎంపిక 3 రోజుల పాటు జరగనున్నాయి. పుట్ బాల్,వాలీబాల్, కబడ్డీ, హ్యాండ్ బాల్, షటిల్, రన్నింగ్, లాంగ్ జంప్, హైజంప్, షాట్ పుట్, క్రికెట్, బాస్కెట్ బాల్ వంటి వివిధ క్రీడలలో పోటీలు నిర్వహిస్తున్నారు. పోలీసు సిబ్బందికి క్రీడలు మరియు వ్యాయామం చాలా అవసరం, ఇది వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని కర్నూలు ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్ పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ డిస్పీ భాస్కర్ రావు, ఆర్ ఐలు, కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య జిల్లాల పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## సమయానికి హాజరైనప్పటికి పరీక్షకు (ఐ టి ఐ) అనుమతించని జిల్లాకన్వీనర్ జ్ఞానకుమార్

**-మానసిక వేదనకుగురై ఆత్మహత్యకు ప్రయత్నించిన విద్యార్థి.**
**-సమయానికి గుర్తించడంతో ప్రాణాపాయం నుండి విద్యార్థిని కాపాడిన విద్యార్థి సంఘం నాయకులు, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న**



కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 22 ఏప్రిల్ 21వ తేదీన కడప మైనారిటి ప్రభుత్వ ఐటిఐలో పరీక్షలు రాయుట కొరకు విద్యార్థులు ఉదయం 9:00 గంటలకు పరీక్ష సెంటర్ కు రావడం జరిగింది. షేక్ సాజహాన్ అను విద్యార్థి సరైన సమయానికి పరీక్ష కేంద్రానికి వచ్చినప్పటికి సెంటర్ ఇన్‌ఛార్జ్, జిల్లా కన్వీనర్ అయిన జి జ్ఞానకుమార్ సదరు విద్యార్థి ఆధార్, పాన్ కార్డ్, చూపినప్పటికికూడా విద్యార్థిని సి బి టి పరీక్ష హాలు లోపలికి పంపించకుండా సమయం వ ృధాచేసి పరీక్షకు అనుమతించకుండా,సమయం అయిపోయింది నువ్వు తదుపరి అవకాశంలో పరీక్ష రాసుకో అని పంపించి వేయడం జరిగినది. అతను మానసికముగ ఆవేదన చెంది ఆత్మహత్యకు పాల్పడగా, విద్యార్థి యూనియన్ నాయకులు, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న, ఇతరులు ఆ విద్యార్థిని కాపాడటం జరిగినది. అంతేకాకుండా సెంటర్ నందు పరీక్షరాయు ఒక్కో విద్యార్థి ను%శీ%డి ఒక పరీక్షకు 1000 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారని, డబ్బులు ఇవ్వ కపోతే ముగ్గరు లేదా నలుగురిని డ్యూటివేసి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని అంకన్న తెలిపారు. మరియు కడపలో ఉన్నటువంటి ప్రైవేట్ ఐటిఐ విద్యార్థులకు ఈ సెంటర్‌లో సి బి టి పరీక్ష సెంటరు వేయకుండా 100-200 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రైవేట్ ఐటిఐ విద్యార్థులను వేస్తున్నారని తెలిపారు.కావున జిల్లా ఉన్నతాధికారులు పైవిషయాలను పరిగణలోకి తీసుకొని, పూర్తి విచారణ చేపట్టి సెంటర్ ఇంచార్జ్ అయిన జిల్లా కన్వీనర్ జి జ్ఞాన కుమార్ మరియు సిబ్బందిపై చట్టపరమైన చేర్యలు తీసుకోగలరని, విద్యార్థులకు న్యాయ%శీ% చేయాలని వారు డిమాండ్ చేశారు.

# పిల్లలందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలి

**- అంతర్జాతీయ టీకాల వారోత్సవం**
**డా. హెచ్.ఎ. నవీద్**

కర్నూలు పల్లె వెలుగు... జన్మించిన శిశువు దగ్గర నుండి వయసు రీత్యా ప్రతి ఒక్క చిన్నారికి టీకాలు తప్పనిసరిగా వేయించాలి. అప్పుడు ఆరోగ్యకరమైన జీవితాన్ని వారు అస్వాదించగలుగుతారు. ఇందుకోసం ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో అంతర్జాతీయ టీకాల వారోత్సవం నిర్వహిస్తారు. ఈ వారం రోజుల పాటు టీకాల ఔనత్యం గురించి అవగాహన కల్పిస్తారు. ఈ సంవత్సరం "అందరికీ రోగనిరోధకత మానవులకు సాధ్యమే" అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నారు. సమయానుసారంగా పిల్లలకు టీకాలు వేయించటం ద్వారా మనం వారి భవిష్యత్తును రక్షించవచ్చు. టీకాలు అనేవి ఆధునిక వైద్య రంగంలో గొప్ప విజయాలలో ఒకటి. స్మాల్ పాక్స్ లాంటి ప్రాణాంతక వ్యాధులను నిర్మూలించడంలో, పోలియోను చాలా వరకు తగ్గించడంలో, మరియు మీజిల్స్, డిఫ్తీరియా, రేబీస్ వంటి వ్యాధుల మహమ్మారులను అడ్డుకోవడంలో టీకాలు కీలక పాత్ర పోషించాయి. అయితే టీకాలపై అసత్య ప్రచారం, భయం లేదా సముచిత సౌకర్యాల కొరత కారణంగా అనేక మంది పిల్లలు ఇప్పటికీ కూడా టీకాలు పొందలేకపోతున్నారు. ఒక డాక్టర్‌గా నేను మీకు భరోసా ఇస్తున్నాను. టీకాలు సురక్షితమైనవి, శాస్త్రీయంగా పరీక్షించబడి, ప్రభుత్వ నియంత్రణలో జాగ్రత్తగా ఇవ్వబడతాయి. అవి మీ శిశువుల ఎదుగుతున్న రోగనిరోధక శక్తిని ద ృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. మనము మన పిల్లలకు టీకాలు వేయడం ద్వారా, వారు మాత్రమే కాకుండా ఇంకా టీకాలు వేయించుకోలేని చిన్న పిల్లలు, వ ృద్ధులు, మరియు రోగనిరోధక శక్తి తక్కువవారిని కూడా రక్షిస్తున్నాము. దీనిని హెర్డ్ ఇమ్యూనిటీ అంటారు. ఇది మనందరం కలిసినప్పుడు మాత్రమే పనిచేస్తుంది.



మీ పిల్లల టీకా షెడ్యూల్‌ను పరిశీలించండి. మరిచిపోయిన టీకాలను వెంటనే వేయించండి. మీకు సందేహాలు ఉంటే మీ డాక్టర్‌ను అడగండి, మీ ప్రశ్నలు చాలా ముఖ్యం. మీ సమాజంలోని ఇతరులకూ టీకాల ప్రాధాన్యతను తెలియజేయండి. మనమంతా కలిసినప్పుడే ప్రతి చిన్నారికి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు అందించగలుగుతాము. టీకాలు ఒక రక్షణ కవచం ం వాటిని ఆలస్యం చేయకుండా ఇవ్వండి.

## ప్రొద్దుటూరు పట్టణంలో వికాస్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు,రాహుల్**



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రొద్దుటూరు పట్టణంలోని గాంధీ రోడ్ లో ఉన్నా వికాస్ స్కూల్ ప్రభుత్వ నియమనిబంధనలు వ్యతిరేకంగా నడుస్త ఉంది,కావున వెంటనే చర్యలు తీసుకోవాలి అని భారత విద్యార్థి ఫెడరేషన్ (%వాఫీ×%) ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు %ఎవశీ% సావిత్రి గారికి వినతి పత్రం అందజేయటం జరిగింది అంతరం %వాఫీ×% జిల్లా అధ్యక్షుడు ఎద్దు, రాహుల్ మాట్లాడుతూ. ప్రొద్దుటూరు పట్టణంలోని గాంధీ రోడ్ లో ఉన్నా వికాస్ స్కూల్ ప్రభుత్వ నియమలుకు వ్యతిరేకంగా స్కూల్ ని నడుపుతున్నారు, విద్య హక్కు చట్టాలను కాలరాసే విధంగా ఉంది, స్కూల్ యాజమాన్యం విద్యార్థినివిద్యార్థులు భవిష్యత్ తో అడుకుతున్నారు,వేలకువేలు ఫీజులు వసూలు చేస్తూ అంతస్తులు మీద అంతస్తు కడుతూ సరేనా మైదానం లేకుంటా ఆ స్కూల్ ప్రభుత్వ నియమాలు పాటించకుండా వ్యవహరిస్తున్నారు, స్కూల్ ప్రభుత్వ చట్టాలకు విరుద్ధంగా నడుపుతూ అప్పుడే ముందస్తు అడ్మిషన్ చేస్తున్నారు, దీని కారణంగా స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు, ఇలాగే ఉంటే విద్యార్థుల భవిషత్ నాశనం అవుతుంది అని,కావునా ఉన్నత విద్యశాఖ అధికారులు వికాస్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి అని భారత విద్యార్థి ఫెడరేషన్ (%వాఫీ×%) డిమాండ్ చేస్తున్నాం, లేని పక్షంలో జిల్లా అంటా ఆందోళన చేస్తామని చేస్తున్నాం,ఈ కార్యక్రమంలో నాయకులు జయనత్ పాల్గొన్నారు.

# శ్రీమద్రామాయణం భారతీయ సంస్కృతిలో ముఖ్యమైన భాగం



**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

నందికొట్కూరు. ఏప్రిల్ 22. పల్లె వెలుగు ):శ్రీమద్రామాయణం కేవలం ఒక ఇతిహాస గ్రంథం మాత్రమే కాదు, ఒక సామాజిక, రాజకీయ మరియు సాంస్క ృతిక గ్రంథం కూడా అని, ఇది భారతీయ సంస్క ృతిలో ఒక ముఖ్యమైన భాగం ప్రపంచంలోని అన్ని వర్గాల ప్రజలను ప్రభావితం చేసినది, చేస్తూనే ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం వి. నాగేశ్వర రెడ్డి చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను అలరించినది. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, అర్చకులు గురు బసయ్య, మంజునాథ, ఆలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప, మహిళా మండలి అధ్యక్షులు, పార్వతమ్మ , మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లూరు లక్ష్మి, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సోమిశెట్టి లత, శెట్టి గిరిజ, శెట్టి రేణుక, రాధా, మల్లేశ్వరమ్మ, అనూష, సౌజన్య, జగదీశ్వరి, సతీదేవి, రజిని, సుగుణ, సాపూరి సుధాకర్, గంగప్ప, కాళ్ళూరి శివప్రసాద్, శెట్టి పెద్ద వీరన్న, సాంబశివప్ప, శెట్టి విజయశంకర్, శెట్టి సుధాకర్, శెట్టి రవీంద్ర ప్రసాద్, సపూరి రవికుమార్, భాగవత సమాజం సభ్యులు జయరాం రెడ్డి, పెద్ద నాగలక్ష్మయ్య, ఎల్. రామ లక్ష్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఆవుల మందపై పెద్దపులి దాడి,.. ఆవు మ ృతి,

ఆత్మకూరు ఏప్రిల్ 22 పల్లె వెలుగు

ఆవుల మందపై పెద్దపులి దాడి చేయగా ఆవు మ ృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది, వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని నల్ల కాల్వ గ్రామానికి చెందిన పశువుల కాపరి రాత్రివేళ రైతుకు చెందిన పొలంలో ఆవులను ఆపు కొని కట్టి వేశాడు, అయితే మంగళవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా కట్టివేసిన ఆవుల మందపై పెద్ద పులి దాడి చేసింది, పెద్దపులి దాడిని గమనించిన అక్కడే ఉన్న పశువుల కాపరులు పెద్దగా కేకలు వేయడంతో పెద్దపులి అడవిలోకి పారిపోయింది, పెద్దపులి దాడి చేయడంతో ఒక ఆవు మ ృతి చెందింది, ఇదిలా ఉంటే తన తల్లి మ ృతి చెందిందని తెలియక ఆవు దూడ పాల కోసం ఆరాటపడుతూ పాలు తాగేందుకు ప్రయత్నించే తీరు చూపరులను కలచివేసింది,



## మమతా బెనర్జీ నివాసానికి సమీపంలో ఉద్రిక్తత.. పోలీసుల అదుపులో కేంద్రమంత్రి

ముర్షిదాబాద్ హింసాత్మక ఘటనల బాధితుల సహాయార్థం నిధులు సేకరించేందుకు ప్రయత్నించిన కేంద్ర మంత్రి, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందార్‌తో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలను రాష్ట్ర పోలీసులు కోల్‌కతాలో అదుపులోకి తీసుకున్నారు. దీంతో కోల్‌కతాలోని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నివాసానికి సమీపంలోని హాజ్రా మోర్ వద్ద ఉద్రిక్తత నెలకొంది.

# సి ఎస్ ఐ సంఘములో ఘనంగా ఈస్టర్ పండుగ ప్రార్ధనలు

పాములపాడు ఏప్రిల్ 22 పల్లె వెలుగు:- మండల కేంద్రమైన పాములపాడులోనీ, సి ఎస్ ఐ సంఘములో ఈస్టర్ పండుగ ప్రార్ధనలు చాలా గొప్పగా ఘనముగా జరిపారు. అదేవిదంగా అతి పవిత్రంగా, ఆచరించుకొనే దినాలు, క్రైస్తవులంతా, యేసుక్రీస్తు శ్రమలను గుర్తిస్తూ 40 దినములు అతి పవిత్ర ముగా, ఆచరించుకుంటున్న ఉపవాస, దినాలు,ఈ స్టర్ పండుగ అందరికీ క్రైస్తవులకు అందరికీ చాలా గొప్ప పండుగ. ఎందుకు అంటే యేసుక్రీస్తు వారు చనిపోయి తిరిగి లేచిన పండుగ నే ఈస్టర్ పండుగ. రెవరెండ్. వేల్పుల. ప్రసాద్ బాబు గారు మాట్లాడుతూ క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు. ఇది యావత్ ప్రపంచానికి గర్వంగా చెప్పుకోదక్క విశేషమైన గొప్ప పండగ. ఏసుప్రభువు వారు చనిపోయి తిరిగి లేచాడు అంటే. పునరుత్తాన క్రీస్తు చూపిన ప్రేమ దయ శాంతి మార్గం, సమస్త మానవాళి, అనుసరణీయం అని ప్రేమ క్షమాపణలు జీవితాన్ని.నూతన అన్ని ఇస్తాయి ఇది నిరూపించడానికి. సమాధి నుండి సజీవుడై తిరిగి వచ్చాడు. ప్రేమ అనురాగం, ప్రతి ఒక్కరికి ఒకరి పట్ల ఒకరికి పగలు ద్వేషాలు ఉండకూడదు. అందరూ సమానులే సమానత్వం తోని ఉండాలి అని. ప్రసాద్ బాబు దైవ సందేశం ఇచ్చారు.కానీ నాకు దేవుడు ఈరోజు అంటే మనకోసం మన పిల్లలకోసం యేసుక్రీస్తు వారు ప్రాణం పెట్టి చనిపోయి మనకోసం యేసుక్రీస్తు వారు చెప్పినట్లు 3 వ తిరిగి లేచాడు కాబట్టి మనము మనకోసం మన పాపాలు దేవుడు సన్నిధానంలో ఒప్పుకొని అందరూ పరలోకరాజ్యానికి వారసులవ్వాలని ప్రభునామంలో రెవరెండ్. ప్రసాద్ బాబు దైవ సందేశం ఇచ్చారు. అనంతరం విశ్వాసులకు, అందరికి స్వీట్స్ ,పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి కే.బాలరాజు, రఘు, తరుణ్, తిలక్, మాలమహానాడు జాతీయ నాయకులు కే.అంకన్న. నల్ల మల్ల.అబ్రహం, మీ సాక్షి తెలుగు దినపత్రిక రిపోర్టర్, శ్రీకాంత్, సోషల్ వెలార్ నాగరాజు, కలబండి.విజయ భాస్కర్, పాల్గొన్నారు.





# టిడిపి కార్యకర్త కుటుంబానికి ప్రమాద బీమా

## 5 లక్షల రూపాయలు

## ఎమ్మెల్యే చేతుల మీద చెక్కు పంపిణీ



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 22 తెలుగుదేశం పార్టీ సామాన్యులకు భరోసా అనేది మరోసారి నిరూపితమైంది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మ ృతిచెందిన ఎమ్మిగనూరు మండలం పరమాన్‌దొడ్డి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బి. వీరేశ్ కుటుంబానికి సభ్యత్వ బీమా నిధులు మంజూరయ్యాయి. బీమా కంపెనీ జారీ చేసిన ధ్రువపత్రాన్ని ఇవాళ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మ ృతుడి భార్య పద్మ కి అందజేశారు. పరమాన్‌దొడ్డిలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా ఉండే బి. వీరేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మ ృతిచెందారు. సకాలంలో పార్టీ నేతలు అధిషా'నానికి వివరాలు సమర్పించడంతో వారి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా మంజూరైంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఓ తండ్రి ఆవేదన...

## తన మాటల్లోనే వినండి..!



రాజుపాలెం మండలం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 22

నాకు77 ఏండ్లు. నా భార్య చనిపోయి 10 సంవత్సరాలు అవుతోంది. నాకు 3గురు కొడుకులు.. ఒక్కొక్క నెల ఒక్కో కొడుకు ఇంట్లో నా జీవనం

ఆప్యాయంగా పలకరించే మనిషి కోసం ఆరాటపడే వారిలో నేనూ ఒకడిని...ఇంక 4 రోజుల్లో చిన్న కొడుకు ఇంటికి వెళ్ళాలి.. ముడతలుపడ్డ తన వేళ్ళతో రోజులు లెక్కపెట్టుకుంటున్నాడు ఆ పెద్దాయన.

చిన్నకోడలి దగ్గరికి పోవడానికి ఇంక కొన్ని గంటలే సమయం ఉంది. పోయిన పండుగకి 2వ కొడుకు పంచలు తీసిచ్చాడు

అవి బాగా పాతబడిపోయాయి

పెద్దకొడుకు కొనిచ్చిన అద్దాలు పగిలిపోయి 3 వారాలు అయింది.కొడుక్కి చెపితే విసుక్కుంటాడని అద్దాలు పెట్టుకోవడం మానేశాను.

కోడలితో చెప్తే గొడవ అవుతుందని చెప్పలేదు.

ఎవ్వరినీ ఇబ్బంది పెట్టలేని మనస్తత్వం నాది

చిన్నకోడలికి చెప్పి అద్దాలు మార్చుకోవాలి. ఇంకా 4 రోజులుంది.అందరూ ఆఫీస్ కు వెళ్ళాక ఆ పంచలు ఉతుక్కోవాలి

నల్లగా ఉంటే చిన్నకొడలు కొప్పడుతుంది.

4 రోజులు గడిచిపోయాయి...హాస్టల్ నుండి ఇంటికి పోయే పిల్లవాడిలా ఆనందం నాకు..కొడుకు బస్ ఎక్కించి వెళ్ళిపోయాడు

బస్ దిగగానే నా "చిన్నకొడలు" నాకోసం స్కూటీ తెచ్చిందినన్ను చూడగానే ' అద్దాలు ఏమయ్యాయి మామయ్యా?' అని అడిగింది

బ్యాగ్ లో ఉన్నాయి పదమ్మా! అన్నాను.తీసి పెట్టుకోమని ఆర్డర్ వేసింది

పగిలిపోయాయని చెప్పాను.కోపంగా నా వంక చూసింది. తలవంచుకున్నాను.

సరే!జాగ్రత్తగా నా వెనుక కూర్చోండి' అంటూ స్కూటీ స్టార్ట్ చేసింది...నాకు ఇష్టమైన బాదంపాలు త్రాగించి,అద్దాల షాపు దగ్గరికి వెళ్లి అద్దాలు ఆర్డరు చేసి ఇంటికి బయలుదేరింది కోడలు.

దారి మధ్యలో ఇలా అంది.'అందుకే మామయ్యా!మిమ్మలి ఎక్కడికీ పంపడం నాకు ఇష్టముండదు

ఆ అద్దాలు కూడా తీసి ఇవ్వలేనంత బిజినా నీ కొడుకు..ఆ పంచ ఎలా ఉందో చూడరా వాళ్ళు. మిమ్మల్నే అనాలి' పోనిలేమ్మా!ఎవ్వరినీ ఏమి అనకు.'అన్నాను

స్కూటీలో వెళ్తుండగా ' మామయ్యా!జాగ్రత్తగా కూర్చోండి. కావాలంటే నా భుజంపై తల వాల్చుకోండి.' అంది కోడలు. ఆమె భుజంపై తల వాల్చుకున్నాను.

కుతురిలా చూసుకునే కోడలు భుజంపై తల వాల్చగానే కళ్ళల్లో కన్నీరు....!!

ఇంటికి చేరగానే నా బ్యాగ్ తీసి బట్టలన్నీ తీసింది...ఇలా అడిగింది...

నిజం చెప్పండి ! మీ బట్టలు మీరే ఉతుక్కుంటున్నారు కదా!' 'లేదమ్మా! వాషింగ్ మెషిన్ లో వేస్తారు..'అన్నాను.

అబద్ధం చెప్పేసి తలవంచుకున్నాను నన్ను ఒక టీచరులా సీరియస్ గా చూసింది..తలవంచుకున్న నన్ను చూసి పక్కున నవ్వేసింది...'నా బాధ మీకు అర్థం అవుతోందా.. మిమ్మల్ని చూసుకోలేనంత బిజీగా ఉన్నవారి ఇంటికి మీరు ఎందుకు వెళ్లడం.ఇక్కడ నేను మీ చిన్నకొడుకు సరిగ్గా చూసుకోవడం లేదా చెప్పండి మామయ్యా!'

కోడలి రెండు చేతుల్లో నా ముఖాన్ని ఉంచి వెక్కి వెక్కి ఏడ్చాను...'నన్ను పసిబిడ్డలా చూసుకునే నీ దగ్గరికి ఎప్పుడు వస్తానా అని వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తానమ్మా!మరు జన్మ ఉంటే నీకు బిడ్డనై పుట్టాలని ఉంది తల్లీ!' ప్రేమగా నువ్వు చూసుకునే ఈ నెల రోజుల అనుభూతి మిగితా అన్ని నెలలకు సరిపోతుంది

నీ రుణం ఎలా తీర్చుకోను తల్లీ!ఇలా అన్న నన్ను ప్రేమతో ఓదార్చింది నా కోడలు... కాదు కాదు నా కూతురు.......!!! పెద్దవారు పసిపిల్లలతో సమానం.. వారికి ఆకలి వేసి అడిగేదాకా చూడకండిపిల్లలకు ఆకలివేస్తుందని తెలుసుకుని అన్నం పెడతాం కదా !వీరుకూడా అంతే! ఈ ప్రపంచంలో.....!!!!తల్లిదండ్రులు తర్వాతే ఎవరైనా

పల్లె వెలుగు రిపోర్టర్ : గోపిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి

# పశు పోషణతో రైతులకు ఆర్థిక బలం..!



## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 22 : పల్లె వెలుగు గ్రామీణ స్థాయిలో పశు పోషణ ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జేడీ డా.శారదమ్మ అధ్యక్షతన పశుసంవర్ధక శాఖ జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరై ఆ శాఖలో విభాగాల వారిగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రపంచం అంతా పాడి, పశు సంపద పైనే ఆధారపడి జీవిస్తోందని.. పశుపక్షాదులు, పెంపుడు జంతువుల సంరక్షణతోనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. పశుసంవర్ధక %ద% పాడిపరిశ్రమ శాఖలను మరింత పటిష్టం చేసే దిశగా భారత ప్రభుత్వం నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పాడి, పశు సంవర్ధక శాఖల ఆవశ్యకతను ద ృష్టిలో ఉంచుకుని ఎన్.ఎల్.ఎం. పథకంను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులు ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా ఆర్థిక ప్రగతిలో వ్యవసాయ, ఉద్యాన పంటలతో పాటు పశు సంవర్ధక శాఖ కీలకమైన. పాత్ర పోషిస్తోందన్నారు. జిల్లాలో పశుపోషణ, జంతు సంరక్షణ చాలా చక్కగా జరుగుతోందని, ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న పశుసంవర్ధక శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేసారు. జిల్లాలో కోడి గుడ్ల ఉత్పత్తి చాలా తక్కువ ఉందని, అలాగే మాంసం ఉత్పత్తులను కూడా జిల్లాలో అధికంగా పెంచాలన్నారు. మాంసం ఉత్పత్తికి జిల్లాలో అన్ని రకాల వనరు లు పుష్కలంగా ఉన్నాయని ఆ దిశగా రైతులను, ఉత్పత్తి దారు లను ప్రోత్సహించాలన్నారు. లైవ్ స్టాక్ మిషన్ ద్వారా.. జిల్లాలో మేలు రకమైన అనిమల్స్ జాతులు ఉత్పత్తి చేయాలన్నారు. జిల్లాలో పలు ఉత్పత్తికి అన్ని రకాల వనరులు పుష్కలంగా ఉన్నాయని పాల ఉత్పత్తిలో జిల్లా ముందంజలో ఉందని.. పాడిరైతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో ఔత్సాహిక పాడి, పాల ఉత్పత్తి దారులను ప్రోత్సహించి, యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించాలన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా... ప్రభుత్వం అందించే రాయితీలతో యువతకు పారిశ్రామిక పశుసంవర్ధక రంగంలో ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు. జిల్లాలో పౌల్ట్రీ, షీప్, గోట్ పెంపకాలను అభివ ృద్ధి చేయాలన్నారు. అవసరం ఉన్నచోట గోకులాలను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు కేవలం ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను ప్రజలకు అందించడమే కాకుండా... ప్రొఫైషనల్ గా ఆలోచించి.. తాము పనిచేసే మండలాల్లో అన్ని రకాలుగా ఆయా రంగాల అభివ ృద్ధికి కావాల్సిన సదుపాయాలను మెరుగుపరచాలన్నారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్.ఎల్.ఎం.) పథకం యొక్క అవశ్యకతపై పాడి రైతులు, గొర్రెలు, మేకల పెంపకం దార్లు, పెంపుడు జంతువులను పెంచేవారికి పూర్తిస్థాయి అవగాహన పెంచాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా.. గ్రామీణ స్థాయిలో పశు పోషణ ద్వారా ఆర్థిక పురోగతి కొరకు జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా గొర్రెలు మరియు మేకల పెంపకం, కోళ్ళ పెంపకం, పందుల పెంపకం మరియు పశుగ్రాస, దాణా తయారీ లో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించడం వంటి ప్రక్రియలను చేపట్టడం జరుగుతుందన్నారు. తద్వారా అసంఘటితంగా ఉన్న పశు సంవర్ధక రంగాన్ని వ్యవస్థీక ృత రంగంలోకి తీసుకువచ్చి పాలు, గ్రుడ్లు, మాంసం ఉత్పత్తిని పెంచడం జరుగుతోందన్నారు. ఆయా ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సౌకర్యాలు గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం ద్వారా గ్రామీణాభివ ృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా మినీ గోకులాలు, పౌల్ట్రీ, పాల ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసం అవసరం అయిన అనుకూలతలను నివేదించాలన్నారు. త్వరలో జిల్లా లెవెల్ కాంక్లేవ్ కూడా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించ చాలన్నారు. ఈ పథకం ద్వారా ఉపాధి కల్పన, వ్యవస్థాపకత అభివ ృద్ధి, ప్రతి జంతు ఉత్పాదకతను పెంచడం మరియు గొడుగు పథకం అభివ ృద్ధి కార్యక్రమం కింద మాంసం, మేక పాలు, గుడ్లు మరియు ఉన్ని ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అదనపు ఉత్పత్తి, దేశీయ డిమాండ్లను తీర్చిన తర్వాత ఎగుమతి ఆదాయానికి కూడా సహాయ పడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ, డ్వామా పీడీలు ఆనంద్ నాయక్, ఆదిశేషారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి, పశుసంవర్ధక శాఖ డిడిలు, ఏడీలు, పశు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా సిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దస్తగిరి బాబు



నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ... నూతనంగా సిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దస్తగిరి బాబు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చని అందించి క ృతజ్ఞతలు తెలియజేశారు.. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ దస్తగిరి బాబుకు అభినందనలు తెలియజేసి ప్రజలందరితో అనుకూలంగా ఫ్రెండ్లీ పోలీస్ లాగా ఉండాలని అసాంఘిక కార్యకలాపాలకు పాటు పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు...

# తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన నంద్యాల రత్నం



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 22. పల్లె వెలుగు ):తెలంగాణ రాష్ట్ర ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితాల్లో 1000 కి 993 మార్కులతో తమ కుమార్తె పోలేపల్లి లక్ష్మి సహస్ర రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించినట్టు వారి తండ్రి పోలేపల్లి సుధీర్ ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తమ కుమార్తె గతంలో బాలాజీ కాంప్లెక్స్ కేశవ రెడ్డి స్కూల్ లో పదవ తరగతి నంద్యాల టాపర్ గా నిలిచినట్టు గుర్తు చేశారు. లక్ష్మీ సహస్ర మాట్లాడుతూ తనకు సహకరించిన అధ్యాపక బ ృందానికి , ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలుపుతూ ఐ.ఐ.టి లో ప్రవేశానికి కసరత్తు చేస్తున్నానని తెలిపారు

# సంగమేశ్వరంలో చలవ పందిళ్లకు ఏర్పాట్లు సిద్ధం



కొత్తపల్లి పల్లె వెలుగు : మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సంగమేశ్వర ఆలయానికి వచ్చే భక్తులకు ఎండ వేడిమి నుండి ఉపశమనం కోసం లలిత సంగమేశ్వర ఆలయంలో చలువ పందిళ్లను ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ పురోహితులు రఘురామ శర్మ తెలిపారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత రోజురోజుకు అధికంగా పెరుగుతుంది స్కూల్లో కాలేజీలకు వేసవిసెలవులు మొదలు కావడంతో ఆలయాన్ని దర్శించుకునేందుకు ఏపీ తెలంగాణ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు ఆలయం గుడి చుట్టూ కాంపౌండ్ వాల్ లో పందిళ్లు వేయడానికి , చలివేంద్రంలో చల్లని నీటిని భక్తులకు అందించడానికి 10 రోజుల సమయం పడుతుందనీ దాదాపుగా చాలా తడకలు పడతాయని ఎండాకాలంలో వచ్చే ఎండలు మే జూన్ ఎండలకు మరియు మధ్యాహ్న సమయంలో క్యుములోనింబస్ మేఘాలు గాలికి వర్షాలకు తట్టుకునేటట్టు గట్టి బందోబస్తుతో ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు ఈ పందిళ్లు జూలై రెండవ వారం వరకు కొనసాగుతాయి జులై మూడవ వారం నుండి ఆలయంలోకి వరద జలాలు ప్రారంభమవుతాయన్నారు

# ఎస్సీ వర్గీకరణలో రోస్టర్ విధానాన్ని సవరించి మాదిగలకు 7 శాతం రిజర్వేషన్ కల్పించాలి






## దండు వీరయ్య మాదిగ

కర్నూలు పల్లె వెలుగు.....ఈరోజు కర్నూలు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో %ూజ% వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని సుప్రీంకోర్టు సంచలనాత్మక తీర్పు1/8/2024 న 7 గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం స్వాగతిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , విశ్రాంతి %×ూూ% అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేత ృత్వంలో ఏకసభ్య కమిషన్ ను 27/11/2024 నియమించినది. వంద రోజులపాటు %ూజ% కులాల గణాంకాల సేకరణ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల అభిప్రాయాలు తీసుకుని 2011 జనాభా లెక్కల ప్రకారం షెడ్యూల్ కులాలను మూడు గ్రూపులుగా %ూదీజ% చేసినారు. %ూ% గ్రూపులోని రెల్లి ఉప కులాలకు 1% %దీ% గ్రూప్ లోని మాదిగ ఉపకులాలకు 6.5% %జ% గ్రూపులోని మాల ఉపకులాలకు 7.5% రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వానికి 11/3/2025న కమిషన్ నివేదిక రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనందుకి అందజేశారు. ఈ మేరకు గతంలో జరిగిన శాసనసభ సమావేశంలో ప్రభుత్వ ఆమోదం తెలిపినట్లు నివేదికను గవర్నర్ కి సమర్పిస్తున్నట్లు తెలిపింది. అయితే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల %ూదీజ% వర్గీకరణ అమలులో రోస్టర్ విధానాన్ని సవరించి %ూ% గ్రూపులో ఉన్న రెల్లి ఉపకులాలకు 1% %దీ% గ్రూప్ లో ఉన్న మాదిగ ఉపకులాలకు 7% %జ% గ్రూపులో ఉన్న మాల ఉపకులాలకు 7% రిజర్వేషన్లు కల్పించాలి. డీఎస్సీఉద్యోగ నియామకాలు మరియు 2025-26 విద్యా సంవత్సరం అడ్మిషన్లలో వర్గీకరణ అమలు చేస్తూ ఆర్డినెన్స్ కు అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించి, తమిళనాడు తరహాలో పార్లమెంటు లో శాశ్వత పరిష్కారం చేయాలని అన్నారు. తదనంతరం కర్నూల్ లో డిఆర్ఓ మేడం కి వినతి పత్రం సమర్పించారు . ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు బైరాపురం రాజు మాదిగ, సూరిబాబు మాదిగ, విహార్ మాదిగ, రెడ్డి పోగు రాజశేఖర్,రెడ్డి పోగు రామదాసు, పర్ల లక్ష్మన్న,నాగరాజు, మీసాలదాసు, మహిళ నాయకురాలు సుజాతమ్మ,సుంకులమ్మ,రాధమ్మ, తదితర కర్నూలు జిల్లా ఏపీ ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొనడం జరిగినది..


# కొలనుభారతి క్షేత్ర అభివ ృద్ధికి సహకరించండీ

## కాకనూరు శారధపీఠం పీఠాధిపతి శివయోగేంద్ర



కొత్తపల్లి పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఏకైక స్వయంభు సరస్వతి క్షేత్రమైన కొలనుభారతి దేవి అభివ ృద్ధికి తమ వంతు క ృషి చేయాలని కాకనూరు శారధపీఠం పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతి జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాను కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆమెను మర్యాద పూర్వకంగా కలిశారు.. ఈ సందరరేగా కొలనుభారతి దేవి క్షేత్రం అభివ ృద్ధి మధ్యలోనే ఆగిపోవడం చాలా బాధాకరమని దీంతో భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయని ఆమెకు తెలిపామన్నారు. ప్రభుత్వం పరంగా ప్రత్యేకంగా ద ృష్టి సారిం చాలని ఆలయ అభివ ృద్ధిని ముందుకు తీసుకొని భక్తులకు మంచి వసతులు కల్పించేందుకు కృషి చేయాలని కోరామన్నారు. స్పందించిన కలెక్టర్ ఆలయాభివ ృద్ధికి దేవాదాయ శాఖ, ప్రభుత్వం దృష్టికి తీసుకోని పోయి సహాకారం అందిస్తామని హామీ ఇచ్చారన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు ప్రాంగణ ఉద్యోగాల ఎంపిక



చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు) ఏప్రిల్ 22 కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులకు కుప్పం డిగ్రీ కళాశాలలో ప్రాంగణ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ బెంగళూరు ఆల్ ది టేక్ సంస్థ వారు మంగళవారం నిర్వహించారు. బీకాం, బి బి ఏ, బీఎస్సీ తదితర డిగ్రీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూకు హాజరయ్యారు. ఇంటర్వ్యూలో 9 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కుప్పం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి సుధారాణి, ప్లేస్మెంట్ ఆఫీసర్ పార్తిబన్, సంస్థ ప్రతినిధి బాబు ఫక్రుద్దీన్ లు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్పర్సన్ శాంత నాగరాజ్, వైస్ చైర్ పర్సన్ సాగర్ రాజ్, అధ్యాపకులు అభినందించారు.

# టీఆర్ఎఫ్... కశ్మీర్ లో నరమేధానికి చిరునామా!

దాదాపు 25 మంది వరకు నేలకొరిగిన పహల్గామ్ ఉగ్రదాడికి తామే బాధ్యులమని పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (%ు=ఖీ%) ప్రకటించుకుంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత 2019 ఆగస్టులో ఈ సంస్థ వెలుగులోకి వచ్చింది. లష్కరే తోయిబా (%ూమ%)కు అనుబంధంగా పనిచేస్తున్న ఈ సంస్థ, కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు ఊతం ఇచ్చే ప్రయత్నంలో భాగంగా ఏర్పడిందని భావిస్తున్నారు. ఏర్పాటైన ఆరు నెలల్లోనే వివిధ ఉగ్రవాద సంస్థల సభ్యులను తన గొడుగు కిందకు చేర్చుకుంది. సోషల్ మీడియా ద్వారా విద్వేష ప్రచారం చేస్తూ, భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా హింసను ప్రేరేపిస్తోందన్న కారణాలతో భారత హోం మంత్రిత్వ శాఖ (%వీనూ%) 2023 జనవరిలో చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం (%ఖూూూ%) కింద %ు=ఖీ%ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. 2019 అక్టోబర్‌లో స్థాపించబడిన ఈ సంస్థకు షేక్ సజ్జాద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, బాసిత్ అహ్మద్ దార్ చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా వ్యవహరించారు. ప్రారంభంలో హిజ్బుల్ ముజాహిదీన్, లష్కరే తోయిబా కేడర్‌లతో ఏర్పడిన %ు=ఖీ%, అప్పటి నుంచి కాశ్మీరీ హిందువులు, ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు, వ్యాపారులు, స్థానిక రాజకీయ నాయకులు, పర్యాటకులు, పోలీసులతో సహా పలువురిని లక్ష్యంగా చేసుకుంటోంది. %ు=ఖీ% లష్కరే తోయిబాకు ముసుగు సంస్థగా పనిచేస్తోందని భారత ప్రభుత్వం స్పష్టంగా చెబుతోంది.

# రైతురుణమాఫీ నిధులను విడుదల చేయాలి

**పులివెందుల పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 22** మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ (సమన్వయకర్త ) కడప జిల్లా ,ఆంధ్ర ప్రదేశ్. (గతంలో నుండి వర్తమానంలోనికి) అది 2014 సంవత్సరం దేశ చరిత్రలో మరీ ముఖ్యంగా తెలుగు ప్రజలు రెండు ప్రాంతాలుగా చీలిపోయి( తెలంగాణ ప్రజలకు 2004వ సంవత్సరంలో చేసిన వాగ్దానం ప్రకారం తెలంగాణ ఏర్పాటును చేసిన తర్వాత) సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సంవత్సరం తెలంగాణ ప్రాంతంలోని కాంగ్రెస్ వాదులు నూతన ఉత్సాహంతో గెలుపు మాది అనే ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తుంటే ఆంధ్రప్రదేశ్లోని పదవులు అనుభవించిన కాంగ్రెస్ నాయకులు ప్రాంతీయ పార్టీలలో అధికారం కోసం చేరగా జాతీయ భావాలు కలిగిన కాంగ్రెస్ వాదులు మాత్రం తీవ్రమైనటువంటి నిరాశ నిస్ప ృహలు అలుముకొని ప్రజలలో తీవ్రమైనటువంటి వ్యతిరేకత వ్యక్తం అవుతున్నప్పటికీ పార్టీ మీద అభిమానంతో పోరాటానికి సిద్ధమయ్యాం. కడప జిల్లాలో ఓటమి తప్పదు అని తెలిసినప్పటికిని కాంగ్రెస్ పార్టీ మీద ఉన్నటువంటి అభిమానంతో పోరాటానికి సిద్ధమయ్యాం. మా పరిస్థితి ఇలా ఉంటే మా కాంగ్రెస్ పార్టీ నుంచి వేరుపడి వైసిపిని స్థాపించినటువంటి జగన్మోహన్ రెడ్డి గారు కాంగ్రెస్ నాయకులు అందరిని తన వైపు తిప్పుకొని ఎక్కడలేని హుషారుతో గెలుపు తనదేనని ధీమాతో కథనరంగంలోకి కాలు పెట్టాడు అదే సమయంలో తెలుగుదేశం పార్టీ అన్ని రకాల స్థానిక, ఉపఎన్నికలలోనూ ఘోరమైనటువంటి ఓటములను చెంది దింపుడు కళ్ళం ఆశలతో చావో రేవో అనే రీతిన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమైనది అటువంటి సమయములో ఆంధ్రప్రదేశ్ ప్రజలలో ఎక్కువ భాగం వైసీపీ నాయకుడు అయినటువంటి జగన్మోహన్ రెడ్డి గారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని భావిస్తున్నారు ఈ సమయంలో చంద్రబాబు నాయుడు గారు వదిలినటువంటి బ్రహ్మాస్త్రం " రైతు రుణమాఫీ పథకం". ( ఇదే పథకాన్ని అంతకు ఐదు సంవత్సరముల ముందు కాంగ్రెస్ ప్రభుత్వము దేశవ్యాప్తంగా అమలు చేసి రైతన్నలకు ఎంతో ఉపశమనం కలిగించినది )ఈ పథకమును ప్రకటించే సమయంలో ఏ ఒక్క రైతు కూడా బ్యాంకీలలో ఉన్నటువంటి పంట రుణాలను కానీ బంగారు రుణాలను కానీ మరే ఇతర రకమైనటువంటి రుణాలను కానీ అనగా వ్యవసాయానికి సంబంధించినటువంటి అన్ని రుణాలను మాఫీ చేస్తాను అని బహిరంగ సభలలో పదే పదే చెప్పారు( రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ గతంలో దేశవ్యాప్తంగా ఏ విధంగా రుణమాఫీ అమలుపరిచినదో అలాగే తెలుగుదేశం కూడా చేస్తుందని భావించారు ). అలా చెప్పే సమయానికి 43 లక్షల మంది రైతులకు 83 వేల కోట్ల రూపాయల వ్యవసాయరుణము బ్యాంకీలలో కలిగి ఉన్నారు. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ద ృష్ట్యా ఈ పథకాన్ని నేను అమలు చేయలేను అని పేర్కొన్నారు. ఈ ఒకే ఒక్క పథకము జగన్మోహన్ రెడ్డి గారి ఆశల మీద నీళ్లు చల్లినది, అంతవరకు అంతంత మాత్రముగా విజయవకాశాలు కలిగినటువంటి తెలుగుదేశం ప్రభుత్వము బోటాబోటి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమైనది. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా, శ్రీ పత్తిపాటి పుల్లారావు గారు వ్యవసాయ శాఖ మంత్రి గాను ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు అదే సమయంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా శ్రీ కుటుంబరావు గారిని నియమించారు. నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా, పత్తిపాటి పుల్లారావు గారు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పటికిని రుణమాఫీ పథకం మీద ఎక్కువసార్లు బహిరంగంగా వ్యాఖ్యానించినటువంటి వ్యక్తి శ్రీ కుటుంబరావు గారు ఈయన ఎప్పుడూ ప్రజల కోసం ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడినటువంటి వ్యక్తి కాదు ఎటువంటి సమస్యల మీద పోరాటాలు జరిపినటువంటి వ్యక్తి అంతకన్నా కాదు ఇతను ఒక వ్యాపారవేత్త ప్రజల యొక్క ముఖ్యముగా రైతుల యొక్క కష్టనష్టాల గురించి అవగాహన లేనటువంటి ఒక వ్యాపార ద ృక్పథం కలిగినటువంటి వ్యక్తి ఈయన రైతాంగం గురించి ఏ మాత్రమే గానీ ఆలోచించకుండా రైతులకు బ్యాంకీలు పెద్ద మొత్తంలో రుణాలు మంజూరు చేసినప్పటికీని వాటన్నింటినీ తోసిరాజని బ్యాంకు పరిభాషలో వాడుకునే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అనే పద్ధతిని వ్యవసాయ రుణమాఫీ పథకానికి అనువదించారు, ఈ రకముగా 83,000 కోట్ల రూపాయలను రుణమాఫీ చేయవలసి ఉండగా దానిని కేవలం 24,500 కోట్ల రూపాయలకు కుదించి వేయడం జరిగినది. అయినప్పటికీని కొత్తగా ఏర్పడినటువంటి రాష్ట్రము, లోటు బడ్జెట్ లో ఉన్నటువంటి రాష్ట్రం కావున సామాన్య ప్రజలు కూడా దీనిమీద పెద్ద వ్యతిరేకతను చూపలేదు ఇదే అదనుగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మేము రుణమాఫీ పథకాన్ని సంపూర?ంగా అమలు చేస్తామని ఎక్కడా చెప్పలేదని చెప్పి నిస్సిగ్గుగా బొంకారు. ఆంధ్రప్రదేశ్లోని రైతులందరూ ఇస్తామన్నటువంటి రుణమాఫీ అతి తొందరలో వస్తుందని ఆశతో ఉండగా చట్టబద్ధతలేని రైతు సాధికార సంస్థ స్థాపించి ఆ సంస్థ ద్వారా 2014-15 ఆర్థిక సంవత్సరానికి తొలివిడతలో 50వేల రూపాయల కన్నా తక్కువ ఉన్న రుణాలను ఏక మొత్తంలో చేస్తామని చెప్పి మొదటి విడతలో 7565 కోట్ల రూపాయలను పండ్ల తోటల రైతన్నల కోసం 384 కోట్ల రూపాయలను ( ఇది ఎకరాకు పదివేలు చొప్పున, ఎలక్షన్ వాగ్దానంలో లేనప్పటికిని ) విడుదల చేశారు. మిగిలిన మొత్తాన్ని నాలుగు వాయిదాలలో చెల్లిస్తామని జరగబోవు కాలానికి 10 శాతం వడ్డీ కలిపి చెల్లిస్తామని చెప్పి రైతు రుణ ఉపశమన అర్హత పత్రములను రైతులకు అందజేయడం జరిగినది. ఇక్కడే ప్రభుత్వం యొక్క కుటిల నీతి బయటపడుతున్నది ఇప్పుడు మంజూరు చేస్తున్నటువంటి రుణ ఉపశమన హక్కు పత్రములుగా కాకుండా కేవలం అర్హత పత్రములగా ఎటువంటి చట్టబద్ధత ఏర్పాటు చేయకుండా కంటి తుడుపు చర్యగా మంజూరు చేశారు. 2016 వ సంవత్సరము నందు రెండవ విడత రుణమాఫీ కింద 10 శాతం వడ్డీ మరియు అసలు కింద 3303 కోట్ల రూపాయలను విడుదల చేయడమైనది. మూడవ విడత 2017 వ సంవత్సరం నందు 3630 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగినది. నాలుగో విడత 2018లో, ఐదవ విడత 2019లో విడుదల చేయవలసి ఉన్నప్పటికీని సకాలంలో విడుదల చేయకుండా కంటి తుడుపు చర్యగా 7960 కోట్ల రూపాయల నిధులను విడుదల చేస్తున్నట్లు సార్వత్రిక ఎన్నికలకు కొద్ది రోజులు ముందు ఖజానాలో ఎటువంటి నిధులు లేకపోయినప్పటికీని 10.03.2019 వ నాడు జీవో ఎంఎస్ నెంబర్ 38 జారీ చేశారు ఈ సమయంలో ఎలక్షన్ నియమావళి రావడం నిధులు విడుదల కాకుండా పోవడం జరిగినది. సంపూర?మైనటువంటి అసంత ృప్తి కలిగినటువంటి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వైకాపాకు పట్టంకట్టగా శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు ఆ సమయంలో ఆయన ఎలక్షన్లకు ముందు విడుదల చేసినటువంటి జీవో నెంబర్ 38 ని రద్దు చేస్తూ 25.09.2019 వ నాడు జీవో ఎమ్మెస్ నెంబర్ 99ను జారీ చేసి ,రుణమాఫీ నేను చెయ్యను గాక చెయ్యను నేను చెప్పలేదు నాకు సంబంధం లేదు నేను చెప్పినటువంటి వాగ్దానం రైతు భరోసా కాబట్టి నేను



రైతు భరోసాను మాత్రమే ఇస్తాను అని స్పష్టంగా పేర్కొన్నారు ఆ సమయంలో తెలుగుదేశం వారు రుణమాఫీ పథకము క్రింద రైతులందరికీ రుణమాఫీ పత్రాలను మంజూరి చేశాము అని చెప్పి పేర్కొన్నారు దీనిమీద న్యాయస్థానానికి పోతామని కూడా చెప్పారు కానీ వారు ఇచ్చినటువంటి రుణ ఉపశమన అర్హత పత్రానికి ఎటువంటి చట్టబద్ధత లేకుండా ఇచ్చారు కాబట్టి వారు ఏమి చేయలేక మిన్న కుండిపోయారు అలాగే మరలా ఎప్పుడైనా తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేస్తే అప్పుడు తప్పకుండా మిగిలి ఉన్నటువంటి రుణమాఫీ మొత్తాన్ని విడుదల చేస్తామని పదే పదే పేర్కొన్నారు. 2024వ సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వము మరలా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీని వారు ఏ వాగ్దానం అయితే ముందు చేసి ఉన్నారో రుణమాఫీ పథకం పైన ఆ వాగ్దానాన్ని ఏమాత్రమే గాని పరిగణలోకి తీసుకోవటం లేదు, మరియు 2014-19 మధ్యలో కీలకముగా వ్యవహరించినటువంటి కుటుంబరావు గారు ప్రస్తుత ప్రభుత్వంలో ఎక్కడా కనిపించటం లేదు దీనికి కారణం ఆయన కనిపిస్తే రుణమాఫీ పథకము ప్రజలకు గుర్తొస్తుందని భావించినట్లున్నారు.ఇది చంద్రబాబు నాయుడు గారి యొక్క వ్యక్తిగత నిబద్ధతను, నైతిక విలువలను ప్రశ్నించే విధంగా ఉంది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు దోచి పెట్టే దానికి 2014-19 కాలంలో ప్రజలకు ఏ రకమైన ఉపయోగము లేనటువంటి నీరు చెట్టు కింద చేపట్టినటువంటి కార్యక్రమాలకు 2024-2025 కాలంలో నిధులు మంజూరు చేశారు కానీ, రైతులకు వాగ్దానం చేసినటువంటి రుణమాఫీ పథకాన్ని అట్టకెక్కించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రుణమాఫీ నిధులను 7960 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేసి ప్రజలకు ప్రభుత్వం మీద నమ్మకం కలిగేలా చూసుకోవలసినటువంటి నైతికమైనటువంటి బాధ్యత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మీద కలదు అని కాంగ్రెస్ పార్టీ చంద్రబాబు నాయుడు గారిని, కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

**మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి**
**పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ (సమన్వయకర్త )**
**కడప జిల్లా ఆంధ్ర ప్రదేశ్**

# 1.20 కోట్ల ఉపాధి కూలీలకు ప్రమాదబీమా.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయం

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 22** ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా ప్రభుత్వమే ప్రీమియం చెల్లింపు. కూలీల వివరాలతో ఫీల్డ్ అసిస్టెంట్లు బ్యాంకులో నమోదు చేయించాలి. రాష్ట్రం లోని ఉపాధి కూలీలందరికీ ప్రమాదబీమా చేయించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివ ృద్ధిశాఖ నిర?యించింది. ఇటీవల మొగల్తూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధి కూలీలు చనిపోయినప్పుడు వారికి బీమా లేకపోవడంతో ఆ కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సాయం అందని పరిస్థితి ఏర్పడింది. అలాంటి కుటుంబాలకు ఆసరాగా నిలిచేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో పనిచేసే 1.20 కోట్ల మంది ఉపాధి కూలీలను ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, రాష్ట్రీయ స్వస్థ బీమా యోజన కిందకు తీసుకురావాలని నిర?యించారు. ఆ మేరకు పంచా యతీరాజ్, గ్రామీణాభివ ృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ క ృష?తేజకు ఆదేశాలి చ్చారు. మే 1వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా కూలీల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని బ్యాంకుల్లో నమోదు చేయించేలా ఫీల్డ్ అసిస్టెంట్లను సన్నద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో కమిషనర్ సోమవారం అన్ని జిల్లాల డ్వామా పీడీలతో మాట్లాడారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద ప్రీమియం ఒక వ్యక్తికి రూ.20 చెల్లిస్తే చాలు ఆ వ్యక్తి ప్రమాదంలో చనిపోయిన ప్పుడు రూ.2 లక్షల బీమా లభిస్తుంది. అదే విధంగా రాష్ట్రీయ స్వస్థ బీమా యోజన కింద రూ.450 ప్రీమియం చెల్లిస్తే పలు రకాల ప్రమాదాలకు బీమా లభిస్తుంది. ఈ రెండు పథకాల కింద రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి కూలీలను నమోదు చేయాలని కమిషనర్ ఆదేశించారు. మే 1వ తేదీకల్లా రాష్ట్ర వ్యాప్తంగా కూలీల నుంచి సంతకాలు తీసుకుని ఫీల్డ్ అసిస్టెంట్లు బ్యాంకుల వద్ద నమోదు చేసేలా




చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివ ృద్ధిశాఖ అధికారులు కసరత్తు చేసి జూన్ లోపు నమోదు ప్రక్రియ పూర్తి చేసి ప్రతి ఉపాధి కుటుంబానికి భరోసా కల్పించాలని నిర?యించారు.

# ప్రభుత్వ పాఠశాలలకు మిడ్వెస్ట్ క్వారీ లిమిటెడ్ సంస్థ ఉదారత.






## విద్యార్థినిలకు ఉచిత సైకిళ్లు, పాఠశాలకు కంప్యూటర్ ల పంపిణి.





**కేసముద్రం, ఏప్రిల్ 22 పల్లె వెలుగు:** అర్పణపల్లి గ్రామ శివారు లోని మిడ్వెస్ట్ లిమిటెడ్ సంస్థ ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్, కల్వల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలకు ఉచితంగా సైకిళ్లు, పాఠశాలలకు రెండు కంప్యూటర్ లను మంగళవారం అర్పణపల్లి మిడ్వెస్ట్ మైన్స్ మేనేజర్ మూల వినయేందర్ రెడ్డి, మిడ్వెస్ట్ సంస్థ అకౌంట్స్ మేనేజర్ గౌండ్ల మల్లయ్య, హెచ్ఆర్ మేనేజర్ గడ్డల రామక ృష? లు అందజేశారు. కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలలో రూ.4 లక్షల 3 వేల 200 విలువ చేసే 72 సైకిళ్లు, రూ. 86 వేల విలువ గల 2 కంప్యూటర్ లను, కల్వల ఉన్నత పాఠశాలలో సుమారు రెండు లక్షల విలువ గల 38 సైకిళ్లు, రూ.86 వేల విలువ గల రెండు కంప్యూటర్ లను బహుకరించారు. ఈ సందర్భంగా అర్పణపల్లి మైన్స్ మేనేజర్ మూల వినయేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి నిరుపేద పిల్లలు ప్రతి రోజు దూర ప్రాంతం నుండి విద్యనభ్యసించుటకు వస్తున్నారు. వారికి సరైన రవాణా సౌకర్యం లేని కారణంగా పాఠశాలకు గైర్హాజరు అవడం, ఆలస్యంగా రావడం లాంటివి జరుగకుండా, పాఠశాలకు ఇష్టపడి వచ్చే విధంగా ప్రోత్సాహం ఇవ్వాలని సంస్థ యొక్క ఉద్దేశ్యం అన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశం సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్య అభ్యసించి అభ్యున్నతి సాధించాలన్నారు.కేసముద్రం స్టేషన్, కల్వల ఉన్నత పాఠశాలల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్,



ఆర్.యాకాంబ్రం లు మాట్లాడుతూ పేద విద్యార్థులకు సేవ చేయడం ఒక సంస్థ యొక్క ఉన్నత ఆశయాలకు అద్దం పడుతుందన్నారు. సహకరించిన సంస్థ ప్రతినిధులను ఉపాధ్యాయులు సన్మానించారు. ఆయా కార్యక్రమాలలో మిడ్వెస్ట్ సంస్థ అకౌంట్స్ మేనేజర్ గౌండ్ల మల్లయ్య, హెచ్ఆర్ మేనేజర్ గడ్డల రామక ృష?, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# గడివేముల మూల పెద్దమ్మ మూడవ మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమం..

## అమ్మవారికి వచ్చిన ఆదాయం 115769 రూపాయలు



**పల్లె వెలుగు గడివేముల.** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలోవేలచిన శ్రీ మూల పెద్దమ్మ ఆలయంలో భక్తుల నమ్మకముతో కొలచిన వారికి కొంగుబారంగం వెలిసిన తల్లి శ్రీమూల పెద్దమ్మ అమూల్యమైన భక్తి నమ్మకంతో భక్తి శ్రద్రతో ఇతర జిల్లాలనుంచి ఇక్కడికి వచ్చి అమ్మవారికి దర్శించుకునే భాగ్యం కల్పించిన కల్పన దేవిగా భావించే అమ్మవారు శ్రీ మూల పెద్దమ్మ అమ్మవారి కి సమర్పించిన భక్తుల కానుకలు మంగళవారం ఈరోజు 22/ 4/25 సంవత్సరము..76084. రూపాయలను సమర్పించారు గతంలో ఎప్పుడు అమ్మవారి ఉగాది పండుగ పర్వదినం తర్వాత ప్రతి మంగళవారం ఉండి లెక్కకు కార్యక్రమం భక్తాదులను ఆశ్చర్యపరుస్తూ అమ్మవారికి కానుకలు రెట్టింపు కావడం చాలా మంచిది అని ఆలయ కార్యనిర్వణ అధికారి హరిచంద్ర సమక్షంలో హుండీ కార్యక్రమం చేపట్టారు,ఆలయ టికెట్లు ద్వారా వచ్చిన ఆదాయము.17885 రూపాయలు వచ్చినది, మరియు భక్తుల చందా సమర్పించిన రూపాయలు 21800 రూపాయలు వచ్చినయి అనగా మూడో మంగళవారం మొత్తానికి115769..రూపాయలు అమ్మవారి ఆలయానికి ఆదాయం వచ్చిందని ఆలయ సిబ్బంది కమిటీ పెద్దలు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది భక్తాదులు కమిటీ వారు తదితరులు తెలియజేశారు.

# భాకరాపేట లో నూతన విగ్రహాలు ఊరేగింపు





**సిద్ధవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 22** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ భవాని శంకర దేవస్థానం నందు నూతన విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం ఉదయం ప్రభాత సేవ, ప్రధాన కలశ షోడశోపచార పూజలు, యంత్రములకు , మరియు మూలవిరాట్ లకు పూజలు మంగళవారం సాయంత్రం భాకరాపేట గ్రామం పురవీధులలో మూలవిరాట్ గ్రామోత్సవం, కోలాటం వేసుకుంటూ గ్రామమంతా స్వాములవారిని ఊరేగింపుగా తిప్పుతూ హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు భజనలు చేస్తూ ఉన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


# మూడో మంగళవారం గడివేముల మూల పెద్దమ్మ అమ్మవారికి పోటెత్తిన భక్తజనం..



**పల్లె వెలుగు గడివేముల.** నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలో వెలసిన శ్రీ మూల పెద్దమ్మ అమ్మవారికి ఆలయానికి దర్శించినందుకు ఈరోజు మూడో మంగళవారం కావడంతో భక్తాదులు సమూహంగా పోటెత్తి వచ్చారు భక్తులకు ఎలాంటి అవాంచినా మరియు అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ వారు మరియు పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి స్వయంగా ఉదయం నుండి సాయంకాలం వరకు అక్కడే ఉండి భక్తాదుల పర్యవేక్షణను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు రామసుబ్బయ్య మరియు మండల టిడిపి నాయకులు నరేందర్ రెడ్డి కమిటీ పెద్దలు పర్యవేక్షణ సమక్షంలో భక్తులు దర్శించుకొని వారికి అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గడివేముల పోలీస్ సిబ్బంది ఆలయ కమిటీ మెంబర్స్ అందరూ తగిన సౌకర్యాలు కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు..

# మట్టి పెళ్లలు విరిగిపడి ఇద్దరు వ్యక్తులు మృతి





**గూడూరు పల్లె వెలుగు 22వ తారీకు** గూడూరు నగర పంచాయతీ నందు గూడూరు శివారులో మట్టి పేళ్లలు విరిగిపడి ఇద్దరూ భవన కార్మికులు మ ృతిచెందారు గూడూరు లో ఈ సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది గూడూరు మండలానికి చెందిన చికెన్ వల్లి ఇంటి నిర్మాణం కొరకు పునాదులు పని చేస్తూ ఉండగా పై భాగం లో ఉన్న మట్టి హమాంతంగా ఇద్దరు కూలీలపై పడగా అక్కడ ఉన్న తోటి కూలీలు ఇద్దరును బయటకు తీసి పెంచికలపాడు లోని విశ్వభారతి హాస్పిటల్ కి చికిత్స నిమిత్తము తరలించగా వారు అప్పటికే చనిపోయినట్టు గుర్తుచుండడంతో వారిని కోడుమూరు ప్రభుత్వ హాస్పటల్ కు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు సమాచారము తెలుసుకున్న గూడూరు ఎస్సై తిమ్మయ్య సంఘటన స్థలాన్ని చేరుకుని ఈ ఘటనకు గల కారణాలను ఆరా తీశారు గూడూరు ఎస్సై తిమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం గూడూరు పట్టణానికి చెందిన తలారి మధు తండ్రి గోకారి 25 సం. కాకి సోమన్న తండ్రి పోతున్న 35 సం. మ ృతి చెందినట్లు తెలిపారు

# చేనేత కార్మికులకు చేనేత మగ్గముల పంపిణీ



**బనగానపల్లె ఏప్రిల్ 22 పల్లె వెలుగు** బనగానపల్లె మండలంలోని నందివర్గంలో చేనేత కార్మికులకు చేనేత మగ్గాల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. బనగానపల్లె క్లస్టర్ అభివ ృద్ధి కార్యక్రమంలో భాగంగా తొలి విడతలో 75 మందికి 28 లక్షలు విలువ చేసే చేనేత మగ్గములు మరియు పవర్లూమ్స్ పరికరాలను మంత్రిగారు స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చేనేతల కోసం నూతనంగా టెక్స్ టైల్స్ పాలసీని కూడా అమల్లోకి తీసుకొచ్చామని తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విధంగా చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత కరెంట్, పవర్లూమ్ యంత్రాలు ఉపయోగించే చేనేత కుటుంబాలకి 500 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇవ్వడం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి సాధ్య మైందని అన్నారు. చేనేతలకు 50 ఏళ్లకే ఫించన్ అందించడమే కాకుండా కోసం చేనేతలకు జీఎస్టీ కూడా మినహాయింపు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర?యించిందని తెలిపారు.

# దొంగ దెబ్బతో ఆత్మస్థైర్యం దెబ్బతీయలేరు: జమ్ము కశ్మీర్ ఉగ్రదాడిపై రేవంత్ రెడ్డి

జమ్ము కశ్మీర్లోని పహల్గాం ఉగ్రవాద దాడి ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ఉగ్రవాదుల కాల్పుల్లో పర్యాటకులు మ ృతి చెందిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని పేర్కొన్నారు. ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

# రానున్న మేడారం మహా జాతరకు శ్వాస్వత పనులు చెయ్యాలి.





**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి.**
**ఫీల్డ్ విజిట్ చేసి ప్రతిపాదనలు సమర్పించాలి.**
**మహా మేడారం జాతరకు**
**145 కోట్ల రూపాయలతో పనులు.**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,**
**గ్రామీణ నీటి సరఫరా,**
**స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 22 (పల్లె వెలుగు:) ములుగు జిల్లాలోవచ్చే 2026 సంవత్సరం ఫిబ్రవరి మాసంలో జరిగే మేడారం మహా జాతర వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే పనులు శ్వాస్వత%శీ%గా నిలిచేలా పనులు పూర్తి చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, **స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.** మహా జాతరకు ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం 145 కోట్ల రూపాయలను కేటాయించనున్నదని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన 2026 సంవత్సరంలో జరగనున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా పలు శాఖల అధికారులు చేపట్టనున్న పనులను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో లాగా జాతరకు రెండు నెలల ముందు పనులు ప్రారంభించి హడావుడిగా పనులు పూర్తి చేయకుండా కనీసం ఆరు నెలల సమయం తీసుకుని పూర్తి నాణ్యత పనులు ముగించాలని సూచించారు. వచ్చే సంవత్సరంలో మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర తో పాటు గోదావరి పుష్కరాలు నిర్వహించడం జరుగుతుందని, రెండు పెద్ద పండుగలను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కుంభమేళ తరహాలో జరుగుతున్న శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయడానికి కృషి చేయాలని, గత మహా జాతర సందరరేగా మిగిలి ఉన్న 50 కోట్ల రూపాయలను రానున్న మహా జాతరకు వినియోగిస్తామని తెలిపారు. గద్దెల పరిసర ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దరమే కాకుండా జంపన్న వాగుపై ఐదు కోట్ల రూపాయలతో పెద్దలు పిల్లలు సేద తీర్చుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని, ప్రణాళిక బద్ధంగా శాశ్వత పనులు చెయ్యాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులకు అవసరము కానున్న పనులను ముందుగానే గుర్తించి సంబంధిత అధికారులు అంచనాలు తయారు చేయాలని, మహా జాతర సందరరేగా రైతులకు అవగాహన నిర్వహించాలని అన్నారు. జాతర సందరరేగా త్రాగునీటి సమస్య, మరుగుదొడ్ల సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత జాతరలో మేడారంలో జరిగిన ఇబ్బందులను సీసీ కెమెరాల పుటేజీల చూసి తద్వారా మేడారం లో ఏర్పాటు చేసి పనులను గుర్తించాలని, జాతర సందరరేగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందరరేగా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ గతంలో జరిగిన మేడారం మహా జాతర సందరరేగా పనిచేసిన అధికారులు ఇప్పటికీ జిల్లాలో పనిచేస్తున్నారని, వారి అనుభవాలను పరిగణలోకి తీసుకొని రానున్న మహా జాతరను విజయవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. పలు శాఖల ద్వారా చేపట్టనున్న పనులను గుర్తించి అంచనాలను తయారు చేస్తామని, గతంలో జరిగిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ములుగు డిఎస్పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఎఫ్ డి ఓ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేసముద్రం తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన రాగం ఎర్రయ్య.




కేసముద్రం, ఏప్రిల్ 22 పల్లె వెలుగు:: కేసముద్రం నూతన తహశీల్దార్ గా నాయబ్ తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రాగం ఎర్రయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల తహశీల్దార్ ల బదిలీల్లో భాగంగా కేసముద్రం తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న తాళ్లూరి దామోదర్ ను మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ సూపరిండెంట్ గా బదిలీ అయ్యారు. ఉప తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న ఎర్రయ్యకి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించి తహశీల్దారుగా నియమించారు.

## భూమిని కాపాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు రక్షణ:రాచకొండ ఏకాంబరం






కేసముద్రం, ఏప్రిల్ 22( పల్లె వెలుగు: ఏప్రిల్ 22 ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా ఉపాధ్యాయులు పాఠశాలలో భూమి యొక్క ప్రాముఖ్యతను, భూమిని కాపాడుకోవడం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు రాచకొండ ఏకాంబరం మాట్లాడుతూ భూమిని కాపాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు రక్షణ ఉంటుందని, మానవుడు అభివృద్ధి పేరిట ధరిత్రిని ధ్వంసం చేసే కార్యక్రమాలు చేపడుతుండడంతో భూమి పాడవుతుందన్నారు. పంటల దిగుబడి కోసం రసాయన ఎరువులు విరివిగా ఉపయోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ ను ఉపయోగించడంతో భూమి కలుషితం కావడం వల్ల మానవ జీవనానికి అనేక ఆటంకాలతో పాటు క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రబలుతున్నాయని పేర్కొన్నారు. మొక్కలను పెంచి ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం బేతి సత్యనారాయణ, తండా సదానందం, వేముల నాగేందర్, రాగి బిక్షపతి, మహంకాళి ఏకాంబరం, వి రాజేంద్ర చారి, బాలశౌ రెడ్డి, కడారి రాములు, మార్గం శ్రీనివాస్, కే పార్వతి, ఓడపల్లి రాము, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, ఎండి జుబేర్ అలీ, జి నాగరాజు, ఆవుల లింగయ్య, సిఆర్పి ఉదయ్, ఆఫీస్ సబార్డినేట్ యు.నవీన్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి.



**ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో**
**80.12 శాతం సాధించి రాష్ట్రంలో**
**ములుగు జిల్లా ను విద్యార్థులు**
**మొదటి స్థానంలో ఉత్తమ ఫలితాలు సాధించడం**
**హర్షించదగ్గ విషయం.**
**విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు.**
**జిల్లా యంత్రాంగానికి అభినందనలు.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి**
**, గ్రామీణ నీటి సరఫరా,**
**స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 22 ( పల్లె వెలుగు: ) ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమని, విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన సమావేశంలో మంత్రి ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన సందరరేగా కలెక్టర్ తో పాటు విద్యాశాఖ అధికారులను అభినందించారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను అందించడంతో పాటు కంప్యూటర్ పై అవగాహన కల్పించడానికి అన్ని పాఠశాలలకు కంప్యూటర్లను మంజూరు చేయడం జరిగిందని, పలు స్వఛ్ఛంద సంస్థల ద్వారా నూతన విద్య బోధనను అందించడం జరుగుతున్నదని అన్నారు. విద్యను బోధించే ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండే విధంగా అవగాహన కల్పించాలని, పిల్లల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. విద్యలో రాణించినప్పుడే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని తెలిపారు.



## రెండవరోజు కొనసాగిన బడిబాట కార్యక్రమం.





కేసముద్రం, ఏప్రిల్ 22 పల్లె వెలుగు: ఎమ్.పి.పి.యస్ కల్వల పాఠశాలలో బడి బాట కార్యక్రమంను కల్వల గ్రామంలో రెండవ రోజు విజయవంతంగా నిర్వహించారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆలేరు రోడ్ సమీపంలోని కెనాల్ ప్రక్కన గల అటవీ ప్రాంతంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పని చేస్తున్న గ్రామ ప్రజలను కలిసి ప్రభుత్వ పాఠశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాల గురించి ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి వివరించారు. ప్రభుత్వ పాఠశాల ఉనికి, ఉన్నతిని కాపాడాలని, పేద, బడుగు, బలహీన, బహుజన, వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ పాఠశాల వరంలాంటిదని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రెండవ రోజు బడిబాట కార్యక్రమంలో భాగంగా 17 నూతన అడ్మిషన్స్ వచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గోపి, స్వరూప, హరిక్రిష?, క్రిష?, శ్రీదేవి, మోహనకృష? పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంఅందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క




ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 22( పల్లె వెలుగు: ములుగు పట్టణ కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమకారుడు ఓరుగంటి మొగిలి ఇటీవలే అనారోగ్యం తో భయపడుతూ మృతి చెందగా వారి చిత్ర పటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందరరేగా మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని మంత్రి అన్నారు వారి వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## ప్రధానోపాధ్యాయునికి ఘనంగా వీడ్కోలు సమావేశం




వెల్దండ మండలం రాచుర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా గత 4 సంవత్సరాల నుండి విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న వెంకట్ రెడ్డి సార్ గారిని గ్రామ యువకులు, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లాల్ యాదవ్, గోకమల్ల క్రాంతి,పడకంటి వెంకటేష్,రామార్జున్,ఖాసిం,వెంకోబ,కృష? భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్నవారికి అపన్న హస్తం.

## మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి





కేసముద్రం, ఏప్రిల్ 22 పల్లె వెలుగు:: పేదలకు సీఎం సహాయనిధి ఎంతో మేలు చేస్తుందని, సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్నవారికి అపన్న హస్తం లాంటిదని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన కల్వల గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపిపి మూరగుండ్ల అనంతరాములుకు రూ.3 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అందజేశారు. ఈ సందరరేగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, సిఎంఆర్ఎఫ్ చెక్ మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గండి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ల గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పెద్దగాని రవి, గంట బాలకృష? రెడ్డి, మోడెం వెంకటేశ్వర్లు, మెండు శేఖర్ రెడ్డి, గంట రాంమోహన్ రెడ్డి, జయిందర్ రెడ్డి, మూల వెంకట్ రెడ్డి, పొడేటి దినేష్, బొడ్డు బిక్షం, ఏరుపుల యాకయ్య, యుగెంధర్, చంద్రం, రవి, మూరగుండ్ల రాములు, గండి సాయి విషు? పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

### కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్క రాజశేఖర్



వెల్దండ మండల పరిధిలోని చెరుకూరు గ్రామానికి చెందిన నీలం లక్ష్మీదేవి అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు.ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్క రాజశేఖర్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 20 వేల రూపాయల చెక్కు ను ఎమ్మెల్యే మంజూరు చేయించారు. మంగళవారం రాజశేఖర్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధితురాలికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాలకృష?,యాదయ్య ,ముత్యాలు,యాదయ్య ,బాలకృష?,మహేష్,బాలయ్య,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

### వెల్దండ పశు వైద్యాధికారి - పి. శ్యాంసుందర్

ఈరోజు వెల్దండ మండలం లోని అజిలాపూర్, కుప్పగండ్ల, సిలోని భావి తండా గ్రామల లోని పశువులకు గాలి కుంటు వ్యాధి రోగ నివారణ టీకాలు వేయడం జరిగినది. అంతేకాకుండా ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, పశువైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీను, తిరుపతయ్య, గోపాలమిత్రలు బాలు, మొగులయ్య, సాయిబాబా, విజేందర్ రైతులు చెన్నయ్య గౌడ్ , %జ%. నరేశ్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, %ఎ%. ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు...



## టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య...

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి నారా లోకేశ్

ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత, పార్టీ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య తనను తీవ్ర దిగ్రారేతికి గురిచేసిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. ఒంగోలులోని తన కార్యాలయంలోనే వీరయ్య చౌదరిని దుండగులు అత్యంత కిరాతకంగా నరికి చంపడం అత్యంత దారుణమని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా వీరయ్య చౌదరితో తనకున్న అనుబంధాన్ని నారా లోకేశ్ గుర్తుచేసుకున్నారు. ఇటీవల ముగిసిన యువగళం పాదయాత్రలో వీరయ్య చౌదరి తనతో పాటు అడుగులు వేశారని, పార్టీ కార్యక్రమాల్లో ఎంతో చురుకుగా, క్రియాశీలకంగా పాల్గొనేవారని ఆయన తెలిపారు. పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఇంతటి క్రియాశీల నేతను దారుణంగా హత్య చేయడం పట్ల లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈ ఘాతుకానికి పాల్పడిన హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించినట్లు నారా లోకేశ్ వెల్లడించారు. దోషులను తక్షణమే గుర్తించి, చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కష్టకాలంలో వీరయ్య చౌదరి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని లోకేశ్ భరోసా ఇచ్చారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ముసుగులు వేసుకుని వచ్చి... ప్రకాశం జిల్లా ఒంగోలులో వీరయ్య చౌదరి తీవ్ర కలకలం రేగింది.

# ఇంటి వద్దనే భూ సమస్యలకు పరిష్కారం : మంత్రి సీతక్క

## మంగపేటలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు లో పాల్గొన్న మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 22 పల్లె వెలుగు: )** ములుగు జిల్లా మంగపేట మండలంలో భూ భారతి చట్టంతో రైతులకు ధరణితో ఉన్న కష్టాలు నేటి నుంచి మాయమయ్యాయని రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ తో కలిసి హాజరై మాట్లాడారు. భూ భారతి చట్టంతో గత బీఆర్ఎస్ హయాంలోని ధరణితో రైతులు, ప్రజలు పడ్డ కష్టాలు మాయమై కాంగ్రెస్ తెచ్చిన భూ భారతి చుట్టంలా మరి వారి కష్టాలను తీరుస్తుందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లా, మండల, గ్రామ స్థాయిలో రైతులు, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి రెవెన్యూ అధికారులతో ఇంటింటికి తిరిగి వారి సమస్యలను తెలుసుకోని సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. రైతులు ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే రోజులు పోయాయని త్వరలో రాష్ట్రంలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించి వీఆర్ఏ, సర్వేయర్ల పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ నుంచి సీసీఎల్ వరకు అధికారాలు హక్కులు కల్పించామని ఇబ్బందులన్న ప్రజలు ఎవరికైనా అప్పీల్ చేసుకోవచ్చన్నారు. భూ భారతి చట్టంలో అధికారులనే కాకుండా తప్పులు చేసే వారిని శిక్షించే విధంగా చట్టంలో మార్పులు చేసినట్లు తెలిపారు. జూన్ 2 నుంచి ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల, ప్రజల భూ సమస్యలను తెలుసుకుని ధరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. ప్రతి మనిషికి ఆదార్ ఎలా ఉందో ప్రతి రైతుకు భూధార్ కార్డు ఇచ్చి ఖాతా నెంబర్లు ఇవ్వనున్నట్లు సీతక్క తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాని కన్నీళ్లు తుడిచేందుకు భూ భారతి చట్టం అధికారులు పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు భూ భారతి అండగా ఉండనున్నట్లు మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

**మండల స్థాయిలోనే భూ సమస్యలకు పరిష్కారం : అదనపు కలెక్టర్ మహేందర్** భూ భారతి చట్టంతో 90 శాతం సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం దొరుకుతుందని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన భూ భారతి చట్టంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. భూమి అంటే నమ్మకం, భరోసా అన్నారు. రైతులు సక్సెషన్, మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో తహసీల్దార్ విచారణ చేసి మ్యుటేషన్ చేస్తారన్నారు. 30 రోజుల్లో పరిష్కారం కాని పక్షంలో 31వ రోజు సమస్య ఆటోమేటిక్ గా పరిష్కారం అవుతుందన్నారు. అధికార వికేంద్రీకరణతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రైతులకు భూ సమస్యల పరిష్కారం గ్రామాల్లోనే జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొత్త భూ భారతి చట్టం తెచ్చి గతంలో పెండింగ్ లో ఉన్న సాదాబైనామాలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఏ ఎస్ పీ శివం ఉపాధ్యాయ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవి చందర్, తహసీల్దార్ తోట రవీందర్, ఎం పీ డి వో భద్రు, ఏవో చేరాలు, డి పీ ఆర్ వో రఫీ, సీఐ శ్రీనివాస్, ఎస్ ఐ టీ వి ఆర్. సూరి, ఆర్ఐలు శ్రీనివాస్, యేసు పాదం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎంఎల్ఏ మురళి నాయక్.





**కేసముద్రం, ఏప్రిల్ 22(పల్లె వెలుగు:** కేసముద్రం మండలం కేంద్రంలో బేరువాడ, మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారి గుడి తండాలలో నిర్వహించిన దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో మహబూబాబాద్ ఎంఎల్ఏ డాక్టర్ భూక్యా మురళి నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.అల్లం రమ-నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ నాయకులు బండారి వెంకన్న, దస్రు నాయక్, గంధసిరి శ్రావణ్, బానోత్ చిన్న వెంకన్న, బాలు నాయక్, తరాల సుధాకర్, శ్రీనివాస్, లక్పతి, నరేష్, ప్రశాంత్, యాకూబ్, రమేష్, బదావత్ శంకర్, బదావత్ సుమన్, రామకృష?, బానోత్ నరేష్, వీరు, బోజియా, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం



## -ఎం.మోతీలాల్ నాయక్

**వెల్దండ ఏప్రిల్ 22** స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నాయకత్వంలో నియోజక వర్గంలో ప్రతి పల్లెల అభివృద్ధి ప్రగతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్ అన్నారు

మంగళవారం కుప్పగండ్ల,చౌదర్ పల్లి, రాఘాయి పల్లి గ్రామాలలో ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి చౌదర్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గ వ్యాప్తంగా మాయమాటలతో ప్రజలను మళ్ళీ మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలనే కుటిల బుద్ధితో శిలాఫలకల చిత్రాలతో భూమిపూజలు చేసి అభివృద్ధి పాతరేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నాయకత్వంలో ప్రతి మారుమూల గిరిజన తండాలతో పాటు గ్రామాలలో అనేక అభివృద్ధి పనులను ప్రారంభించడమే కాకుండా సాగు,తాగు నీరందించే అపర భగీరథ ప్రయత్నం కల్వకుర్తి నియోజక వర్గంలో కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్,బిజెపి పార్టీల ద్వంద వైఖరి వల్ల కల్వకుర్తి అభివృద్ధి నిర్వీర్యం అయ్యిందని ఆయన ఆరోపించారు. ప్రజల ఓట్లు కావాలే తప్పా..! ఈ ప్రాంత అభివృద్ధి ధ్యాసే లేదని ఉంటే బిజెపి నాయకుల చొరవతో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులను తీసుకొచ్చి ఒక్క రొడ్డైనా గ్రామాలలో చేపట్టారా..? అని ఆయన ప్రశ్నించారు.

మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలుచేస్తూ సామాజిక,రాజకీయ,ఆర్థిక రంగాలలో సమగ్రాభివృద్ధి వైపు ప్రజలను నడిపిస్తున్నారని అందులో భాగంగానే బీసీ కుల గణన,ఎస్సి వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి ప్రజా పాలనకు తిలకం దిద్దారని ఆయన తెలిపారు. స్వాతంత్ర్య,గణతంత్ర పునాదుల,విధానాలకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తూ ప్రజలకు సంక్షేమాన్ని,అభివృద్ధిని ప్రజలకు సార్థకం చేసేందుకు ఎప్పుడు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదింటి గడపకు అందబోతున్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,లక్ష్మణ్ నాయక్,శ్రీను నాయక్,చందర్ నాయక్,రమేష్ ముదిరాజ్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్,మాజీ సర్పంచ్ రాములు యాదవ్,రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు దొబ్బల వెంకటయ్య,జగన్,రమేష్ గౌడ్,శివరాజ్ గౌడ్,కొండల్ యాదవ్,చంద్రశేఖర్,చందు నాయక్,శ్రీధర్,మహేందర్ రెడ్డి,శ్రీశైలం,శంషిద్దిన్,చాంద్ పాషా,చెన్నయ్య గౌడ్,శ్రీను, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మీడియట్ లో సత్తా చాటిన ములుగు బిడ్డ...!



**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 22 ( పల్లె వెలుగు:** మంగళవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ములుగు పట్టణానికి చెందిన పడమటింటి మృదుల సత్తా చాటారు... ములుగు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పడమటింటి నగేష్ కవిత దంపతుల కుమార్తె మృదుల నేడు విడుదలైన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 463 మార్కులు సాధించి సత్తా చాటారు. ములుగు బిట్స్ స్కూల్లో 10వ తరగతి విద్యాభ్యాసం పూర్తిచేసిన మృదుల ఇంటర్ ప్రథమ సంవత్సరం హన్మకొండలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఎంపీసీ విద్యను అభ్యసించారు. మొదటి నుండి విద్యతో పాటు ప్రతి కార్యక్రమాల్లో ముందుండే మృదుల స్థానిక సీనియర్ జర్నలిస్టు పడమటింటి నగేష్ కుమార్తె . ఇటీవల విడుదలైన ఫలితాల్లో 4 63 మార్కులు సాధించడం గర్వకారణం అని పలువురన్నారు. తాను మొదటి నుండి మ్యాథమెటిక్స్ స్టూడెంట్ నని ... ఇంటర్లో కూడా ఎంపీసీ గ్రూప్ తీసుకొని కష్టపడి చదివానని మృదుల అన్నారు. నీ ఆశయం ఏమిటని ప్రశ్నించిన మీడియా ప్రతినిధులకు తాను బీటెక్ పూర్తి చేసి అనంతరం సివిల్స్ చేయాలనేది తన ఆశయమని చెప్పారు. చక్కటి మార్కులు సాధించిన మృదుల కు స్థానిక జర్నలిస్టులు పలువురు అధికారులు రాజకీయ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

# బాల పురస్కార్ అవార్డులకు ఆన్ లైన్ దరఖాస్తులు ఆహ్వానం



**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 22 ( పల్లె వెలుగు:)** ములుగు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో 2025-2026 సంవత్సరంలో ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు - 2025 (పీఎం ఆర్ బి పి ) ల కోసం అర్హులైన (5-18) సంవత్సరాల లోపు బాల బాలికలు వివిధ రంగాలలో అనగా ఆవిష్కరణ మరియు సృజనాత్మక, మంచి అభ్యాస వాతావరణం, సాంస్కృతిక, కళలు, సాహసం, క్రీడలు, సామాజిక సేవ, శాస్త్ర, సాంకేతిక మరియు ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలలు 31.07.2025 వ తేది లోగా హెచ్ టి టి పిఎస్ ://అవార్డ్స్.గవర్నమెంట్.ఇన్. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి కె. శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు పూర్తి వివరాల కొరకు పై ఆన్ లైన్ వెబ్ సైట్ లేదా బాల రక్షా భవన్ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళశాల రోడ్డు, సఖి ప్రక్కన, ఎన్ ఆర్ సి బిల్డింగ్, డి.సి.పి.యు విభాగం (8639601782) ను సంప్రదించాల్సిందిగా తెలియపరచడమైనది.

# కళ్యాణ బ్రహ్మోత్సవాలకు(జాతర) వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి.







## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 22( పల్లె వెలుగు:)** శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. మంగళవారం మంగపేట మండల మల్లూరు గ్రామం లోని శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి దేవాలయం లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,

స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారుల తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మే 8వ తేది నుండి 17 వరకు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, పారిశుద్ధ్యం, త్రాగునీటి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు, త్రాగునీరు, టాయిలెట్ తదితర అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాలన్నారు. భక్తులకు చేపడుతున్న సౌకర్యాల కల్పనలో రాజీపడవద్దని, ప్రతి అంశంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. దర్శనం కోసం క్యూ లైన్ లు, లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు.

అనంతరం మంత్రి కళ్యాణ బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఈ, ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, మండల అధికారులు, పూజారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# సి.ఎం. చంద్రబాబు తోనే దళితుల అభివృది ఎస్సీ వర్గీకరణ- దళితులకు సమాదరణ

## తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి,,,,,

**కోడుమూరు పల్లె వెలుగు: ఏప్రిల్ 22** తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తోనే దళితుల అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ... ఆర్డినెన్స్ ను జారీ చేయడంతో ఎం.ఎస్.పి. జిల్లా నాయకులు ఆంధ్రయ్య మాదిగ, కోడుమూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భాగ్యరత్న, ఎమ్మిగనూరు టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న,ఎమ్మార్పీఎస్ కోడుమూరు నియోజకవర్గ నాయకులు కె.రాజు మాదిగ,నగేష్ మాదిగ లు ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ని కలిసి శాలువాతో సన్మానించి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ...1992 లో ఎస్సీ వర్గీకరణను డిమాండ్ చేస్తూ.. ఆది జాంబవ అరుంధతి సేవా సంఘం వారు నిజాం కాలేజీ గ్రౌండ్స్ లో లక్షలాదిమంది మాదిగలతో... నిర్వహించిన బహిరంగ సభకు తన తండ్రి దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై 100కు పైగా ఉప కులాలు ఉన్న బీసీలలో వర్గీకరణ ఉన్నప్పుడు ఎస్సీ 59 ఉప కులాలలో వర్గీకరణ అవసరమని బలపరిచారని గుర్తు చేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన కోనేరు రంగారావును ఉప ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యే మదనగోపాల్ ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గా నియమించి కోట్ల కుటుంబం మాదిగలకు పెద్దపీ ఠ వేసిందని పేర్కొన్నారు. 2000-2004 మధ్య నాలుగేళ్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి అట్టడుగు ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేసిన ఘనత చంద్రబాబుకు దక్కిందన్నారు. ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో... రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండడంతో ఎస్సీ వర్గీకరణ కు మార్గం సుగమం అయిందన్నారు. నాడు నేడు రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఏకైక వ్యక్తిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు.



# విద్యార్థుల క్రీడల కోసం ఉయ్యాలను ఏర్పాటు చేసిన “రత్నం ఫౌండేషన్ “



**నందికొట్కూర్ ఏప్రిల్ 22 (పల్లె వెలుగు:** పట్టణంలోని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల( సంతపేట)కు విద్యార్థులకు వినోదం మానసిక ఆనందం కోసం” రత్నం ఫౌండేషన్” 15వేల రూపాయల ఖర్చుతో కూడిన ఉయ్యాల ను నిర్మించి పాఠశాల అభివృద్ధికి సహకారాన్ని అందించినట్లు ప్రధానోపాధ్యాయులు జయమ్మ తెలియజేశారు. మంగళవారం పాఠశాల నందు పాఠశాల అభివృద్ధి లో రిటైర్డ్ టీచర్ కరుణ రత్నమ్మ గారి భర్త కీర్తిశేషులు పేరుమల్ల రాజరత్నం పేరు మీద వారి కుమారులు జిల్లా బాలుర ఉన్నత పాఠశాల(కోట )ఫిజికల్ డైరెక్టర్ పెరుమాళ్ళ శ్రీనాద్, పెరుమాళ్ళ శ్రీకాంత్ లు రత్నం ఫౌండేషన్ తరపున విద్యార్థుల కోసం ఉయ్యాల పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల అభివృద్ధి కోసం విద్యార్థుల శ్రేయస్సు కు సహకరించి 15వేల రూపాయలతో ఉయ్యాలను నిర్మించినందుకు రత్నం ఫౌండేషన్ కుటుంబ సభ్యులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగలక్ష్మి, సన్నీ మునిస, హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట మండల పరిధిలోని గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో కులాయి బాబు .

**ఒంటిమిట్ట పల్లె వెలుగు: ప్రతినిధి ఏప్రిల్ 22** ఒంటిమిట్ట మండలములోని సాలాబాద్ సచివాలయం, రాచగుడిపల్లి సచివాలయం,పెన్నపేరూరు సచివాలయం మరియు గంగపేరూరు సచివాలయములను ఆకస్మిక తనిఖి చేయడం జరిగినది, సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ,సచివాలయమునకు వివిధ సమస్యలతో వచ్చు ప్రజలతో ఎలా నడుచుకోవాలో సిబ్బందికి తెలియజేయడమైనది. పరిపాలనకు సంబందించిన వివిధ అంశములుపై మరియు సర్వేలు ఎలా పూర్తి చేయాలో సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడము జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు శివకుమార్,అంజన్ కుమార్,మల్లికార్జున,పరిమళ,సౌజన్య మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడము జరిగినది



# ఆశలు కోల్పోతున్న యువతకు ఆదర్శం గా అండగా నిలబడుతున్న ఎమ్మెల్యే బి వి జయనగేశ్వర్ రెడ్డి







**యువత కు ఉపాధి ఉద్యోగ వాణిజ్య వ్యాపార లకు తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట**

**మత్తు మారక ద్రవ్యలకు యువత దూరం గా ఉండాలని,,,**

**పిలుపు-విజయలక్ష్మి**

**దేశం రాష్ట్ర భవిష్యత్ యువత పై ఆధారపడి ఉంది విజయలక్ష్మి**

**యువతకు ఆర్థికంగా సహాయం అందిస్తూ అండగా నిలబడుతున్న టీడీపీ నాయకురాలు విజయలక్ష్మి**

**పూరి మ్యాజిక్ వ్యాపార బంకు ను ప్రారంభం చేసి బి వి జయనగేశ్వర్రెడ్డి చిత్ర పటాన్ని బహుకరించిన విజయలక్ష్మి**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు: ఏప్రిల్ 22 ఎమ్మిగనూరు పట్టణం లో గాంధీనగర్ లో పూరి మ్యాజిక్ వ్యాపార సంస్థ ను ప్రారంభించిన విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యువత మత్తు మారకద్రవ్యలకు బానిసలై జీవితాలు పాడు చేసుకోవద్దని విజయలక్ష్మి పత్రిక ప్రకటనలో తెలిపారు.

దేశ భవిష్యత్ యువత పై ఆధారపడి ఉందని యువత అనుకుంటే సాధించలేనిది ఏది లేదని తెలిపారు. చిన్న వయసులో మత్తుకి మొబైల్ కి కనెక్ట్ అయ్యి ఆన్లైన్ గేమ్స్ తో సైబర్ నేరగాళ్ల వలలో పడి కుటుంబలను రోడ్డు న పడేస్తున్న పరిస్థితులు ప్రతీ రోజు ఎక్కడో అక్కడ చూస్తూనే ఉంటాం అని జాగ్రత్త వహించాలని పిలుపునిచ్చారు.యువత పెద్ద చదువులు చదివి తాగుడు కి బానిస కావద్దని ఒక లక్ష్యం పెట్టుకుని ముందుకు సాగాలని తెలిపారు. యువత కు తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో అవకాశాలను స్కిల్ హబ్బు లను ఏర్పాటు చేస్తూ ఒకపక్క సబ్సిడీ రుణాలను ఇస్తూ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని ఈ అవకాశం ని యువత వినియోగించు కోవాలని విజయలక్ష్మి తెలిపారు. యెమ్మిగనూరు నియోజకవర్గం లో యువతకు వ్యాపార వాణిజ్య రంగాలకు అండగా ఉంటూ ప్రోత్సాహం ఇస్తూ మా ఎమ్మెల్యే జయనగేశ్వరెడ్డి మా అందరికి ఆదర్శం గా నిలవడం మాకు చాలా గర్వం గా ఉందని విజయలక్ష్మి తెలిపారు.

చెడు వెసనాలకు బానిస అయిన యువత కు ఆర్థికంగా సహాయం అందించి వారిని ప్రోత్సహించి పూరి మ్యాజిక్ వ్యాపార బంకు ని ప్రారంభించడం చాలా సంతోషం గా ఉందని ఇక్కడ పూర్తిగా హైజెనిక్ ఫుడ్ దొరుకుతుంది అని చేతులు తకాకుండా శుభ్రతనుపాటిస్తూ మంచి రుచికరమైన ఆహార పదార్థాలను అందిస్తుందని విజయలక్ష్మి తెలిపారు.బి వి జయనగేశ్వరెడ్డి చిత్రపటాన్ని బహుకరించి మిఠాయిలు పంచారు.కార్యక్రమం లో సీనియర్ నాయకులు గుడికల్ రాజోలుప్ప సావిత్రమ్మ రాముడు మాదిగ సామెల్ గుడికల్ రఘు తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాలకు దెబ్బతిన్న బొప్పాయి మరియు అరటి తోటలను సందర్శించిన ఎమ్మెల్యే



**రైతులకు త్వరితగతిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం**

రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 22 పల్లె వెలుగు:: రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలో 3 రోజుల క్రితం అకాల వర్షాల వల్ల పంట నష్టం వల్ల ఇబ్బంది పడుతున్న రైతులను మంగళవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పరామర్శించి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకా రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలో, చాగలమర్రి మండలం చిన్న వంగలి పెద్ద వంగలి గ్రామాల్లో ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామంలో రైతులు బొప్పాయి అరటి పంటలను చాలా వరకు నష్టపోయారనారు. కేవలం రుద్రవరం మండలం ఆలమూరు గ్రామం లోనే సుమారు 80 ఎకరాల వరకు పంట నష్టం జరిగిందని అరటి 20 ఎకరాలు అలాగే బొప్పాయి ఆకు తోట ఇలా చాలా వరకు పంట నష్టం జరిగిందని కేంద్ర ప్రభుత్వంలో గతంలో ఎకరాకు అరటి కి 25000 బొప్పాయికి 15000 ఇచ్చేవారు ఇప్పుడు అరటికి 35000 వేలు బొప్పాయికి



25000 వేలు కేంద్రం పెంచడం జరిగిందని తెలిపారు. నష్టపోయిన రైతులు అందరికీ త్వరగా నష్టపరిహారం అందేలా చూసి మళ్లీ రైతులందరూ పంటలు వేసుకునేలాగా దగ్గర ఉండి చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# నందీశ్వరస్వామికి విశేషపూజ

శ్రీశైలం ఏప్రిల్ 22 పల్లె వెలుగు: లోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రక ృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమ ృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువరో?దకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వ ృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది..



## రైతులకు నాణ్యతమైన విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం







**4 కోట్లతో త్వరలో పెనుకొండ లో పోల్ సెంటర్ ప్రారంభం .**

**అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ కార్యాలయ నూతన భవనం ను ప్రారభించిన మంత్రి సవిత**

అనంతపురం(గోరంట్ల ) చీఫ్ బ్యూరో ఏప్రిల్ 22 పల్లె వెలుగు: .రైతులకు నాణ్యతమైన విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంమని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం లో విద్యుత్ వ్యవస్థ విద్వ%శీ%శం అయ్యిం దన్నారు. .గోరంట్ల మండల కేంద్రంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ కార్యాలయ%శీ% నూతన భవనం ను ప్రారభించిన మంత్రి సవితమ్మ గారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ విద్యుత్ వ్యవస్థ విధ్వంసం చేశారని తెలిపారు.గత ప్రభుత్వం లో విద్యుత్ వ్యవస్థపై కక్ష పెట్టుకున్న జగన్ దానిని విధ్వంసం చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనా అనుభవంతో అనతికాలంలోనే సరిదిద్దారని తెలిపారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు 9 గంటలు నిరంతరాయ విద్యుత్ తో పాటు ప్రజలకు నాణ్యమైన కరెంట్ ను ఎటువంటి అంతరాయాలూ లేకుండా కూటమి ప్రభుత్వం అందిస్తున్నామన్నారు.4 కోట్లతో త్వరలో పెనుకొండ లో పోల్ సెంటర్ ప్రారంభిస్తున్నామన్నారు.సూర్యఘర్ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సౌర ఫలకాలను ఉచితంగానేఅమర్చుతున్నామన్నారు.త్వరలో గోరంట్ల మండలంలో రెండు సబ్ స్టేషన్ లకు భూమిపూజ చేయబో తున్నామన్నారు . ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మోటర్లకు మీటర్లు రద్దు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సురేంద్ర, డి ఇ,విద్యుత్ శాఖ అధికారులు గోరంట్ల మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

## బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం: పిక్కిలి వెంకటేశ్వర్లు

**ఘనంగా సిపిఐ ఎంఎల్ బరేషన్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.**

నందికొట్కూర్ ఏప్రిల్ 22( పల్లె వెలుగు: దేశంలో బిజెపి పార్టీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలందరూ తిప్పి కొట్టాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆవిరావ్ దినోత్సవ వేడుకలను జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు వాల్మీకి నగర్ బైపాస్ సమీపంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1974 సంవత్సరంలో పశ్చిమబెంగాల్ భూస్వామి విధానానికి వ్యతిరేకంగా పోరాడుతూ ఏర్పాటైన పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ అని వారు పేర్కొన్నారు. నాటినన్ని నేటి వరకు బడుగు బలహీన వర్గాల కోసం భూమిని సాధించి పెట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తూ ఉద్యమము కొనసాగిస్తున్న ఏకైక కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ అని వారు కొనియాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వంపై ఉద్యమ



పోరాటాలకు ప్రజల సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు వాడాల శ్రీనివాసులు, వేల్పుల ఏసన్న, బి నరసింహుడు, బి రామక ృష?, భాస్కర్ గౌడ్, మస్తాన్వలి, వడ్డే సుధాకర్, వేణు లింగన్న, మా భాష, బి నాగరాజు, మహిళా నాయకురాలు ఎస్ బి బి, లక్ష్మీదేవి, నాగమణి, కాశమ్మ, గీతా రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రాక

కడప చీఫ్ బ్యూరో, ఏప్రిల్ 22: పల్లె వెలుగు:రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎం ఎస్ ఎం ఈ ,) గ్రామీణ పేదరిక నిర్మూలన , ఎన్నారై ..ల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ నెల 23, 24 తేదీల్లో రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నట్లు ఇంచార్జి డిఆర్వో వెంకటపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న (బుధవారం) రాత్రి 6 గంటలకు తిరుపతి నుండి రోడ్డు మార్గాన మంత్రి బయలుదేరి రాత్రి 9 గంటలకు కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకుని రాత్రి అక్కడే బస చేస్తారు. 24 (గురువారం) ఉదయం 8.30 గంటల నుండి 9.30 గంటల వరకు కొప్పర్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ను సందర్శిస్తారు. అనంతరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా కలెక్టర్ తో కలసి ఎం ఎస్ ఎం ఈ పై సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారు. తిరిగి మధ్యాహ్నం 1.30 గంటల నుండి 3 గంటల వరకు సెర్ప్ కార్యక్రమాలపై జరిగే సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3.30 గంటలకు కడప విమానాశ్రయం నుండి విశాఖపట్నం బయలుదేరి వెళ్తారని డిఆర్వో ఆ ప్రకటనలో తెలిపారు.

## భీమవరం అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి,:జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: చీఫ్ బ్యూరోఏప్రిల్ 22, పల్లె వెలుగు: భవ్య భీమవరం అభివ ృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భవ్య భీమవరం సుందరీకరణ, మౌలిక వసతులు అభివ ృద్ధిలో భాగంగా చేపట్టిన పనుల పురోగతి, ఇంకా చేపట్టవలసిన పనులపై మున్సిపల్ అధికారులు, దాతలతో సమావేశమై సమీక్షించారు. వీటిలో ప్రధానంగా కాస్మో క్లబ్ వద్ద వంశీక ృష? పార్కు, ఏఎస్ఆర్ నగర్ పార్కు, అడ్డవంతెన దగ్గర నుండి మున్సిపల్ లిమిట్స్ వరకు డివైడర్ అభివ ృద్ధి పనులు, ఆదర్శనగర్ పార్కు, ఆదిత్య కళావేదిక పార్కు, ఓల్డ్ బస్టాండ్, భీమవరం హాస్పిటల్ వద్ద మోడ్రన్ బస్సు షెల్టర్లు, అంబేద్కర్ సర్కిల్ ఆర్.యు.బి కుడివైపు కాళీస్థలం అభివ ృద్ధి పనులు, తదితర పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పట్టణ వాసులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యవంతమైన మౌలిక వసతుల ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టడం జరిగిందని, దీనిలో భాగంగా ఇప్పటికే కొన్ని పనులను చేపట్టి పురోగతిలో ఉన్నాయన్నారు. మరిన్ని ప్రాంతాల్లో పనులు చేపట్టడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని, దీనికి దాతలు సహకారం అవసరమని తెలిపారు. ఇప్పటికే హౌసింగ్ బోర్డ్ లోని ఆదిత్య కళా వేదిక అభివ ృద్ధికి తొమ్మిది లక్షల రూపాయలను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఖర్చు చేయడం జరిగిందని, మరో 11 లక్షల రూపాయలను మిగతా పనులకు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఏ ఎస్ ఆర్ పార్క్ లో చిల్డ్రన్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు, ఈ పార్క్ లోనే జిమ్, వాకింగ్ ట్రాక్ తదితర ఏర్పాట్లకు సి ఎస్ ఆర్ ఫండ్స్ నుండి ఖర్చు చేయాలని తెలిపారు. కాస్మో పోలిటన్ క్లబ్ వద్ద వంశీక ృష? పార్క్ అభివ ృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. అడ్డవంతం నుండి మున్సిపల్ లిమిట్స్ వరకు ఇప్పటికే ఉన్న డివైడర్ మరమ్మత్తులు, ప్లాస్టింగ్ పనులు చేసీ పెయింటింగ్ తో సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ పనులను ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం చేపట్టడం జరిగిందన్నారు. ఆదర్శనగర్ పార్కు పనులను కూడా త్వరలో ప్రారంభించాలని సూచించారు. తిరుమల కాలేజి సౌజన్యంతో ఇప్పటికే సుమారు మూడు లక్షల రూపాయలు వెచ్చించి జిల్లా గ్రంథాలయ భవనానికి ఆర్వో ప్లాంట్, రెండు కంప్యూటర్లు, ప్రింటర్స్, చిన్న చిన్న మరమత్తు పనులను చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, జిల్లా గ్రంథాల అధికారి ఎస్. వెంకటేశ్వరరావు, ఆర్టీసీ ఆర్ ఎం, డిపో మేనేజర్, మున్సిపల్ ఇంజనీర్ త్రినాధ రావు, డిఈలు, ఏటీపీ, దాతలు సామంతపూడి శ్రీరామరాజు, లైన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్ క ృష?ంరాజు, గాదిరాజు సుబ్బరాజు, విషు? కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ వాసు, రమేష్ రాజు, కాస్మో క్లబ్ సెక్రటరీ రామరాజు, కంతేటి రామరాజు, చెరుకువాడ రంగసాయి, పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడి : ఏపీ సీఎన్ ఎఫ్ అధికారులు



అమరాపురం పల్లె వెలుగు: ఏప్రిల్ 22: రైతులు పంటలు సాగు చేసే సమయంలో రసాయనిక ఎరువులకు బదులుగా సేంద్రియ ఎరువులను వాడాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రక ృతి వ్యవసాయ (ఏపీ సీఎం ఎఫ్ )అధికారులు ఎల్ వన్ దేవి రమ్మ, ఎల్ వన్ టూ లక్ష్మీ నరసప్ప, శివకుమార్ లు పేర్కొన్నారు. మంగళవారం అమరాపురం మండల పరిధిలోని వలస గ్రామంలో గ్రామ సభ నిర్వహించి రైతులకు ఏపీ సీఎన్ అఫ్ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసే ముందు రసాయనిక ఎరువులకు బదులు సేంద్రియ ఎరువులను వాడాలని వారు సూచించారు. తద్వారా పంటలు అధిక దిగుబడి సాధించవచ్చునని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు వారి సిబ్బంది, ఉద్యాన వన శాఖ అధికారులు, ప్రక ృతి వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## నాటుసార స్థావరాలపై ఎక్సైజ్ పోలీస్ దాడులు.

**400 లీటర్ల బెల్లం పూట ధ్వంసం.**

**నవోదయం 2.0 కార్యక్రమం పై ప్రజలకు అవగాహన.**



నందికొట్కూర్ ఏప్రిల్ 22( పల్లె వెలుగు: నందికొట్కూరు మండల పరిధిలోని కొల్లబావాపురం గ్రామ అటవీ ప్రాంతంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం నాటు సార స్థావరాలపై ఎక్సైజ్ ఎస్సై లు ఎస్ఎండి జఫ్రుల, భాష్యం శ్రీనివాసులు తమ సిబ్బందితో కలిసి దాడులు కొనసాగించారు. ఈ దాడుల్లో 400 లీటర్ల బెల్లం పూట డ్రమ్ములను ధ్వంసం చేసినట్లు ఎస్సై లు భాష్యం శ్రీనివాసులు, ఎస్ఎండి జఫ్రుల్లా తెలియజేశారు. నాటసార తయారుచేసిన విక్రయించిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. అనంతరం గ్రామంలో నాటు సారా వల్ల కలిగే అనర్థాలు , వాటి నిర్మూలన కోసం ప్రభుత్వం చేసే కార్యక్రమాలపై నవోదయం టు పాయింట్ జీరో కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జయరాముడు, పంచాయతీ కార్యదర్శి శివన్న, రేషన్ డీలర్ నాగలక్ష్మి, సిబ్బంది ఎం, శేఖర్ నాయుడు, పి రమీజా,క ృపావర కుమారి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు కొరత రాకుండా చూడాలి

**సంబంధిత మిల్లర్ నుండి గన్ని బ్యాగులను ముందుగానే సేకరించుకుని స్టాక్ నిల్వ ఉంచాలి.. జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి**

ఉండి: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 22 పల్లె వెలుగు: మంగళవారం ఉండి మండలం యండగండి గ్రామంలోని రైతు సేవా కేంద్రమును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. రైతులతో మాట్లాడుతూ రైతు సేవ కేంద్రం ద్వారా కొనుగోలు సక్రమంగా జరుగుతుందా, అధికారులు అందరూ మీకు సహకరిస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలపాలని అన్నారు. తేమ శాతమును రైతులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా సేకరిస్తున్న ధాన్యం కొనుగోలు అన్ని బాగున్నాయని, అధికారులు సకాలంలో స్పందిస్తున్నారని రైతులు తెలిపారు. గోనె సంచులు కొరత ఉందని రైతులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా యండగండి సొసైటీ స్టాక్ ను పరిశీలించారు. సంబంధిత రైస్ మిల్లర్లతో ఫోన్లో మాట్లాడారు. మిల్లులు వారీగా ట్యాగ్ చేసి అవసరమైన రైతులకు 20 వేలు గోనె సంచులను అందజేయాలని తాహసిల్దార్, సొసైటీ అధికారులను ఆదేశించారు. డామేజీ ఏమైనా ఉంటే వెంటనే రిఫర్ చేసి కొత్తవి తీసుకోవాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఎంత స్టాకు తీసుకున్నాము, రైతులకు ఎంత అందజేస్తున్నాం రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని అన్నారు.



ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2024 - 25 సంబంధించి ప్రభుత్వం నిర?యించిన మద్దతు ధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయటం జరుగుతుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని?? అన్నారు. మిల్లుకు ధాన్యం తోలిన 48 గంటలు వ్యవధిలో రైతు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోలు కొరకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేయటం జరిగిందని తెలిపారు. గోనే సంచులు కొరత లేకుండా చర్యలు తీసుకోవటం జరిగిందని రైతులకు సకాలంలో అందజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో రైతు సేవా కేంద్రాల ద్వారా 59 లక్షల గోనె సంచులు పంపిణీ చేయడం జరిగినదని తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రాలో అవసరమైన గోనెసంచులను ముందుగానే సంబంధిత రైస్ మిల్లర్ల నుండి తీసుకుని రైతుల కొరకు అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకొవాలన్నారు. ఈ సందర్భంలో తహసిల్దార్ కె.నాగార్జున, ఎంఏఓ బి.సంధ్య, ఎంఎల్ఓ వర్షిని, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు, తదితరులు ఉన్నారు

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య





మహానంది,ఏప్రిల్ 22 పల్లె వెలుగు:- సిద్దిపేట జిల్లా మొర్రుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన బోజరాజు (38) మహానంది క్షేత్రం వెనుక ఉన్న వాటర్ ట్యాంక్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మహానంది ఎస్. ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ ఈ నెల 17 వ తేదీ సిద్దిపేట జిల్లా మొర్రుదొడ్డి మండల సిటీ కేబుల్ ఆపరేటర్లు 14 మంది టూర్ కు బయలుదేరి కాణిపాకం, అరుణాచలం, తిరుపతి మంగళవారం మహానంది క్షేత్రానికి దర్శనానికి వచ్చారన్నారు. బోజరాజు బాత్రూంకు వెళ్లి వస్తానని మిగిలిన వారితో చెప్పి గుడి వెనుక ఉన్న వాటర్ ట్యాంక్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు అని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతి చెందిన వ్యక్తికి ఒక భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# నిర్వాసితుల కాలనీలలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక జాబ్ మేళాలు



**విద్యాసంవత్సరం నుంచి తల్లికి వందనం కింద రూ. 9,600 కోట్లు అందజేత.. త్వరలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందిస్తాం.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రినాదెండ్ల మనోహర్**

ఏలూరు/బుట్టాయిగూడెం, చీఫ్ బ్యూరో ఏప్రిల్,22: పల్లె వెలుగు: నిర్వాసిత కుటుంబాల్లో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకజాబ్ మేళాలు నిర్వహిస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. మంగళవారం రౌతుగూడెం నిర్వాసితులు కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించడంతోపాటు వారి జీవనానికి అవసరమైన రేషన్ కూడా అందిస్తున్నామన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు చేయూతనిస్తామన్నారు. ప్రాజెక్ట్ మూలంగా 379 గ్రామాలు ముంపుకు గురౌతున్నాయని ఇందుకోసం నిర్వాసితులకు రూ. 4,853 కోట్ల రూపాయలు పరిహారం అందించామన్నారు. ప్రాజెక్ట్ కోసం తమ భూములు త్యాగంచేసిన నిర్వాసితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పూర్తి చిత్తశుద్ధితోఉన్నారన్నారు. నిర్వాసితుల కాలనీల్లో త్రాగునీరు, సిసి రోడ్లతోపాటు స్కూల్స్, అంగన్వాడీ, ఆసుపత్రులు, రేషన్ షాపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి కుటుంబానికి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. అంత్యోధయ అన్నయోజన కార్డులు అందించేందుకు సర్వే చేపట్టగా 10 వేల కుటుంబాలు ఉండగా ఇంతవరకు 3 వేల కుటుంబాలకు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి, కొత్తగా వివాహమైన వారికి త్వరలో రేషన్ కార్డులు అందిస్తామన్నారు. ఈనెలాఖరుకు ఈకెవైసి ప్రక్రియ పూర్తవుతుందని ఆపిదప కొత్తరేషన్ కార్డుల జారీకి తగు చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీల్లో 5 సంవత్సరాలు దాటి పాడైన ఇళ్లకు మరమ్మతులు చేపట్టేందుకు సర్వేచేసి వివరాలు ప్రతిపాధిస్తే మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. త్రాగునీటి సమస్యవున్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సంక్షేమం తోపాటు అభివృద్ధికూడా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెలా ఎన్ టిఆర్ భరోసా కింద రూ. 2,700 కోట్ల రూపాయలు 63 లక్షల మందికి పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. అదే విధంగా రానున్న విద్యాసంవత్సరం నుంచి తల్లికి వందనం కింద రూ. 9,600 కోట్లు అందించనున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం పథకంకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యాన్ని అందించనున్నట్లు తెలిపారు. దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్ తీసుకున్న లబ్దిదారులకు 48 గంటలలోపుగానే వారి ఖాతాలకు సొమ్ము జమచేయడం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్ గౌర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఐటిడిఏ పివో రాములు నాయక్, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఆర్ టిసి జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఆర్డిఓ ఎం.వి. రమణ, తహశీల్దారు అచ్యుత్, జనసేన నాయకులు కొటికలపూడి గోవిందరాజు, కరాటం సాయి, గడ్డమనుగు రవి, స్ధానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..

# ఆదర్శ పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం వేడుకలు






రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 22 పల్లె వెలుగు: రుద్రవరం ఆదర్శ పాఠశాల నందు మంగళవారం ప్రపంచ దరిత్రీ దినోత్సవం సైన్స్ ఉపాధ్యాయుడు పి ఆర్ చవాన్, రాజ్ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వరరావు మాట్లాడుతూ భూమిని కాపాడుకుంటేనే మన భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని వృక్షాల సమాచారాన్ని సేకరించి ప్రతి వృక్షానికి దానికి సంబంధించిన సమాచారాన్ని క్యూఆర్ కోడ్ రూపంలో ప్రదర్శించడం జరిగిందనీ, విద్యార్థిని విద్యార్థులు వ్యాసరచన చిత్రలేఖన వంటి పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. సైన్సు ఉపాధ్యాయులు పిఆర్ చవాన్ మాట్లాడుతూ నేడు భూమికి నష్టం కలగజేస్తున్న కాలుష్యం భూతాపం వంటి సమస్యలకు సుస్థిర పరిష్కారాలను కనుగొని పాటించాలని సూచించారు. వృక్ష శాస్త్ర అధ్యాపకులు రాజ్ నారాయణ మొక్కలు మరియు వృక్షాల యొక్క ఆవశ్యకతను మరియు వాటిని పెంచడంలో మన వ్యక్తిగత బాధ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, కిరణ్ కుమార్, సతీష్, ఖలీల్, రఫీ, సుధాకర్, ఎస్తేర్ జాయిస్, వసుంధరా,మధు,పీ.డి శ్రీనివాసులు, వెంకట రమణ,అను రాధ,విజయ లక్ష్మి ,ఇశాక్,హరి, జ్యోతీ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ ఉద్దేశ్యం...!



**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



కడప చీఫ్ బ్యూరో , ఏప్రిల్ 22 :పల్లె వెలుగు: సమాజంలో ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే "ఉల్లాస్" కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్ వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన.. జిల్లాలో రెండవ విడత "ఉల్లాస్" కార్యక్రమం నిర్వహణపై.. జిల్లా స్థాయి కమిటీ కన్వర్జేన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో నిరక్షరాస్యతను సమూలంగా నిర్మూలించాలి అన్న ఉద్దేశ్యంతో ఉల్లాస్ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతో ముందుకు నడిపిస్తోందన్నారు. ఇప్పటికే ఒక విడత ఈ కార్యక్రమం పూర్తికాగా.. 2వ విడత కార్యక్రమాన్ని గత నెల మార్చి నుండి సెప్టెంబర్ మాసం వరకు 6 నెలల.పాటు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా మార్చడంలో భాగంగా.. వివిధ సామాజిక వర్గాల ప్రజలను ఎంపిక చేసి.. వారికి 6 నెలల పాటు ఆయా గ్రామాలు, వార్డుల లోనే అక్షర జ్ఞానాన్ని అందివ్వడం జరుగుతుందన్నారు. ఇందులో స్వయం సహాయక బృందం (ఎస్.హెచ్.జి) సభ్యులు, వంటవారు, సహాయకులు, ప్రభుత్వ రాత్రి వాచ్మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు/ ఆయాలు మరియు ఎన్ఆర్ఈజిఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై దృష్టి సారించి ఈ కార్యక్రమం విమాత్నంగా అమలు చేయబడుతోందన్నారు.

2025-26లో జిల్లాలో మొత్తం 33,132 మందికి అక్షరాస్యత లక్ష్యం నిర్దేశించడం జరగగా, అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొన్నిచోట్ల మహిళలు సంతకం పెట్టలేని పరిస్థితి ఆయా సంఘాల్లో ఉందని, వారు సంతకం పెట్టేలా, చదవగలిగేలా చూడాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ఆరు రోజుల పాటు సర్వే మొదలు పెట్టి నిరక్షరాస్యులను గుర్తించాల్సి ఉందని, సర్వే చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, అదిశేషారెడ్డి, జిల్లా వయోజన విద్య డిడి వెంకట?? సుబ్బా రెడ్డి, డిపివో రాజ్యలక్ష్మి, డీఈవో షాంసుద్దీన్, ఐసిడిఎస్, జిఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ? 75000/- పంపిణీ చేసిన: మాజీ ఎమ్మెల్సీ గుండుమల



అమరాపురం పల్లె వెలుగు: ఏప్రిల్ 22: మడకశిర పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పార్టీ కార్యాలయంలో అమరాపురం మండలం హేమవతి గ్రామానికి చెందిన రాధమ్మ మారన్న యాదవ్ వారి కుమార్తె అనారోగ్యం కారణంగా ప్రైవేట్ ఆసుపత్రి నందు చికిత్స కోసం వెచ్చించిన ఖర్చు కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి సహాయ నిధి కింద ?75000/-రూపాయలు చెక్కును బాధితులకు అందజేశారు. ఈ సహాయాన్ని అందుకున్న బాధ్యత కుటుంబీకులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ల చొరువతోనే మాకు ఈ ఆర్థిక సహాయం అందిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రత్యేకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చలమా రేంజ్ లో వన్యప్రాణులకు రక్షణ కరువు.

**బొలెరో వాహనాల్లో తరలిపోతున్న అటవీ సంపద..?**

మహానంది ఏప్రిల్ 22 పల్లె వెలుగు:- చలమ రేంజిలో వన్యప్రాణులకు రక్షణ కరువైనట్లు తెలుస్తుంది. మహానంది మండల పరిధిలోని గాజులపల్లె ,బసాపురం, పచ్చర్ల తదితర అటవీ సమీప గ్రామాల నుంచి కొందరు వేటగాళ్లు అటవీ ప్రాంతంలోనికి ప్రవేశించి వన్యప్రాణులను వేటాడుతున్నట్లు సమాచారం. ఇటీవల బసాపురం సమీపంలోని అటవీ ప్రాంతంలో రెండు వన్యప్రాణులను వేటాడి వధించిన, అనంతరం వాటి మాంసాన్ని విక్రయించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వన్యమృగాలు వేసవి కావడంతో నీటి కోసం నీటి కుంటల వైపు రావడం సహజం. దీనిని ఆసరాగా చేసుకుని వేటగాళ్లు, వన్య ప్రాణులను ఉచ్చులు, ఇతర మార్గాల ద్వారా వేటాడి, వధించి మాంస విక్రయాలు యదేచ్చగా కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. దీనికంతటికి అటవీ శాఖలో పనిచేసే ఒక స్థాయి ఉద్యోగి మామూళ్ల మత్తులో పడి వేటగాళ్లకు వత్తాసు పలుకుతూ, వారిని తమ వెంట వేసుకొని కాపాడుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అటవీ శాఖలో పనిచేసే ఆ స్వామికి ముడుపులు చెల్లిస్తే అటవీ ప్రాంతంలో ఎలాంటి పని అయినా చేసుకొని వెళ్లడానికి అనుమతి ఉంటుంది అనే ప్రచారం ముమ్మరంగా సాగుతున్నట్లు తెలుస్తుంది. ఆ స్వామి అనుమతి లేకుండా, అటవీ ప్రాంతంలోకి ప్రవేశిస్తే కేసులు నమోదు చేయించి వేధిస్తారు అనే విమర్శలు వినవస్తున్నాయి. ప్రతినిత్యం బొలెరో వాహనాల్లో వెదురు ఇతర కలపతో పాటు వన్యప్రాణుల వేట వరకు అన్ని ఆ స్వామి కనుసనల్లోనే జరుగుతున్నాయని ఆరోపణలు ,విమర్శలు వెల్లువెత్తుతున్న అటవీశాఖ ఉన్నత స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చలమ రేంజిలో నిరంతరం అక్రమ కలప రవాణా, వన్యప్రాణుల వేట జరుగుతున్న అటవీ శాఖ వర్గాలు నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తున్నారు అనేది నిర్వివాదాంశంగా మారినట్లు తెలుస్తుంది. వన్యప్రాణుల వేటకు నాటు తుపాకులు కూడా వేటగాళ్లు ఉపయోగిస్తున్నట్లు ప్రచారం ముమ్మరంగా సాగుతున్నట్లు తెలుస్తుంది. ఆ స్వామి కరుణాకటాక్షాలతో ఇదంతా జరుగుతున్నట్లు ప్రచారం. ఇటీవల బసాపురం సమీపంలోని అటవీ ప్రాంతంలో రెండు వన్య మృగాలను వేటాడిన అనంతరం వాటి మాంసాన్ని తీసుకొని పోయి విక్రయించారని, కానీ వాటి చర్మాన్ని అక్కడే వదిలేసి పోయారు అనే అంశం చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తుంది. ఆ స్వామి కరుణ కటాక్షం ఉన్నాయి కాబట్టే అక్కడ వదిలేసిన వన్యప్రాణి చర్మం అంశం బయటికి పొక్కకుండా జాగ్రత్త పడినట్లు తెలుస్తుంది. అటవీ శాఖ గస్తీ... కుస్తీగా మారిందా లేక కులాసాగా చూస్తూ తమ జేబులు నింపుకొని తమ కడుపులు నిండాయని భావించి వన్య మృగాల కడుపులు చీల్చి వాటి మాంసాన్ని క్రయ,విక్రయాలకు పాల్పడిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.



# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మర్యాదపూర్వకంగా కలిసిన సిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు

ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 22 పల్లె వెలుగు: ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మర్యాదపూర్వకంగా కలిసిన సిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో నూతనంగా సిరివెళ్ల సిఐగా దస్తగిరి బాబు బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాదపూర్వ కలిశారు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ దస్తగిరి బాబుకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అభినందనలు తెలియజేసి ప్రజలందరితో అనుకూలంగా ఫ్రెండ్లీ పోలీస్ లాగా ఉండాలని అసాంఘిక కార్యకలాపాలకు పాటు పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు



# వినూత్న అగ్రి టెక్ ఎల్ పి వారి ఎరువులను పేస్టీ సైడ్స్ వాడండి

## పైరుకు ప్రాణం రైతుకు లాభం

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు:ఏప్రిల్ 22** పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, ఆదోని మండలంలోని కపాటి, పెసలబండ గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఫీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు.




"వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు %ూూవీ% లింగన్న, %ూూ% దస్తగిరి, %ఫీూ% చంద్ర %ఖ% కిరణ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## వడుసలమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న: మాజీ ఎమ్మెల్యే ఈరన్న



**మడకశిర పల్లె వెలుగు: ఏప్రిల్ 22:** మడకశిర నియోజకవర్గ పరిధిలోని హరే సముద్రం గ్రామంలో వెలిసిన మారెమ్మ, వడుసలమ్మ ఉత్సవాలలో పాల్గొన్న మడకశిర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట కే ఈరన్న హాజరైనారు. ఈ సందర్భంగా అమ్మ వారికీ ప్రత్యేక పూజలు జరిపించారు. మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు. అనంతరం దేవస్థానం పూజారులు మాజీ ఎమ్మెల్యే కే ఈరన్నకు శాలువాలు కప్పి, పూలమాల వేసి సన్మానించి దీవించారు. తద నంతరం నాయకుల నివాసంలో విందు భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి సన్నిహిత నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 21వ వార్డు అధ్యక్షులుగా మాచాని శివశంకర్ ఎన్నిక



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు: ఏప్రిల్ 22** పట్టణంలోని స్థానిక 21వ వార్డు టీడీపీ అధ్యక్షులుగా మాజీ పట్టణ అధ్యక్షులు మాచాని శివశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక కురీ? కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వార్డు కమిటీల ఎన్నికల్లో భాగంగా ఎంపికయ్యారు. వీరితోపాటు అనుబంధ సంఘాలలో మరో 20 మందిని కమిటీలో తీసుకున్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ వార్డు కమిటీతోనే పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివ ృద్ధి కార్యక్రమాల గురించి ప్రజల్లో తీసుకువెళ్ళాలని పిలుపునిచ్చారు. సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ని శాస్త్రాలు చదివావు అనేదానికన్నా ఎంత ఆదర్శంగా బతుకుతున్నావు.

**మంత్రాలయం ఏప్రిల్22 పల్లె వెలుగు: (ప్రతినిధి)** ధర్మసాక్షిగా పెండ్లాడిన భార్యను వదిలి వేయకుండా ఉండటం వివాహ ధర్మం.

తన భర్త అందహీనుడైనా స్థితిపరుడు కాకున్నా నమ్మి ఉండటం భార్య ధర్మం.

సోమరితనం లేకుండా ఉండటం పురుషుని ధర్మం.

నమ్మిన మిత్రునికి అపకారం చేయకుండటం మిత్ర ధర్మం.

విజ్ఞానాన్ని దాచుకోకుండా బోధించడం గురుధర్మం.

భయభక్తులతో విద్యను నేర్చుకోవటం శిష్యధర్మం. న్యాయపరంగా సంపాదించి సంసారాన్ని పోషించటం యజమానిధర్మం. భర్త సంపాదనను సక్రమంగా ఖర్చు పెట్టి గ ృహాన్ని నడపటం ఇల్లాలిధర్మం. సైనికుడిగా ఉండి దేశాన్ని ప్రజలను కాపాడటం సైనిక ధర్మం. వ ృద్ధులైన తల్లిదండ్రులని ఆదరించి పోషించటం బిడ్డల ధర్మం. తనకు జన్మించిన బిడ్డల్ని ప్రయోజకులను చేయటం తండ్రిధర్మం. తన ఇంటికి, తనను కన్నవారికి పేరుప్రతిష్టలు తేవటం బిడ్డల అందరి ధర్మం. తన వ ృత్తి ఎటువంటిదైనా వ ృత్తిని గౌరవించడం ప్రతివాని యొక్క ధర్మం. తను సంపాదించిన దాన్ని తనవారితో పంచుకొని తినటం సంసార ధర్మం. నిస్సహాయులను కాపాడటం మానవతాధర్మం. చెప్పిన మాటను నిలబెట్టు కోవడం సత్యధర్మం. ఎంత సంపద ఉన్నప్పటికీ అందులో ఎంత దానధర్మాలకి పేదవాళ్ళకి పంచుతున్నావు. ఎన్ని కార్యాలు చేస్తున్నావు ఎంత ఆదర్శంగా జీవితాన్ని చూస్తున్నావు. మనజ్ఞాపకం సంతోషాన్ని ఇవ్వాలి. మనం ప్రస్తుతం ప్రశాంతతను ఇవ్వాలి. మనల్ని స్మరించే వాళ్ళకి మనం ప్రేరణ కావాలి. మనల్ని మాట అడిగే వాళ్లకి ఓదార్పు కావాలి మన బతుకులు ప్రతి ఒక్కరికి పాఠాలు కావాలి.

## దుకాణదారులు సౌభాగ్య పొడిని విక్రయిస్తే చర్యలు..

### తాసిల్దార్ జ్యోతిరత్నకుమారి



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 22 పల్లె వెలుగు:** ఆళ్లగడ్డ మండలం లోని దుకాణదారులు సౌభాగ్య రంగు పొడిని విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి హెచ్చరించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ నంద్యాల జిల్లా కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు మండల పరిధిలో వ్యాపారస్తులు ఎవరు కూడా "సౌభాగ్య పౌడర్" ను విక్రయించరాదన్నారు. ఈ పౌడర్ వల్ల ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావాలు కలుగుతాయని సౌభాగ్య పౌడర్ ఎవరైనా విక్రయించినా లేక వినియోగించిన వారిపై సెక్షన్ 133 ప్రకారం చట్ట పరమైనచర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## ఆళ్లగడ్డలో ప్రపంచ ధరిత్రి దినోత్సవ కార్యక్రమాలు




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 22 పల్లె వెలుగు:** ఆళ్లగడ్డ పట్టణంలో మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందరరేగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అపుస్మా సంఘం ఆళ్లగడ్డ డివిజన్ ప్రెసిడెంట్ అమీర్ భాష ఆధ్వర్యంలో ధరిత్రీ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందరరేగా అమిర్ భాష మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని సూచించారు. ఇందు కోసం మొక్కలను విరివిగా నాటాలని పిలుపునిచ్చారు. భూగరజేలాల అభివ ృద్ధి కోసం నీటిని పొదుపుగా వాడుకోవాలని నీటి వ ృధా అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతుకు మేలు.

**ధరణి పేరుతో రైతులను దగా చేసిన గత పాలకులు.**
**సాగులో ఉన్న రైతులందరికీ పట్టాలు అందజేస్తాం.**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా ,**
**స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 22( పల్లె వెలుగు:** గత పాలకులు ధరణి పేరుతో రాష్ట్రంలోని రైతులందరినీ దగా చేశారని, అప్పటి అధికార పార్టీ నాయకులు లక్షలాది ఎకరాల భూమి పేరుతో కోట్లాది రూపాయలు దిగమింగారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలసి భూ భారతి చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం ఎవరి భూమి వారికి చెందే విధంగా పట్టాలు అందజేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని, గతంలోని ధరణి పోర్టల్ కారణంగా రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు అందకపోవడంతో వారికి ఎలాంటి లబ్ధి చేకూరలేదని, నేడు నిజమైన రైతులకు పట్టాలు అందజేసి ప్రభుత్వ ఫలాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గ్రామాలలోని భూ సమస్యలు స్థానిక తాహసిల్దార్ తో పరిష్కారం కానిపక్షంలో ఆర్డిఓ, కలెక్టర్, సీసీఎల్ఏ ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, భూముల విషయంలో రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని అన్నారు. గత పది సంవత్సరాలుగా నిరుపేద రైతులకు ఒక్క ఎకరం భూమి సైతం అప్పటి పాలకులు ఇవ్వలేదని, నేటి ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. వివిధ రకాల సమస్యలున్న భూములను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మంగపేట మండల పరిధి లోని 38 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారాక్ లబ్ధిదారులకు చెక్కులను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, మండల ప్రత్యేక అధికారి శ్రీధర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, తహసిల్దార్ రవీందర్, ఎం పి డి ఓ భద్రు నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి చేరాలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, కళ్యాణ లక్ష్మి, షాది ముభారాక్ లబ్ధిదారులు, పాల్గొన్నారు.



## గ్రామీణ విద్యను సర్కార్ పటిష్టం చేస్తుంది



కల్వకుర్తి రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ విద్యాభివ ృద్ధికి క ృషి చేస్తుందని విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారగొండ వెంకటేష్, %ు ూూ% సీఈవో వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ యాదవ్ కుమార్, సీనియర్ నాయకులు కాటిక రామస్వామి, అలీ డాక్టర్ వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కల్వకుర్తి నియోజకవర్గం లో విద్యాభివ ృద్ధికి సహకరించాలని వారిని కోరడం జరిగింది.

# శ్రీకృష్ణుడి స్నేహితుడు సుధాముడికి ఆలయం.



## -సుధాముడి గుడి ఎక్కడుంది..?

**మంత్రాలయం ఏప్రిల్ 22 పల్లె వెలుగు: (ప్రతినిధి).** గుజరాత్ పోర్బందర్ తాలూకా లో ఓగ్రామంలో సుదాముడు జన్మించినందున ఆ ప్రాంతానికి సుధామపురం అని పేరు వచ్చింది. శ్రీక ృష?ని లీలలను చూసి ఆనందించడానికే నారదమహర్షి మధు, కారోచన అనే దంపతులకు సుధాముడిగా జన్మించాడని ప్రతీతి. సుధాముడు జన్మించిన ఈ గ్రామం 12వ, 13వ శతాబ్దాల మధ్య సుధామ ఆలయం నిర్మాణం జరిగింది. ఈ ఆలయం ప్రపంచంలోనే సుధామునికి నిర్మించిన ఏకైక ఆలయంగా ప్రఖ్యాతి చెందింది. రాజస్థాన్ కు చెందిన రాజవంశీయులు వివాహమైన తర్వాత కొత్త దంపతులు సుదాముని ఆలయానికి వచ్చి పూజలు చేయడం ఆనవాయితి. ఈ ఆలయం గరగుడిలో సుదాముడు, ఎడమవైపున సుదాముడి భార్య సుశీల, కుడి పక్కన శ్రీక ృష?డు ఆసీనులై దర్శనమిస్తారు. యాబై స్తంభాలతో నిర్మించబడిన మహా మండపం తర్వాత గరగుడి ఉంది. ప్రవేశ ద్వారం వద్ద ఉన్న ద్వారపాలకుల విగ్రహాలు ఆకట్టుకుంటాయి. గరగుడిలో మీద ఉత్తర దేశ బాణిలో ఎత్తయిన విమానం కనిపిస్తుంది. ఆలయానికి చుట్టూ నందనవనం, సుదాముడు ఉపయోగించిన బావి ఉన్నాయి. పూజావేళలు ఈ ఆలయంలో నిత్యం రాత్రి ఏడు గంటలకు సంధ్యా హారతి, స్వామివారికి దామాంజీ తండుదల్ (కుచేలుని అటుకులు)లను నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ అటుకుల ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులకు సిరిసంపదలు, కోరుకున్న కోరికలు తీరుతాయని నమ్మకం. ఇక అక్షయత ృతీయ రోజున 'కుచేలునిది'గా ఈసుధామాలయంలో ఉత్సవాలు జరుపుతారు.







## మట్టి పెల్లలు పడి చనిపోయిన ఇద్దరు భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కోక్కరికి 25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలి,,సిపిఎం డిమాండ్,,



**గూడూరు పల్లె వెలుగు: ఏప్రిల్ 22 తారీకు** ఈరోజు (మంగళవారం) గూడూరు పట్టణంలో ప్రైవేటు వ్యక్తుల స్థలంలో పునాదులు తీస్తూ మట్టి పేల్లలు పడి చనిపోయిన ఇద్దరు భవనిర్మాణ కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి 25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని గూడూరు సిపిఎం మండల కార్యదర్శి జే,మోహన్ డిమాండ్ చేశారు,, ఈ సందరరేగా సిపిఎం మండల కార్యదర్శి జే,మోహన్ మాట్లాడుతూ... గూడూరు పట్టణంలో మట్టి పేల్లలు పడి చనిపోయిన ఇద్దరు భవనిర్మాణ కార్మికులలో ఒకరు సోమన్న (35 )కు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారని, మరొక భవన నిర్మాణ కార్మికుడు బోయ మధు(25 ) కు భార్య ఉన్నదని, వీరిరువురు భవనిర్మాణ కార్మికులు గా అనేక సంవత్సరాలుగా పనిచేస్తు కుటుంబాలను పోషించుకుంటున్నారని,పోషించే ఇంటి పెద్దలు చనిపోవడంతో వీరి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చనిపోయిన భవనిర్మాణ కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్క భావన నిర్మాణ కార్మికుల కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,,,,

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com